సినిమా బాలెట్ ఫలితాలు

ఆంధ్రసచిత్రవార
పత్రిక





1-6-62 ★ 25 నయాపైసలు

ఉత్తరాలు

ముఖచిత్రం

11—5—62 వారపత్రిక ముఖచిత్రం చాలా బాగుంది. కాని, పోస్టాఫీసు బాక్సుపైన తేదీ చూడడం ఇదే మొదటిసారి. పోస్టాఫీసు బాక్సులపైన తేదీ ఉండవని మనవి.

చౌదరి (తిరుపతి)

* * *

4—5—62 నాటి పత్రిక ముఖచిత్రం చూడగానే సర్వాంతర్యామియైన పరమేశ్వరుని రూపురేఖలైనా ఊహించుకోవచ్చునుగాని, ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఏ వారం, ఎలాంటి ముఖచిత్రంతో వెలువడుతుందో మా మిత్రత్రయానికి ఊహాతీతం అనిపించింది.

మిత్రత్రయం (గుంతకల్లు)

* * *

18—5—62 (ఇ. వి. సరోజ) సంచికలో అట్టమీద చివర డి ఆర్ అని వున్నది వారి పూర్తి పేరేమిటో సెలవిస్తారా?

సారధి (నందూరు)

దశిక రామలింగేశ్వరరావు

సరాగమాల

అదివరకు గ్రామఫోను రికార్డులమీద అంత మోజుగా లేనివారికి కూడా ఈ వ్యాసాలద్వారా ఆసక్తి కలిగిస్తున్నారు. కేవలం విడుదలైన రికార్డులనుగురించే ప్రస్తావించకుండా, ఎటువంటి రికార్డులు తీస్తే ప్రస్తుత శ్రోతలకు వినసొంపుగా ఉంటాయోనన్న సూచనలనుగూడ చేస్తే బాగుంటుందేమో! ఉదాహరణకు లోగడ కృష్ణలీలలు, కృష్ణతులాభారం, పాదుకాపట్టాభిషేకం వంటి అత్యుత్తమమైన నాటకాల రికార్డులను సెట్టులుగా తయారుచేశారు. అవి ఎన్ని సంవత్సరాలువిన్నా, ఇంకా వినాలనే అనిపిస్తుంది. కాని, దురదృష్టవశాత్తూ అట్టి డ్రామాసెట్లు ఇప్పుడు ఎక్కడా లభ్యంకావటంలేదు కాబట్టి అటువంటి డ్రామాసెట్లను తిరిగి, పెద్దపెద్ద ఆర్టిస్టులచేత రికార్డుచేసి, విడుదలచేస్తే అన్ని వర్గాల శ్రోతలకు మిక్కిలి ఆనందదాయకం కాగలదు!

తంగెళ్ల పాండురంగశర్మ (విజయవాడ)

* * *

సరాగమాలలో రంగారావుగారు గుండమ్మకథలో మూడు రికార్డులు వచ్చాయని వ్రాశారు. కాని, ఆ సినిమాలోని "ప్రేమ యాత్రలకు బృందావనము", "మౌనముగానే మనసు పాడగా" అను మరిరెండు రికార్డులు వచ్చాయి. రంగారావుగారు ఎందుచేతనో వాటిని వ్రాయలేదు మరచిపోయారేమో. ఎందువల్లనో తెలుపవలెను.

కె మార్కండేయశాస్త్రి (బందరు)

* * *

వ్యాసాలు

"హాట్సు మాత్రాలు" .... అనేవ్యాసంతో, "ముఘల్ఏజేనేదో"లాంటి గొప్పచిత్రం గురించి ఏమీ తెలుసుకోకుండా ఇచ్చవచ్చినట్లు వ్రాసి, పైనుంచి హాలీవుడ్‌లో చదువుకొని వచ్చిన స్టార్స్‌ని పనికిమాలిన వాళ్ళని వ్రాయడం ఏమాత్రం సబబుగాలేదు. దేశంలో కిషోర్‌కుమార్ అభిమానులున్నారని, అతనుతీసే చిత్రాలు వారికోసమేగాని, రచయితలాంటి వారి కొరకు కాదని తెలుసుకొని జాగ్రత్తపడితే మంచిది.

సతీష్ (కొత్తగూడెం)

* * *

"ఆధునిక అమెరికన్ నాట్యాలు" వ్యాసం చాలాబాగుంధి. ఇటువంటి వ్యాసములను ముందు ముందు ఇంకా ప్రచురిస్తారని ఆశిస్తున్నాను.

వై నాగేశ్వరలింగం (హైదరాబాదు)

* * *

సీరియల్ కథ

వీరాజీగారి 'విడీవిడనిచిక్కులు' నవలలో 'కిరస్తానీ వాలకం'పై 'విజయగారి' లేఖ చదివాను. ఆశ్చర్యం వేసింది. సంభాషణలు పాత్రల నైజాన్ని తెలియజేస్తాయి. వాటిని రచయితకు అంటగట్టడం బావుండదు. సరసమ్మగారివంటి సనాతనాచారపరాయణులందరూ పాశ్చాత్య పోకడలను కిరస్తానీవాలకమని, షోకీలా పోకిళ్ళని పిలుస్తూంటారు. ఆ నుడికారాన్ని విజయగారు అర్థంచేసుకుని వుంటే ఈలేఖ వ్రాసేవారు కారేమో? మరి అది తెలియకపోవడం శోచనీయం. రాజ్యాంగ ప్రసక్తి అప్రస్తుతమని నా అభిప్రాయం.

ఎస్ భరద్వాజ (మద్రాసు)

* * *

ఈ వారం ఉత్తరాలు శీర్షికలో విజయగారి ఉత్తరం చూసి—కాస్సేపు నవ్వుకున్నాం 'కిరస్తానం వాలకం' అన్నది సరసమ్మగారు. ఆమె పాతకాలం మనిషి. ఏమయినా అనుకుంటుంది. అడ్డుచెప్పడానికి మనమెవరం? పైగా, ఆమాట వీరాజీగారు అన్నారు అంటూ ఉత్తరం రాసిన విజయగారు ఆ నవలను మరొకసారి చదవడమేకాక, నవలలు చదవడం నేర్చుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాను. విడీవిడని చిక్కులు చాలా సహజంగా నడుస్తున్న నవల మరోరెండు పేజీలు ఎక్కువగా వెయ్యమని కోరతున్నాను.

టి. శారదాకుమారి (విజయవాడ)

* * *

కథలు

"నవ్వు" కథలో శేషుపాత్ర అంతా స్వగతం తోను, సొంతడబ్బాతోనూ నిండిపోయింది.

భట్నపెనుమర్తి శర్మ (విజయవాడ)

* * *


శ్రీ డి. సూర్యనారాయణమూర్తిగారి కథలింతకు ముందెప్పుడయినా ప్రచురింపబడ్డయా?

లేదనుకుంటాము.

జి. రమేష్ (హైదరాబాదు) ★



తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక
సర్క్యులేషన్ అత్యధికమైనది!



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

విషయానుక్రమణిక

శుక్రవారం : *1-6-62*

శుభ॥ సం॥ వైశాఖము॥ బ॥ చతు॥

సంపుటము : 54 సంచిక : 39

స్థాపితము:

1908

*

ముఖ్య సంపాదకుడు:

శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

విడిప్రతి : 25 న. పై

సంవత్సర చందా : 13-0-0 రు.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము

7, తంబుచెట్టివీధి, మద్రాసు-1

☆

ముఖచిత్రం :


జాలరిపిల్ల. చిత్రకారుడు : భాస్కర్.


ఫోటోలు : సావిత్రీగణేష్, ఎ. నాగేశ్వరరావు, రేలంగి, అడుర్తి సుబ్బారావు, ఎస్. రాజేశ్వరరావు, కె. ప్రత్యగాత్మ, డి. మధుసూదనరావు.

లోకంపోకడ



“[illegible] కాకపోతే ఏమిటి? మంత్రి వర్గంలో ఖాళీ లేకపోవాలి!”


మా సంగతి ఆలోచించారా?
ఆహారోత్పత్తి అంచనాలు
పుట్టబోయే పిల్లలు
1970 నాటికి దేశ అవసరాలకు మించి తిండి గింజలు పండుతాయని కేంద్ర ప్రభుత్వం అంచనా
పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్ భూభాగంలో 6000 చదరపు మైళ్ల విస్తీర్ణం తమకు చెందుతుందని చైనా వాదం
గర
శాశ్వత మైత్రికి సంసిద్ధత
అద్దెకివ్వబడును
కాంగ్రెస్ అధ్యక్ష పీఠం
నన్ను ఎక్కడికి తీసుకు వెడుతున్నారు?
నేపాల్ రాజు, మహేంద్రకు చైనా ఒక విమానం బహూకరించింది
నేపాల్ పట్ల చైనీయుల దుస్తంత్రాలు



పబ్లిక్ 'లా' 480 క్రింద భారతదేశానికి 180 వేల బేళ్ళ ప్రత్తిని విక్రయించడానికి అమెరికా అంగీకరించింది. ఈసందర్భంలో కుదిరిన ఒప్పందంమీద అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రేత్, కేంద్ర ఆర్థికశాఖకార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝూ ఇటీవల సంతకాలు చేశారు.

[illegible] అవినీతి నిర్మూలనం సాధ్యమా ?:
[illegible] పాలనలో మంత్రుల మహారాజయోగం

శ్రీ కృష్ణ

కొద్ది రోజులపాటు విశ్రాంతి తీసుకొనడానికి ప్రధానమంత్రి కాశ్మీర్‌వెళ్ళారు. ఆయనతమ శక్తి యుక్తులను మరికొంత జాగ్రత్తగా వాడుకొని ఉంటే గత మార్చిమాసంలో అస్వస్థతకు గురి కావలసి వచ్చేదికాదు. వారానికొకరోజు వారు విధిగా సెలవు తీసుకోవాలి. ఇప్పటికైనా మించి పోయిందిలేదు. విదేశీవ్యవహారాలశాఖను శ్రీ కృష్ణ మీనన్‌కి అప్పగించి, ప్రభుత్వ విధానం రూపొందించటంపట్ల తాము శ్రద్ధ వహించటం మంచిది.

ప్రధానమంత్రి కాశ్మీర్ వెళ్ళేముందు కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ప్రభుత్వోద్యోగులలో, ముఖ్యంగా చిన్న ఉద్యోగులలో అవినీతి ప్రబలుతున్నందుకు ఆందోళన వెల్లడించారు

ఇదేం కొత్తగా తెలిసివచ్చిన సంగతికాదు డా॥ జాన్‌మత్తాయ్ ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడు మొట్టమొదటిసారిగా ఈ అభిప్రాయం బయట పెట్టారు శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ కూడా ఇలాంటి అభిప్రాయాలే వెలిబుచ్చి కాంగ్రెసు వాదుల—ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు వాదుల—ఆగ్రహానికి గురి అయ్యారు.

అవినీతి వ్యవహారంలో ప్రధానమైన అంశాలు రెండు ఉన్నాయి. మొదటిది ప్రభుత్వవిధానం. ఈ విధానం ధర్మమా అని అవినీతికి ఇప్పుడున్న ప్రలోభాలను అధిగమించటం సర్వసంగ పరిత్యాగి అయిన సన్యాసికికూడా సాధ్యంకాదు. దీనికి ప్రైవేట్ ప్రభుత్వరంగాల మధ్యగల తారతమ్యంతో గాని, శ్రీ రాజగోపాలాచారిగారు విమర్శించే లైసెన్స్ రాజ్యంతోగాని నిమిత్తంలేదు ఇది నిజాయతీకి, నిష్కళంకమైన పరిపాలనకు సంబంధించిన సమస్య అవినీతి పరులను పట్టుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక పోలీసుదళం ఏర్పాటుచేసిందని, అయితే ఈదళం పట్టిచ్చిన నేరస్థులను గూర్చి తగిన ప్రచారం జరగక పోవటం విచారకరమనీ ప్రధానమంత్రి అన్నారు

అసలు సంగతి ఏమంటే ప్రతిరంగంలోనూ అవినీతి పరుల సంఖ్య దినదినాభివృద్ధి చెందు తున్నది. ఈసంఖ్యతో పోలిస్తే, పట్టుబడి శిక్ష పొందినవారి సంఖ్య బహుస్వల్పమనే చెప్పవలసి వస్తుంది. భారత రాజధానీ నగరంలో ఏపని జరగాలన్నా లంచమివ్వక తప్పదనిచెబితే విచిత్రంగా ఉంటుందేమో కాని, అది యదార్థం!

ఇంతకంటే ముఖ్యమైన విషయం మరొకటుంది. ప్రధానమంత్రి చిన్న ఉద్యోగుల సంగతి ప్రస్తావించారు. మరి మంత్రుల స్థాయివరకు గల పెద్ద ఉద్యోగుల మాటేమిటి? శ్రీ చింతామణిదేశ్‌ముఖ్ మాటమీద విశ్వాసం ఉంచి, శుష్క వాదానికి దిగకుండా ఆయన కోరిన విధంగా విచారణ సంఘాన్ని ప్రధానమంత్రి ఎందుచేత నియమించలేదు? ఏవిచారణసంఘమూ అమాయకులను ఇబ్బంది పెట్టదు కాని, ప్రధానమంత్రి వైఖరి వల్ల ఎవరో కొందరిని కాపాడాలని ఆయన ప్రయత్నిస్తున్నారన్నీ, ఆకొందరికి ఒయటపడతామనే

—62వ పేజీ చూడండి



గడియారం రెండుగంటలు కొట్టింది అనూరాధ బాధగా సోఫాలో కదిలింది విశ్రాంతితో ఆమె శరీరం తూలిపోతున్నది అంతకుమించిన వేదనతో మనసు తూట్లుపడుతున్నది

కిటికీలోంచి చల్లనిగాలి తెరలు తెరలుగా లోపలకు వస్తున్నది వెన్నెల వూచలసందుల్లోంచి చారలుచారలుగా నేలమీద— తివాచీమీద పడుతున్నది ఆ గది కాస్త పెద్దదే మంచంమీద నుదుట ఉడుకులాం గుడ్డవేసుకుని వున్నాడు ఉపేంద్ర గొంతుదాకా ఊలు రగ్గు కప్పుకున్నాడు అతడివంక చూడంగానే అప్రయత్నంగా నిట్టూర్చింది అనూరాధ

ఈ రాత్రిగడిచి తెల్లవారితే? ఏంచెయ్యాలి తాను? ఈ యింటిని, దీనిపై పెంచుకున్న మమకారాల్ని తెంచుకుని వెళ్లిపోగలదా? అతడు తనకు అఖర్లేదని శలవిచ్చిపోతే ఏంజరుగుతుంది?

అసలు తాము ఆరోజు పిక్నిక్‌కి పోకపోయినా బాగుండేది ...

చాలా పెద్ద ఇల్లు అది అయినా అనూరాధ తన నేస్తురాలితో ఆయింట అడుగుపెట్టిన మొదటిరోజు 'శిథిలాలయంలా యిలావుందేం?' అనుకున్నది ఆవరణఅంతా పిచ్చిమొక్కలతో భీభత్సంగా వుంది అప్పుడు గోడలు బెత్తికలు వూడి సున్నానికి మొహం వాచివున్నాయి కాంపౌండు గేటు కిర్రుమని తెరచుకొంటే 'దెయ్యాల కొంపలోకి పోవడంలేదుకదా?' అనుకున్నది

ఉపేంద్రకూడా అందుకు తగ్గట్టుగానే కనబడ్డాడు మాసిపోయిన గడ్డం, లోతుకుపోయిన కళ్లు—అతడిని చూడంగానే 'వైణిక సార్వభౌమ' బిరుదాంచిత డితడేనా అనుకున్నది తాను? అతను కూర్చుని వున్నగదిలో వీణ కనబడకపోయినా, అతడి వేళ్లలో వీణ పలుకుతూండకపోయినా నేస్తురాలు సువర్చలకి మతిభ్రమ ఒచ్చి మరెక్కడికో తీసుకొచ్చింది అనుకునేదే!

"నువ్వా సువర్చలా? కూచో!" అన్నాడతను తమను చూడంగానే

సువర్చల తనను పరిచయంచేసి వచ్చిన కారణం చెప్పింది

అతను ఒక్కక్షణం మాట్లాడలేదు ఆతరువాత 'నేను చెప్పలేను' అన్నాడు గద్గదికతను జయించటానికి యత్నిస్తూ

సువర్చల ఒక్కక్షణం ఆగి "అలాకాదు మాష్టారు! మీరుతప్ప మరెవరూ వీణ నేర్ప లేరంటున్నది అనూరాధ. కొండంత ఆశతో వచ్చాం" అన్నది

"ఎలా?"

"మీ యిష్టం! మీరు ఎప్పుడు రమ్మంటే అప్పుడు వస్తుంది మీరు ఏం నేర్పితే అదే నేర్చుకుంటుంది"

ఉపేంద్ర జవాబుచెప్పలేదు గుమ్మంలో నిల్చునివున్న నౌకరు నరసయ్య "ఒప్పుకో బాబూ' అన్నాడు

ఆ రోజున ఏ సంగతీ చెప్పలేదు అతను మరవాడు నరసయ్య, వంటచేసే ఆవిడా మారిపొయ్యాగ



రోజూ అరగంట పాఠం చెప్పడానికి అంగీకరించాడు అనూరాధ పొంగిపోయింది ఉపేంద్ర వెంటవెళ్లి యోగ్యమయిన వీణకొని తెచ్చుకున్నది

కొన్ని రోజులు గడిచాయి ఒకరోజున మామూలు ప్రకారం అనూరాధ పాఠానికి వొచ్చినవేళ గుమ్మంలోనే ఎదురయిన నరసయ్య ఆమెను పలుకరించాడు ఏదో పిచ్చాపాటి మాట్లాడాక “ఈఆవరణంతా యిలా దిక్కుమాలి పడివుండాల్సిందేనా నరసయ్యా?” అనడిగిందామె

నరసయ్య తల ఎగురవేసి “అయ్యగారి నడగండమ్మా ఆసంగతి” అన్నాడు

ఆ రోజున అనూరాధ మర్చిపోకుండా అడిగింది ఉపేంద్ర తికమకపడి “ఎందుకులెండి” అన్నాడు పిరికిగా “బాగు చేయిస్తే నష్టమా?” అన్నది అనూరాధ

“లేదనుకోండి”

“కూలివాళ్లకు కబురు చెయ్యండి”

పాఠం అయిపోయి తిరిగి వస్తున్నప్పుడు అనిపించింది ఎప్పుడూ వూహాలోకాల్లో విహరిస్తూ వుండే అతడు కూలివాళ్ల సంగతి ఆలోచిస్తాడాఅని తానేపూనుకొని ఆవరణఅంతా పరిశుభ్రం చేయించి క్రోటన్సు, మొక్కలు నాటింపించింది

చాలా“ శ్రద్ధ తీసుకుంటున్నావు” అన్నది సువర్చల ఆరోజున

అనూరాధకు ఆమాటతో ఉపేంద్రమీద కలుగుతోన్న జాలి పెంపొందింది

నిజం అంతేమరి! అనూరాధకు అతడి పరిచయం అయిన కొద్దిరోజుల్లోనే ఆమె అతడిసంగతి పూర్తిగా గ్రహించింది ఉపేంద్ర చాలా అమాయకుడు అంతేకాదు వ్యథాభరితుడు కూడాను కాని ఆ స్థితిలో కూడా అతని హస్తాల్లో వీణ నినదించే దివ్యసంగీతం అతడిలోని దైవత్వాన్ని ప్రపంచిస్తున్నప్పుడు అనిపించేది అనూరాధకు అతడు భాగ్యనగర ఆకాశవాణి కేంద్రంనుంచి ప్రసారంచేసిన కచేరీలు అనూరాధ మరిచిపోలేదు యవ్వన ఉత్తరార్థంలోవున్న అతడి జీవితం ఎండిపోయి శోకనం కావటం కళకు శాపం అనిపించింది అనూరాధకు. అతడు కోలుకోవాలి అందుకు తాను కారణమవడం కన్నా ఆనందంలేదు

ఒక రోజున పాఠం కోసం వెళ్లిన అనూరాధ ఉపేంద్ర వదనంలో వెలుగుతున్న ఉత్సాహాన్ని చూసి కించిత్ విస్మయపడింది ఆమెను చూడంగానే “రా అనూరాధా” అన్నాడతను ఆదేమొదటిసారి ఉపేంద్ర ఆమెను ఏకవచనంలో పిలవడం

“ఇవాళ చాలా హుషారుగా వున్నారే?” అన్నది అనూరాధ కూచుంటూ

“అవును నువ్వొచ్చేముందుదాకా మొక్కలమధ్య పిచ్చిగా తిరిగేసాను ఎంత బావుందని?”


అనూరాధ నయనాలను అతడు చూడకుండా వెంగుతో అద్దుకుంది

“ఇవాళ నీకు పాఠం చెప్పను నావీణ విను”

“అలాగే” అన్నది అనూరాధ

ఉపేంద్ర అవతలగా బల్లమీద పెట్టివున్న

54-వ పేజీ చూడండి


అచిర కాలంలోనే మంచి కీర్తి
ఆర్జించుకున్నాడు ఆదుర్తి
అప్పుడప్పుడు అరవీసం తగ్గినా
అర్జంటుగా చేసుకుంటాడు భర్తీ

హరివంశము

సాందీపనిపర్వం - 60

సుదక్షిణ మరల రాజమందిరములకు తెల్లవారి గాని రాలేదు. ఆమె వచ్చువేళకు పౌండ్రకు డింటియందు లేడు. ఆయన ధర్మాసన ముండియుండును అనుకొన్నది సుదక్షిణ. సుదక్షిణ జీవితములో నెన్నడు ఎరుగని సంతోషము నానా డనుభవించినది. ఆ అనుభవముయొక్క పరమార్థ మామె నడకలో, మాటలలో, చూపులో కన్పించుచునే యుండెను. గంగలో స్నానముచేసి, ఆచార్య సాందీపనిఇంట నుదికిన మడుగుచీరలను ధరించి వచ్చిన యామె, అరణ్యవాసముచేసి అయోధ్యకు వచ్చిన సీతాదేవివలె ప్రకాశించుచుండెను. ఆమె ఇప్పుడు ధర్మాసనమున ఆచార్య మహానందుని విషయమేమైనదని ఆలోచించుటలేదు. తాను చేసివచ్చిన పని అట్టిది. ఒక కాపురము నిల్పినంతపనిని తాను చేసినది. ఆ సంతోషములో, ఆ ఆనందములో నామె మరియొక విషయమును ఆలోచించుటలేదో! అంతలో కంచుకియు వచ్చెను. అతని ముఖము సంతోషముతో రెల్లుపొద నవ్వినట్లుండెను. అతడు రాగా సుదక్షిణ అతని నిట్లు ప్రశ్నించెను.

"కంచుకీ! అప్పుడే వచ్చితివే!"

"తల్లీ! ఆ రథము రథముకాదు. ఆ దారుకుడు దారుకుడు కాడు. వానితో నేను సమముగా రథమును తోలలేకపోయితిని. ఎవ్వరును తోలలేరు. కాశిక దాటుదాక నన్ను రానిచ్చెను. తరువాత నన్ను పొమ్మనెను. నేను వచ్చితిని."

'దారుకుని రథ మెటుపోయెను!"

"నేను అడుగగా నతడు భగవంతుని ఆజ్ఞ మేరకు పోవును" అనినాడు.

"వాసుదేవుని యాజ్ఞయేమో చెప్పినాడా?

"తమకు వాసుదేవులు చెప్పలేదా?"

సుదక్షిణ మౌనము వహించినది. తాను సాందీపని ఆశ్రమమునకు పోయి సాందీపనితో, శ్రీకృష్ణవాసుదేవునితో పౌండ్రకుని ఆలోచనమును గురించి మాటలాడగా వారు నవ్వినారు. సాందీపని "తల్లీ! నీవు రాచస్త్రీవి. ఇట్లు రారాదు. మరి వామాక్షి సంగతి యున్నదువా? ఆ విషయమును మేమును ఆలోచించుచున్నాము" అని ఆచార్యాణిని పిలిచి "ఓసి! ఈమెను లోనికి తీసుకొని పొమ్ము. మాకు పనియున్నది" అని ఆజ్ఞాపించినారు. ఆతరువాత నేమి జరిగినదో ఆమెకు తెలియదు. వారు కంచుకిమాత్రము తమతో యుండుమనినారు. ఆ కంచుకి వచ్చి చెప్పిన మాట లిట్లు లున్నవి. తిరిగి ఆమె కంచుకిని ప్రశ్నించినది.

"దారుకుని రథమేల కాశికను వదలినది?"

కంచుకి విచిత్రముగా చూచెను. "తల్లీ! తమకు తెలియదా?" అని ప్రశ్నించెను. అంతలో నవ్వున వచ్చెను. ఇట్లనెను.

"తల్లీ! ఆ వల్లవప్రభువు అచ్చమైన తెలివి. ఇప్పుడు నా కంతయు అర్థమగుచున్నది. తాము సాందీపని గృహమున రాత్రిని గడపితిరి. తెల్లవారుదాక నాచార్యాణి తమతో నుండెను. బ్రహ్మముహూర్తమున నామెయు, తామును గంగకు స్నానమునకు పోయితిరి. ఆమె మిమ్ములను నిచ్చట దింపి ఆశ్రమమునకు పోయినది. తల్లీ! ఇంత దూరమును తాము పాదచారులయియే వచ్చినారా?"

"కంచుకి! ఏమి చేయమందువు? ఆచార్యాణి రథము వద్దనినది. మరియు ఆమెను చూచినచో, ఆమెకు ఎదురాడ శక్యముకాదు. ఆమె నా కన్నులకు విశాలాక్షి యవతారమువలె కన్పించినది."

కంచుకి అవును, అవును, అనినాడు. మరల గల్లున నవ్వినాడు. రెల్లు పొదలలో బంగారు గంటలు కిలకిలలు చేసినట్లు నవ్వినాడు. "తల్లీ! ఆ యాదవుడు విచిత్రములు చేయును. విచిత్రముగా పనులు జరిపించును. అవును. అవును. అంతయు విచిత్రముగానే జరిగిపోయినది" అనినాడు

"ఏమి జరిగినది?" అన్నది సుదక్షిణ.

"ఏమి జరిగినది? వామాక్షితో సుదాముని కాశికనుండి ఎటకో శ్రీకృష్ణ వాసుదేవుడు పంపివేసెను. నేను వారిని మనరథముపై కాశిక ఎల్లలు దాటుదాక సాగనంపి వచ్చితిని. వారిని యాదవుడు మధురకు పంపెనో, మరి ఎచ్చటకు పంపెనో! నాకు తెలియదు. చెప్పితినిగదా!, దారుకు డది భగవంతుని యాజ్ఞ యనినాడు. తల్లీ! ఆ కృష్ణుడు జిత్తులమారి. నీకు నేను ఇది ఇట్లు జరిగినదని చెప్పుటకు నన్ను అట్టులుగా నుపయోగించెను."

సుదక్షిణ ఊర్పుతీసికొన్నది. తాను వామాక్షిని రక్షించినది. సుదాముని రక్షించినది. వారిని తన భర్తఇక తేరిచూడలేడు. తనపై కోపగించును! కోపగించనిమ్ము.... ధర్మమును ఆచరించుచున్నప్పుడు, ఎవ్వరో ఏమియో చేతురన్నభయమునకు ఎడములేదు. తాను అన్నియు ఆలోచించియే ఈపని చేసినది. ఇట్టులాలోచించుచు సుదక్షిణ తనమందిరముల గవాక్షములనుండి ఆమందిరములచుట్టునున్న తోటలమీదుగా తనదృష్టిని విశ్వనాథదేవాలయ శిఖరములపై లగ్నముచేసినది. ఆమెమనస్సు శాంతముతో నిర్భరమై పోయెను. తండ్రిమాటను పాలించుటకు తాను చేసిన త్యాగము కంటె, నిప్పుడు ఆచరించిన ఈ కార్యము మరియు ఘనముగా నామెకు కన్పించెను. ఆమె యిట్లెంత సేపు నిలుచుండెనో ఆమెకే తెలియదు. ఆమె యట్లుండుట చూచి కంచుకియు వెడలిపోయెను. అతడు వెళ్ళినదియు ఆమె యెరుగదు. ఆమెదృష్టి విశ్వనాథదేవాలయ శిఖరాగ్రమునందే లగ్నమై యుండెను. ఆమె పరమశివుని ప్రార్థించుచున్నదా? ధర్మాసనమున్న తనభర్త యేమిచేయుచున్నాడని ఆలోచించుచున్నదా! దారుకునిరథము ఎటుపోయినదని యోచనచేయుచున్నదా! శ్రీకృష్ణవాసుదేవుని ఆలోచనావైభవమెట్టిదో పరామర్శించుచున్నదా! అతనిని తాను బిక్షకు వచ్చినప్పుడును, మరల ఇప్పుడును చూచినది. అతడు తనతో పూర్వము మాటాడినాడుగాని ఇప్పుడు మాటాడలేదు. తాను రథమునుండి దిగి, ఆచార్య మహానందుల భార్యతో ఆశ్రమములో ప్రవేశించగా, తన్నుచూచెను. మందహాసముచేసెను. అంతియే. తరువాత మాటాడినది ఆచార్య సాందీపని. ఆచార్య సాందీపనియు, నాతడును తరువాత నేమి ఆలోచనము చేసినారు? తనకు తెలియదు. తనకు తెలిసినది ఇప్పుడు ఇది.

సుదక్షిణ అనుకొన్నది. ఆమూర్తి ఏమి మూర్తి! నాహృదయములో అధిష్ఠించియున్నది. కాశికలో పరమశివుడు ఆవాసమైనట్లు, వాసుదేవుడు తన హృదయములో నావాసమైనాడు. తనహృదయమేమో తనకు కాశికవలెనున్నదా? బృందావనమువలెనున్నది. ఆ ఆలోచనరాగా సుదక్షిణ నవ్వుకొన్నది. నేను బృందావనమును చూడలేదు. మరి నాహృదయము నాకు బృందావనమువలె నున్నట్లనిపించుట యేమి? ఆ ఆలోచనలోనే ఆమె నిమగ్నురాలైపోయెను. ఆ ఆలోచనతోడనే నామె విశ్వనాథుని ఆలయశిఖరమునందు బద్ధదృష్టి యయ్యెను. దృష్టి ఏకాగ్రముకాగా పరిసరములే మారిపోవుచున్నట్లు ఆమె కవభాసించెను. తాను చూచుచున్నది, తన్ను కన్నులయొక్క దృష్టికి ఒదుగుచున్నది, విశ్వనాథ ఆవసథశిఖరమా? నెమలిపింఛమా! అది ఇంద్రధనస్సువలె సప్తవర్ణకిమ్మీరితమై, ఒక్క తెల్లని కిరణము కన్నులను క్రమ్మిన నీటి పొరలలో ఏడు కాంతులుగా విరిసినట్టులుండెను. చూచుచుండగా నాపింఛము పెద్దదయ్యెను. ఇప్పు డచ్చట విశ్వేశ్వరశివుని ఆలయము కనిపించుటలేదు. ఏదో వృక్షము. ప్రక్కన నది. నదీ తటమునిండను ఇసుకలు. లేత సూర్యుని సానబట్టి రాల్చిన పొడివలె నుండెను. తనకన్నులలో మిలమిల మెరయుచుండెను. పింఛ మగుపించుటలేదు. తనహృదయము కన్నులు విప్పి ఎందుకో అంగలార్చినది. ఆ తీరమునంతయు వెదికినది. ఏమియు కన్పించుటలేదు. అంతయు ఎడారివలెనున్నది. హృదయమునకు దాహమగుచున్నట్టులున్నది. కన్నులతో ఆనదిలోని నీరమును త్రాగవలయునని సుదక్షిణ విచిత్రముగా ఆక్రోశించినది. ఆ ఆక్రోశములోనుండి ఏవో ధ్వనులు హృదయము చాచిన నాల్కవలె ఉద్బుద్ధమగుచున్నవి. తనచెవులతో ఆధ్వనులను పట్టవలయునని సుదక్షిణ యత్నించినది. అవి తనచెవులకు అందుటలేదు. చల్లనిగాలులవలె శరీరమును తాకుచున్నవి. దాహముతీరుటలేదు. ఆమె కన్నులతో ఆచెట్టును చూచినది. నదిని చూచినది. నదిని ఆనియున్న ఇసుకలను చూచినది. ఈధ్వనులు ఎచ్చటనుండి వచ్చుచున్నవి? ఆ వృక్షమునుండియా? ఆ నదినుండియా? ఆ ఇసులకలనుండియా? ఆ కాయుచున్నది ఎండయా? వెన్నెలయా? నేను వినుచున్నది వేణునాదమా? ఆర్తుల దీనాలాపమా?

'అదె! నందనందనుం డంతర్హితుండయ్యె
పాటలీ తరులార! పట్టరమ్ము!'

ఇచ్చట పాటలీతరు లెచ్చట నున్నవి? ఎవ్వరు పాటలీతరులను నందనందనుని పట్టగా రమ్మని ప్రార్థించు

—53వ పేజీ చూడండి

సినిమా బాలెట్ ఫలితాలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక నిర్వహించిన సినిమా బాలెట్ లో తొమ్మిది వేలమంది పాఠకులకు పైగా పాల్గొన్నారు. పోటీ ఫలితాలు:

ఉత్తమ చిత్రం :—"ఇద్దరు మిత్రులు."
ఉత్తమ కథ :—"భార్యా భర్తలు."
ఉత్తమ దర్శకుడు:—శ్రీ ఆదుర్తి సుబ్బారావు.
ఉత్తమనటి :—శ్రీమతి సావిత్రి.
ఉత్తమ నటుడు :—శ్రీ అక్కినేని నాగేశ్వరరావు.
ఉత్తమ హాస్యనటుడు:—శ్రీ రేలంగి వెంకట్రామయ్య.
ఉత్తమ సంగీతదర్శకుడు :—శ్రీ సాలూరి రాజేశ్వరరావు.

ఉత్తమనటుల 'ఎన్నిక'లో ఇంచుమించు 98.2%ఓట్లు ఇద్దరిమధ్యనే పడ్డాయి. తక్కిన 1.8% ఓట్లు పదహారుమందికి వచ్చాయి. ఉత్తమ నటి ఎన్నికలో మొదటి ఇద్దరికీ (శ్రీమతి సావిత్రి, శ్రీమతి కృష్ణకుమారి) కలిపి సుమారు 71% ఓట్లు వచ్చాయి. మిగతావి ఇరవై ఒక్కరు పంచుకున్నారు.

హాస్యనటుని ఎన్నిక విషయంలోనూ ఇదే 'వైఖరి' కనిపిస్తుంది. శ్రీయుతులు రేలంగి వెంకట్రామయ్య, రమణారెడ్డి, పద్మనాభం ఇంచుమించు 99.4% ఓట్లు సంపాదించుకున్నారు. మిగిలిన 0.6% ఓట్లు పదిమందికి పడ్డాయి.

ఉత్తమ సంగీతదర్శకుడుగా ఎన్నికఅయిన శ్రీ సాలూరి రాజేశ్వరరావు, ఆతర్వాత రెండుస్థానాలూ ఆక్రమించిన శ్రీయుతులు పెండ్యాల నాగేశ్వరరావు, ఘంటసాల వెంకటేశ్వరరావు—వీరు ముగ్గురికీ కలిపి సుమారు 97.5% ఓట్లు పడ్డాయి.

శ్రీ ఆదుర్తి సుబ్బారావు (ఉత్తమ దర్శకుడు), శ్రీ కె. వి. రెడ్డి తప్ప మిగిలిన పదముగ్గురు దర్శకులకూ కలిపి 34.1% ఓట్లు వచ్చాయి.

ఉత్తమచిత్రం, ఉత్తమకథ ఎన్నికలు కొంచెం వేరుగా ఉన్నాయి. 'ఇద్దరుమిత్రులు', 'భార్యాభర్తలు' మధ్య 2.6% తేడా మాత్రమే ఉన్నది. (ఓట్ల సంఖ్యలో) 'బాటసారి'కన్నా 'భార్యా భర్తలు' కు 2.4% ఓట్లు ఎక్కువ వచ్చాయి. అలాగే 'వెలుగు నీడలు' సినిమాకు బాటసారికంటే 2.4% తక్కువ ఓట్లు పడ్డాయి! నాల్గవస్థానం సంపాదించుకున్న 'సీతారామకల్యాణం' చిత్రానికీ, పై చిత్రానికీ మధ్య 2.9%ఓట్ల తేడా మాత్రమే ఉన్నది. పై సినిమాలకు రాని 17.8%ఓట్లు మిగతా ఏడు చిత్రాలు పంచుకున్నాయి.

అంటే ప్రేక్షకుల అభిప్రాయంలో ఇంచుమించు అన్ని సినిమాలూ ఒకేరకంగా ఉన్నాయని ఊహించవచ్చు. అంతేకాక, మొదటి మూడు చిత్రాల కథలూ, ఇతరభాషలనుంచి ఎరువు తెచ్చుకున్నవే! ఉత్తమకథకల చిత్రంగా ఎన్నిక అయిన 'భార్యా భర్తలు' రెండవస్థానం సంపాదించుకున్న 'కలసిఉంటే కలదు సుఖం' కన్నా 1.4%ఓట్లు ఎక్కువ తెచ్చుకున్నది. రెండవ ఉత్తమకథకీ, మూడవ ఉత్తమకథకీ మధ్య భేదం 0.7%మాత్రమే! కాని ఉత్తమ చిత్రంగా ఎన్నిక అయిన 'ఇద్దరు మిత్రులు', కథకి, కథలలో మూడవస్థానం సంపాదించుకున్నచిత్రంకంటే 6.5% ఓట్లు తక్కువ వచ్చాయి. మొదటి నాలుగు స్థానాలు పొందిన కథలూ, ఇతరభాషల చిత్రాల నుంచి ఎరువుతెచ్చుకున్నవి. వేరే వ్యాఖ్య అనవసరం! పై నాలుగు కాక, మిగిలిన పదకొండు చిత్రాలకూ కలిపి 19.3% ఓట్లు పడ్డాయి.

ఈ బాలట్ లో పాల్గొని జయప్రదం చేసిన పాఠకులందరకూ మా కృతజ్ఞతలు!

బాలెట్ లెక్కలు వేసినవారిలో ముఖ్యుడు శ్రీ గంటి లక్ష్మన్న. ★

సినిమా వార్తలు

శివాజీగణేశన్ కు సన్మానం

సుప్రసిద్ధ చలనచిత్రనటుడు శ్రీ శివాజీగణేశన్ కు హాలివుడ్ లోని ప్రముఖ నటీనటులు అందరు సన్మానం జరిపి విందుచేశారు. అకాడమీ బహుమతుల గ్రహీత చార్లటన్ హెస్టన్ స్వస్థలం కేన్యన్ లో జరిగిన ఈ విందుకు వాల్టర్ పిడ్జియన్, డానా ఆండ్రూస్, జాక్ లెమన్ లాంటి అగ్రస్థాయి నటులు, జిమ్ గార్నర్, జిమ్మీడూరెన్, జార్జి ఛాకరిస్ లాంటియువనటులు, ఫ్రాన్స్ నూయెన్, యువట్టే మింక్స్, ఎలిజబెత్ అల్లెన్ ప్రభృతి నటీమణులు, చలనచిత్ర నటుల గిల్డ్ అధ్యక్షుడు జార్జి చాండ్లర్ ఈ విందుకు హాజరయ్యారు.

చార్లటన్ హెస్టన్ శివాజీతో "మిమ్మల్ని మా అతిథిగా స్వీకరించటం మాకు ఎంతో గర్వకారణమైన విషయం" అంటూ ప్రజలమధ్యలో సద్భావాలు నెలకొల్పటానికి ఇలాంటివారు ఎంతో అవసరమని తెల్పారు.


శివాజీగణేశన్ తో చాలాసేపు చర్చించి భారత చలనచిత్ర పరిశ్రమ బాగోగులు తెలుసుకున్న నటుడు, డానా ఆండ్రూస్, ఏదైనా చిత్రంలో పాల్గొనేందుకుగానీ, కేవలం పరిశ్రమ అభివృద్ధిని పరిశీలించేందుకుగానీ భారతదేశానికి వచ్చేందుకు ఎంతో ఆకాంక్షతో ఉన్నానన్నారు.

పరిశ్రమను వదిలిన వృద్ధ నటీనటులకు భృతిని, చలనచిత్రకళాకారుల గిల్డ్ ఎలా ఏర్పాటు చేసింది వాల్టర్ పిడ్జియన్ శివాజీకి వివరించారు. గార్నర్ లెమ్మన్ లు కూడా ప్రసంగించారు.

శివాజీగణేశన్ లాస్ ఏంజిల్స్ పత్రికావిలేఖర్లతో మాట్లాడుతూ, ఈ చలనచిత్ర పారిశ్రామిక రాజధానిని చూస్తుంటే మద్రాసులోని ఆహ్లాదకరమైన వాతావరణం జ్ఞాపకానికి వస్తోందని అన్నారు.

కేన్స్ ఉత్సవంలో కాంగోకు ప్రాతినిధ్యం

కొన్ని సంవత్సరాలుగా రాజకీయకల్లోలాలతో అల్లాడుతున్న కాంగోదేశంకు మొట్టమొదటి పర్యాయం కేన్స్ లో జరుగబోయే అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ప్రాతినిధ్యం లభించింది. ఇంకో ఆఫ్రికన్ దేశం సెనెగల్ కు కూడా ప్రాతినిధ్యం లభించింది.



విక్రంవారి 'అమరశిల్పి జక్కన్న'లో సరోజాదేవి.

సుమారు 10 రోజులపాటు జరిగే ఈ చిత్రోత్సవంతో భారతదేశంనుంచి 'దేవి' (సత్యజిత్‌రాయ్) పాకిస్థాన్ నుంచి "మార్వెల్ మై ఫ్రెండ్, శ్రీ లంకనుంచి "బుద్ధుని అడుగుజాడల్లో" (సమాచారచిత్రం) చిత్రాలు పాల్గొంటున్నాయి.

ఇవిగాక జపాన్ (క్యుపోలా), చైనా ('యూంగ్ క్వేపై',) రష్యా (ఆక్స్‌క్వాట్ వేంట్స్), జెకోస్లవేకియా (మాన్ ఫ్రందిఫస్ట్ సెంచరీ), లెబనాన్ (దిలిటిల్ స్ట్రేంజర్), మొరాక్కో (లే యెన్ ఫాంట్సుదూ సొలెలి,సోల్స్ అండ్ రిథమ్స్), ఫ్రాన్స్ (ది లవర్స్ ఆఫ్ టెరుర్వెల్, ట్రయల్ ఆఫ్ జోన్ ఆవ్ ఆర్క్, క్లియోవ్ ఫ్రం 5 టూ 7), అమెరికా (లాంగ్‌డేస్ జర్నీ ఇంటూ నైట్), ఆల్ ఫాల్ డేన్, అడ్వయిస్ అండ్ కన్‌సెంట్‌స్), ఇటలీ (ఎక్లిప్స్, మాండోకేన్), బ్రిటన్ (ది ఇన్నోసెంట్స్, ఎ టేస్ట్ ఆఫ్ హనీ), మున్నగు దేశాలుకూడా పాల్గొంటున్నాయి.

"ఫ్రాన్సునుంచి వస్తున్న "క్లియోవ్ 5 టు 7" అన్న చిత్రానికి ఆగ్నెస్ వార్దా అన్న మహిళ దర్శకత్వం వహించింది.

పాపపాదాలకు నమస్కారం

ప్రఖ్యాత చలనచిత్రరంగస్థల నటుడు పృథ్వీరాజ్ కపూర్ భోపాల్‌లో శిశుసంక్షేమకేంద్రంలో బాలికల పాదాలంటి గౌరవించారు. మనదేశంలో స్త్రీలకు ఉన్నతస్థానం ఉంది. వయఃప్రసక్తి లేకుండా స్త్రీలందర్నీ గౌరవించాలి అని కూడా ఆయన అన్నారు.

పృథ్వీరాజ్ విజ్ఞప్తి

ఇండోర్ పురపాలక సంఘం ఏర్పాటుచేసిన వీర సన్మానసభలో ప్రసంగిస్తూ ప్రఖ్యాత నటుడు శ్రీ పృథ్వీరాజ్ కపూర్ దేశంలో నాటకరంగాభివృద్ధికి పట్ల ఎక్కువ ఉత్సాహంతో పూనుకోవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ మెయ్యప్పన్ విదేశపర్యటన

ప్రఖ్యాత ఎ. వి. ఎం. స్టూడియో అధిపతి, ప్రముఖ చలనచిత్ర పారిశ్రామికవేత్త శ్రీ ఎ. వి. మెయ్యప్పన్, శ్రీమతి రాజేశ్వరి మెయ్యప్పన్‌లు జపాన్, ఆగ్నేయాసియా దేశాలు పర్యటించేందుకు వెళ్ళారు.

మద్రాసు విమానాశ్రయంలో పత్రికావిలేఖర్లతో ప్రసంగిస్తూ శ్రీ మెయ్యప్పన్ జపాన్‌లో హిందీ, తమిళ చిత్రాల ప్రదర్శనలకు గల అవకాశాలు పరిశీలిస్తామనీ, భారతీయ చిత్రాలను ఆదేశంలో వీలైనంత ఎక్కువగా ప్రదర్శించేటట్లు చూడటమే తమ జపాన్‌పర్యటన ముఖ్యోద్దేశమనీ అన్నారు.

'మన చిత్రాలు జపాను చిత్ర ప్రమాణాలకేమీ తీసిపోవు. కాకపోతే మన చిత్రాలు కాస్త పొడుగు అంతే' అని శ్రీ మెయ్యప్పన్ అన్నారు.

తిరిగి వచ్చేటప్పుడు శ్రీ మెయ్యప్పన్ సింగపూర్ తదితర ప్రదేశాలు కూడా చూచివస్తారు.

—49వ పేజీ చూడండి



'గుండమ్మ కథ'లో రామారావు.

డా॥ గాలి బాలసుందరరావు

జీవకణ కార్యక్రమము - 8

గతవారం అణునిర్మాణమును గురించి కొద్దిగా తెలుసుకున్నాము జీవకణంలో వున్నట్లే అణువులోనూ ఒక న్యూక్లియస్ అనే కేంద్ర భాగం ఉంటుంది ఈ కేంద్రమును చుట్టి వలయాకృతిలో ఎలెక్ట్రానులు ఉంటవి ఈ వలయములన్నీ శుద్ధవలయములు కావు కొన్ని అండాకృతిలో వుంటవి కాని ఈ వలయములలో ఎన్ని ఎలెక్ట్రానులువుంటే అన్ని ప్రోటానులు న్యూక్లియస్‌లో ఉంటవి న్యూక్లియస్‌లో ప్రోటానులేకాక, ఏ రకమయిన చార్జి లేని న్యూట్రానులు కొన్ని వుంటవి

అణువులో ఎలెక్ట్రానులసంఖ్య సరిసంఖ్యగానూ వుండవచ్చు లేదా బేసిసంఖ్యగానూ వుండవచ్చు సోడియం అణువులో 11 ఎలెక్ట్రానులు ఉంటవి పొటాస్సియం అణువులో 19 ఎలెక్ట్రానులు ఉంటవి హీలియం, నియాన్, క్రిప్టాన్ అనే మూల వస్తువుల అణువులలో ఎలెక్ట్రానుల సంఖ్య సమంగా ఉంటుంది అణువులో ఎలెక్ట్రానులు ఎన్నివున్నా అత్యంత బహిర్వలయములోవున్న ఎలెక్ట్రానులే తేలికగా ఉండి, విద్యుచ్ఛక్తి ప్రవహించడానికైనా, రసాయనికసంబంధములు ఏర్పరచుకొంటానికైనా ఉపయోగిస్తవి ఈ చంచలరేణువులు ఉండినంత మాత్రంచేత అణువు నిర్మితియే చెడదు దాని రసాయనిక లక్షణములూ మారవు సాధారణంగా ఎలెక్ట్రానులు సరిసంఖ్యలోవున్న మూలాణువులు ఇతర వస్తువులతో సంయోగం పొందవు వాటికి ఇతర వస్తువులచేత ఆకర్షింపబడే గుణం వుండదు అంటే సమావస్థలో అణురేణుసంఖ్య వున్నప్పుడు అణువు నిర్వికారమూ, నిశ్చలమూ అయిఉంటుందన్నమాట! ఇల్లా వున్న హీలియం నియాన్‌వంటి వస్తువులతో విపరీతపరిస్థితులలోతప్ప, ఆక్సిజన్‌వంటి వస్తువు కూడా సంయోగం పొందదు

'ఒక పాజిటివ్‌ఛార్జి మరొక పాజిటివ్ ఛార్జిని సమీపించినప్పుడు, వాటిమధ్య వైముఖ్యం ఏర్పడాలిగదా? పాజిటివ్‌ఛార్జివున్న అనేక ప్రోటానులు అణువుకేంద్రంలో అతిసన్నిహితములై ఎల్లా ఉండగలిగినవి?'' అన్న సమస్య అణువిజ్ఞానవేత్తలను చాలా రోజులు ఎదుర్కొన్నది ఇష్టంలేని ఇద్దరిని ఒకచోట ఉంచడం అసాధ్యంకాదు కష్టసాధ్యం. ఇందుకు శక్తి కావాలి వస్తు వికృతివల్లగాని శక్తి పుట్టదు అణువులోవున్న వస్తువులో కొంతభాగం వికృతిచెంది, ప్రోటాను వైముఖ్యమును అతిక్రమించే శక్తిగా మారుతుంది ఈ వస్తు నష్టమును "సర్దుబాటు నష్టము'' అంటారు (Paking loss) కాని, ఇది సరిఅయిన సమాధానంగా కనుపించదు

అణువులో ఎలెక్ట్రానులూ, ప్రోటానులూ, న్యూట్రానులూ తప్ప ఇంకేమీ వుండవా? అణువులో న్యూక్లియస్‌కీ ఎలెక్ట్రానులకూ మధ్య పెద్ద ఖాళీప్రదేశములు ఉంటవని ఆధునికశాస్త్రజ్ఞుల అభిప్రాయము ఆ ఖాళీప్రదేశములు కేవలం శూన్యములేనా లేక అందులో శాస్త్రజ్ఞులు ఇంతవరకు గుర్తించని అతి సూక్ష్మరేణువులున్నవా? న్యూటన్ సిద్ధాంతములవల్ల సన్నిహిత వస్తువులమధ్య ఆకర్షణ అధికంగా ఉండాలి కాని అణువులో అల్లా జరగదేం? విశ్వంలో స్థూల వస్తువులమధ్య అన్వయించే న్యూటన్ ఆకర్షణ సూత్రం అణుగర్భంలో రేణువులకు అన్వయించదు వాటిని శాసించే సూత్రములు వేరు ఇక్కడే అణువుకూ, అణువులో రేణువులకూ భేదం

న్యూక్లియస్‌లోవున్న ప్రోటానుతో పోలిస్తే న్యూక్లియస్‌మధ్యా ఎలెక్ట్రానులమధ్యా వుండే దూరం లక్షరెట్లు వుంటుందంటే అణుకేంద్రం ఎంత సూక్ష్మమయిందో ఊహించవచ్చును

అణుకేంద్రంలో రేణుసముదయమును, ఆట ప్రారంభంకావడానికిముందు కేరంబోర్డులో అమర్చిన కేరం బిళ్లలతో పోల్చవచ్చును వాటిని స్ట్రైకరు పెట్టికొట్టగానే అవి చెల్లాచెదరైపోతవి స్ట్రైకరుద్వారా ప్రయోగించిన శక్తి ఆ బిళ్లలలో చలనాన్ని కలిగించింది ఒక వస్తుచలనం మరొక వస్తుచలనానికి కారణం అప్పుడు విశ్వంలో ఆదిలో స్వయంచలనశక్తిగల ఒక శక్తి వుండితీరాలిగదా?

యురానియం రేడియంవంటి వస్తువుల న్యూక్లియస్‌లలో, రేణువులు అధికంగా కుక్కబడివున్నవి ఇటువంటి రేణువుల న్యూక్లియస్‌లు తమంతట తామే విచ్ఛిన్నమవుతూవుంటవి అందులోనుంచి నిరంతరమూ శక్తి పుడుతూ రశ్మిమార్గంలో నలుదెసలా పోతూవుంటుంది అణుకేంద్రవిచ్ఛిన్న సమయంలో అనేక రకముల కిరణములు ఉత్పత్తి అవుతవి వాటికి క్రిమి సంహారకశక్తీ, ధాతుసంహారకశక్తి వున్నది ఈ గుణమునే మన తత్వజ్ఞులు 'అధిక ప్రసంగ శక్తి'' అన్నారు ఈ శక్తివున్నందువల్లనే కేన్సరువంటి దుర్మాంసవృద్ధుల సంహారానికి రేడియం ఉపయోగించబడుతున్నది తనంతట తానే విచ్ఛిన్నంగాని న్యూక్లియస్‌లో కణములను కేరం బిళ్లలను స్ట్రైకర్‌తో కొట్టినట్లుగా మరొక న్యూట్రానుతో కొడితే అణువు పగిలి అమోఘమైన శక్తి కలుగుతుంది ఏటంబాంబు ఆ సూత్రాన్ననుసరించే తయారయింది ఆ శక్తిని మానవ శ్రేయస్సుకూ ఉపయోగించవచ్చును, మానవ నాశనానికీ ఉపయోగించవచ్చును ప్రస్తుతం అణు శక్తి మానవనాశనానికే అధికంగా వినియోగించబడుతున్నది

అణువుకూ, అసంఖ్యాక అణుసంయోగంతో ఏర్పడిన జీవకణముకూ కొన్ని పోలికలూ, కొన్ని భేదములూ వున్నవి అణువుమట్టికి పైపొరలేదు అందుచేత అందులో సూక్ష్మరేణువులు ఇతర సూక్ష్మరేణువుల ఆకర్షణప్రభావానికి లోబడుతవి అల్లాగే అణువులో గుజ్జులేదు న్యూక్లియస్ రెంటిలోనూ వున్నది అణువూ, జీవకణమూకూడా వాటి న్యూక్లియస్ విచ్ఛిన్నమయినప్పుడే అధిక శక్తిని ఉత్పత్తిచేస్తవి అయితే జీవకణంలో న్యూక్లియస్ విచ్ఛిన్నత మరొక జీవకణం ఉత్పత్తికి వినియోగపడుతుంది అణువులో న్యూక్లియస్‌విభజన, ప్రస్తుతం నాశనానికి వినియోగింపబడుతున్నది

మనమిప్పుడు అణువిజ్ఞానవిశేషములు తెలుసుకోడం, జీవకణంలో ఎల్లా విద్యుచ్ఛక్తి పుడుతుందో, అది ఎల్లా శరీరంలో జరిగే అసంఖ్యాక రసాయనిక వికృతులకు కారణమౌతుందో తెలుసుకుంటానికి ఏటం బాంబులు తయారుచేయడానికి మాత్రం కాదు!

అణువు న్యూక్లియస్ పగిలినప్పుడూ, రెండు అణువుల న్యూక్లియస్‌లు కలిసినప్పుడూ మాత్రమే భయంకరశక్తి పుడుతుంది

సాధారణంగా అణువులోవున్న, ఎలెక్ట్రానులూ, ప్రోటానులూ పరస్పరాకర్షణవల్ల స్థిరంగానే వుంటవి

కాని, కొన్ని మూలవస్తుఅణువులలో వెలుపలి వలయములలోవున్న ఎలెక్ట్రానులను, కొంత శక్తి ప్రయోగించేసి ఊడగొట్టవచ్చును అల్లా ఒక ఎలెక్ట్రాను ఊడినందున అణునిర్మాణానికిగాని, అణులక్షణాలకుగానీ ఏ మార్పూ సంభవించదు కాని, అందువల్ల అణువుయొక్క విద్యుత్ స్వభావమూ, సాధారణంగా దాని రసాయనికప్రకృతీ మారిపోతవి.

ఏ అణువులోనైనా ఉండవలసిన ఎలెక్ట్రానుల సంఖ్య తగ్గినా హెచ్చినా అటువంటి అణువును 'అయాన్' (Ion) అంటారు ఆ అణువు 'అయొనైజు'' అయింది అంటారు ఈ ప్రక్రియను అయనీకరణము'' అనవచ్చును

ఎలెక్ట్రానును పోగొట్టుకున్న అణువులో పాజిటివ్ ఛార్జి అధికమౌతుంది అటువంటి అణువును పాజిటివ్ అయాన్ అంటారు

స్వస్థాణువుకు ఒక ఎలెక్ట్రాన్ చేరినప్పుడు దానిలో నెగెటివ్‌ఛార్జి అధికమవుతుంది అటువంటి అణువును నెగెటివ్ అయాన్ అంటారు

పాజిటివ్ అయాన్ ఎలెక్ట్రానులను ఆకర్షించి, స్వస్థాణువు కావడానికి ప్రయత్నిస్తుంది అల్లా నెగెటివ్ అయాన్ తనలో అధికంగావున్న ఎలెక్ట్రానులను ఎంత త్వరగా విసర్జించగలిగితే అంత త్వరగా విసర్జించి, స్వస్థాణువు కావాలని కోరు

—53 వ పేజీ చూడండి



ప్రేమానందానికి ఆ సాయంకాలంపూట ఆనందం లోపించింది......

ఆనందించడం అతని ధర్మం. అతనికి ఆ ఆనందాన్ని ప్రసాదించే వస్తువు 'ప్రేమ.' తన ముప్ఫై అయిదేళ్ళ జీవితంలో ప్రేమానందం తన ఆనందం కోసం ఆ ప్రేమను అనేక వస్తువులందు ప్రయోగించాడు. అతడు బాల్యంలో ఆహారాన్ని ప్రేమించాడు. యౌవనంలో భార్యను ప్రేమించాడు, ఒక కొడుకు పుట్టాడు పదేళ్ళవాడు, దాంపత్యంమీద అనురక్తి తగ్గిన తర్వాత — అతని ప్రేమ మరి క్షణమండించింది. ఆ ప్రేమ ధూమపానంపైన దృఢపడింది.

విధాత తనకు పేరు మంచిది ప్రసాదించాడు గానీ—ఆ నుదుటి వ్రాతమమాత్రం సరిగ్గా వ్రాసి పంపకపోయాడని—ప్రేమానందానికి విధిమీద కక్ష. విధి తనకు ఆ ఒక్క ద్రోహం చేయకుండా వుండి వుంటే—అతడు ధూమపానాన్ని మరింత బాగా ప్రేమించేవాడు అంటే మరింత బాగా ఆనందించేవాడు.

—47 వ పేజీ చూడండి

వనితాలోకం


ఒంటరి ప్రయాణాలు

శశికళ

ఈకాలంలో కొంచెము చక్కగా అలంకరించుకుని నాగరికతగావుండే స్త్రీలు ఒంటరిగా ప్రయాణము చేస్తే కొంతమంది మగవారికి చాలా హుషారుగా ఉంటుందేమో! ముసలివారినుండి పడుచువారివరకు ఎగా దిగా చూస్తారు. అందరూ ఆమెకు ఏమీ తెలియదని, సహాయపడాలని దయతలచి లేనిపోని ప్రశ్నలు వేస్తారు. ఈ తరహా మనుష్యులు ఇటు పల్లె, అటు పట్నముగాని మధ్యప్రదేశాల్లో ఎక్కువ ఉంటారేమో.

నేను తిరుపతినుండి హైదరాబాదు వెళ్లేను. హైదరాబాదుకి రేణిగుంట నుండి ఒక బోగి తిన్నగా వెళ్తుంది. ఆ బోగీని రైల్వేవారు రోజుకి ఒక లైనులో పెట్టుతారు. అందుచే, ఇంతకుముందునుండి వెళ్లుట అలవాటయినవారయినా, ఎవరినయినా ఆబోగి ఎక్కడవుందో అడగవలసి వస్తుంది. హైదరాబాదు వెళ్లేబోగి ఎక్కడవుందని ఒక రైల్వే ఉద్యోగిని అడిగితే, ఆ ప్రక్కలైనుమీద ఎక్కడో వెనగ్గా ఉందని చెప్పేడు. అతను చెప్పినప్రకారము సామాన్లు పట్టించుకొని అంతదూరము వెళ్లితే, అక్కడ ఏవో రైలుపెట్టెలు ఉన్నాయి. ఆరోజు సామాన్లు నేను, నాతో కూడా ఒక అబ్బాయి వచ్చేడుకనుక అతను పట్టుకున్నాము. ఆ అబ్బాయి రాకుండావుంటే, ఏదో కూలివాడిని పిల్చేదాన్ని. వాడు ఆ బోగి ఎక్కడుందో కరెక్టుగా చెప్పేవాడు. ఆ హైదరాబాదుకిపోయే బోగి నేను ముందు రైల్వేఉద్యోగిని అడిగినచోటే ఎదురుగుండా లైనుమీద వుంది. అక్కడే రెండు బోగీలు వుంటాయి. ఒకటి హైదరాబాదుకి, మరియొకటి వాల్తేరుకి వెళ్లుతుంది. ఇంక ప్రయాణీకులు ఏ బోగి ఏఊరుకి వెళ్లుతుందో వారికి తెలియకపోయినా, ఆడవారి మెప్పు పొందాలనేమో వారికి ఇష్టము వచ్చింది ఏదో ఒకటి హైదరాబాదుకిపోతుందని నాకు చెప్పేరు. వాళ్లకే సమంగా తెలియదు. కనీసము ఎవరినయినా అడగాలనయినా వారికి తట్టలేదుకాని, ఒకరికిమాత్రం చేతకాని సలహాలు ఇస్తారు. నేను రైల్వేఉద్యోగులను (ఇద్దరిని) అడిగి హైదరాబాదుకుపోయే బోగీలో కూర్చున్నాననుకోండి. వారి పుణ్యమాని వాల్తేరుపోయే బోగిని హైదరాబాదుపోతుందని చెప్పలేదు. సామాన్లుపెట్టి, టిక్కెట్టుకొనుటకు వెళ్లేను. టిక్కెట్టుకొంటూ, అతనిని హైదరాబాదు బోగి ఏవిధంగా వెళ్లుతుందని అడిగేను. ఆయన ఏ ఏ ఊర్లలో ఏ ఏ ట్రయిన్స్‌కి ఎటాచ్ చేస్తారో, డిటాచ్ చేస్తారో చెప్పేరు. నేను స్వయంగా వెళ్లేను గనుక, అతను చెప్పినది సరికాదని తెలుసుకున్నాను. నేను రేణిగుంటలోనే అసిస్టెంటు స్టేషన్ మాస్టరుగార్ని అడిగితే, ఆయన ఆలోచించి, చివరకి ఈబోగి ఎలాగోలాగ హైదరాబాదు వెళ్లుతుందని చెప్పేరు. నాకు ఇంతమందిని అడుగుట అనవసరమే ననుకోండి. కాని, నాకెందుకో అప్పుడు తెలుసుకోవాలని కుతూహలంగావుండి అడిగేను. తెల్లవారేసరికి ట్రయిన్ బెజవాడకు వెళ్లింది. మా బోగిని డిటాచ్ చేశారు. ఈ బోగిని ఎటాచ్‌చేసే ట్రయిను ఎప్పుడు వస్తుందని కొంతమంది ప్రయాణీకులు ప్లాట్‌ఫారమ్‌మీదవున్న రైల్వేఉద్యోగులని అడిగితే, ఇవెవరి ఇష్టమువచ్చినటైము వారుచెప్పేరు—కొన్ని గంటల తేడాతో.

హైదరాబాదునుండి తిరుపతికి వస్తున్నప్పుడు గుంటకల్లు మీదుగా వచ్చేను. గుంటకల్లులో రేణిగుంటకువెళ్లే ట్రయిన్ తప్పిపోయింది. (ఎక్స్‌ప్రెస్.) నేను మళ్లీ రేణిగుంటకుపోయే ట్రయిన్ ఎప్పుడుందని రైల్వే ఉద్యోగిని (అసిస్టెంట్ స్టేషన్ మాస్టరు) అడిగేను. ఆయన మధ్యాహ్నము 12 గంటలకి లోకల్ ట్రయిను ఉందని, అది ఎన్ని గంటలకి రేణిగుంట వెళ్లుతుందని అడిగితే, సాయంత్రము 7 గంటలు అవుతుందని చెప్పేరు. కాని, నేను రేణిగుంట చేరేసరికి రాత్రి 1 గంట అయింది. ట్రయిన్ లేటయిందనుకొనేరు. అది చేరేటైము 1 గంట అని తరువాత తెలుసుకున్నాను. నేను ఈమార్గంలో ఎప్పుడూప్రయాణము చేయలేదు. అందుచే ఆయన చెప్పినది నమ్మితీరాలికదా. నేను రేణిగుంట 7 గంటలకు చేరుతానుకదా, వెంటనే ఒంటరిగానయినా, తిరుపతికి బస్‌లో వెళ్ళవచ్చునని ఎవరిని స్టేషన్‌కి (రేణిగుంటకి) రమ్మనమని వైర్ ఇవ్వనవసరము లేదనుకొన్నాను. నేను చీకటిపడేసరికి రేణిగుంటకి వెళ్లుతానుకదా అని ఏ బోగిలో ఎక్కితే నేమని దూరప్రయాణముచేసేవారు ఎవ్వరూలేని బోగిలో ఎక్కేను. ముందు బోగినిండా జనమున్నారు కదా అని ఎక్కేను. అది లోకల్ ట్రయిన్ కనుక అందరూ ప్రక్క ప్రక్క స్టేషన్స్‌లోనే దిగిపోయేవారు. నాకు రైల్లో ప్రయాణముచేసే పాటక జనమే రేణిగుంటపోయేసరికి 1 గంట అవుతుందని చెప్పేరు. నాకు గుండెల్లో రాయిపడింది. ఎప్పుడూ ఒంటరిగా ప్రయాణము చేయుట అలవాటయిన వారు అంత భయపడరేమో. ఒక మహాశయుడు ఈ అమ్మాయి ఎవరో ఒక్కర్తే ఉందనుకున్నాడో ఏమో! ఎక్కడనుండోవచ్చి నేను కూర్చున్న పెట్టెలోనే తలుపువద్ద షర్టు తీసేసి, బనీనుతో నిలబడి పోజులు కొట్టమొదలుపెట్టేడు. పాపం అలాగ రాత్రి పదివరకూ ఉన్నాడు. దేవుడిదయవల్ల రాత్రి తొమ్మిదిన్నరకు నాకు తెలిసినవాళ్లు అనుకోకుండా ఒక స్టేషన్‌లో ఎక్కేరు. పైకి ధైర్యంగావున్నా, లోపల ఈ మహాశయుడు ఏం చేస్తాడోనని భయపడ్డాను. ఆ పెట్టెలోని ప్రయాణీకులందరూ దిగిపోతే ఆ మహాశయుడు, నేనే మిగులుతాముకదా, అప్పుడు ఏంచేస్తాడోనని అనేకవిధాల పిచ్చిగా ఆలోచించేను. నాకు తెలిసినవాళ్లు ఎక్కేక ఇంక లాభం లేదనుకుని వెళ్ళిపోయాడు. ఈ రకమయిన పురుషులని చూస్తే, ఇదేమిప్రపంచ మనిపిస్తుంది. లేకపోతే అతను ముందు ఎక్కడో కూర్చొని, ఈ అమ్మాయి ఒంటరిగావుందని పాపం వచ్చేడు. అందరు పురుషులు ఈవిధంగా ప్రవర్తిస్తారనికాదు. కొంతమంది చాలా మర్యాదగా ప్రవర్తిస్తారు. అవసరమయినప్పుడు సహాయపడతారు. స్త్రీ ఒంటరిగా ప్రయాణముచేస్తే ఈ మగవారిదృష్టిలో వారు చాలా లోకువవుతారు. అదే కూడా ఏ పురుషుడయినా ఉంటే, ఆవిధంగా ప్రవర్తించరు. ★



ఇంటిలో నర్సింగ్

'ఇంటిలో నర్సింగ్' అన్న వ్యాసం బాగానే ఉన్నది. కాని అన్ని కుటుంబములలోను వసతులు ఉండవు. ముఖ్యంగా జబ్బులు ఎక్కువగా వచ్చేది పేదజనానికే! వారికి సరియైన ఇండ్లు ఉండవు. ఏవో తాటాకు పూరిగుడిసెలలో తల దాచుకొనే బీద ప్రజానీకానికి, రోగికొరకు ప్రత్యేకమైనగది ఏర్పరచాలంటే ఎలా వీలవుతుంది. ఇక పోతే! రోగికి కావలసిన ఏర్పాట్లుచేయడం గూడా ఇటువంటివారికి ఎంతోకష్టము. 'రోగికి ఉపచర్యచేసేవారు విద్యావంతులై, వివేకవంతులై' వుండడం మంచిదని రచయిత్రిగారు చెప్పారు. కాని ఇటువంటి బీదకుటుంబాలలో విద్యావంతులు వుండడం చాలాఅరుదు. ఇది ఏమైనా స్థితి పరులకేగాని, బీదవారికిమాత్రం వర్తించదని రచయిత్రిగారితో మనవిచేస్తున్నాను.

సిద్ది నర్సమ్మ (తేర్యాల)

* * *

వ్యాసం చాలా బాగున్నది. కాని, వారి స్నేహితురాలికి రోగము నయమయిందో లేదో వ్రాయలేదు.

కె. రత్నకుమారి (కాకినాడ)

* * *

ఇటువంటి వ్యాసాలు ఇకముందు కూడా ఆంధ్ర సచిత్ర వారపత్రికలో అందజేయుదురని ఆశించుచున్నాను.

కుమారి శారద (పులికల్లు)

* * *

రోగికి కావలసినవి విశ్రాంతి, ప్రశాంతత. బలహీనంగావున్న రోగి దగ్గర నెమ్మదిగా మాట్లాడటం, ఎంతో మంచిది. ఇటువంటి వారికి ఆందోళన, భయం స్ఫురించే విషయాలను వినిపించకుండా వుండాలి.

కె. సత్య (నూజివీడు)

చదువుకున్నవారికి ఈ విషయాలు ఏదోవిధంగా తెలుస్తాయి. పెద్ద చదువులు చదవనివారికి కూడా అర్థమయేటట్లుగా చాలా విపులంగా వివరించారు. నర్సింగ్ ప్రతిస్త్రీ నేర్చుకోవలసినవాటిలో ముఖ్యమైనది.

అ వి రమణి (న్యూఢిల్లీ)

* * *

వ్యాసంలో చాలా లోపాలు కనుపించినవి 'జబ్బుగాఉన్న స్నేహితురాల్ని, చుట్టూ జనం ఉండుట వలన చూడలేకపోయినాను' అని రచయిత్రి వ్రాశారు. కాని, స్నేహితురాలియెడ నిజంగా ప్రేమగలవారైతే ఎటువంటి పరిస్థితుల్లో కూడా చూడకుండా రారు. ఇటువంటి వ్యాసం వ్రాసేబదులు, ఆవిడ స్నేహితురాలిచుట్టూవున్న జనానికి కొన్ని సలహాలిచ్చి, వారిని పంపివేసి రోగికి కొంత ప్రశాంతత చేకూర్చినట్లయితే చాలా బాగుండేది. మరొక్క విషయం. ఆర్థిక స్తోమతు లేనప్పుడు నర్సింగ్ హోమ్ ఇంటిలో తయారుచేసుకొనవలెనని చెప్పారు. వారు సూచించినవిధంగా మన భారతదేశంలో సగానికి సగం మందికి కూడా వీలుండదు. చాలామంది చిన్న చిన్న ఇండ్లలో ప్రత్యేకమైనగదులు లేకుండా ఉంటున్నారు. అలాటివారికి ఎలా సాధ్యమవుతుంది. మరొక్క విషయం. రోగికి పరిచర్య చేసేవారు వివేకవంతులూ, విద్యావంతులూ అయిఉండాలి అని వ్రాశారు. కాని చదువురాకపోయినా జాగ్రత్తగా పరిచర్యలు చేసేవాళ్లను చూస్తున్నాం.

అందుకూరి బుల్లి పున్నమ్మ (నిడుబ్రోలు)

* * *

వ్యాసం చదివాను బాగుంది. ఇంటిలో నర్సింగ్‌గది ఏర్పాటుచేసుకుంటే బాగుంటుందని వ్రాస్తూ, గదిలోను, గది పరిసరప్రాంతాలలోను తీసుకొనవలసిన జాగ్రత్తలను చక్కగా వివరించారు. కాని, ఆమె వ్యాసం ఆరంభంలో తన మిత్రురాలి ఇంటికి వెళ్ళినట్లు, ఆమెను చూడనలవికానిజనం ఆమె గదిలో క్రిక్కిరిసి (రొదచేస్తూ) వున్నకారణంగా ఆమెను చూడకుండానే తిరిగివచ్చినట్లు చెప్పారు. ఇదిమాత్రం నమ్మతగ్గదిగాలేదు

యల్. కె. రత్నమాల (రాజోలు)

* * *

"ఇంటిలో నర్సింగ్" వ్యాసం బి ప్రేమలీలగారు చాలా బాగా వ్రాశారు.

కుమారి మైలవరపు సత్యవతి (రాజమండ్రి)

* * *

ఒక మందివ్వబోయి ఇంకొక మందిచ్చువారు ఎంతమందో?

మాచవరం శ్రీ లక్ష్మిదేవి (పాదిరి)

* * *

రోగి పరిసరప్రాంతాల్లో ఉండవలసినతీరు బాగా వివరించారు

పమ్మి వెంకటలక్ష్మి (మొయ్యేరు)

* * *

బి. ప్రేమలీలగారు వ్రాసిన 'ఇంటిలో నర్సింగ్' వ్యాసము చాలా ఉపయోగకరమైనదిగా ఉన్నది.

పి అనసూయాదేవి (బిలాస్‌పూర్)

* * *

వ్యాసం చాలా బాగా వ్రాసినారు ఇటువంటి వ్యాసాలు ప్రతివాళ్లకీ ఉపయోగకరమే.

యమ్ ప్రభావతి (రాజమండ్రి)

* * *

పి ప్రేమలీలగారు రాసినది నిజమైన మాటనే కాని, అటువంటి పద్ధతులు చేయువారు మనఇండ్లలో ఎక్కడో కనుపించరు ఒక వేళ మనలాటి చదువుకున్నవారము రోగికి అట్లు చేయకూడదని చెప్పినచో, ఇక వాళ్ళు అంటారుగదా, అబ్బో ఇవి అన్నీ మాకాలలో లేవమ్మా, మీ అత్తవారింటికి పోయిన తరువాత, ఈ పద్ధతులలో నడవండి అని. కొన్ని సందర్భాలలో భార్య, భర్త అరడజను పిల్లలతో ఒకే ఒకగదిలో ఉంటారు వారు ఏం చేయగలరు చెప్పండి? కనుక ఇవి అన్ని క్రమమైన పద్ధతులలో నడవాలంటే డబ్బుగలవారికే సాధ్యం.

బి సురక్షితాంబ (సికింద్రాబాదు)

* * *

మొన్నొక పర్యాయము మా బంధువుల కెవరికో జబ్బు చేసిందని కబురు వచ్చింది. సరేనని నేనూ మా అమ్మా చూచిరావటానికని బయలుదేరాము. రోగిని ఒక చీకటికొట్లో బంధించినట్లు ఉంచారు. అది చాలక, రోగి చుట్టూ వాటి పదిమందిదాక అమ్మలక్కలు మూగి, వాళ్ళకు కల్గిన రోగాలు వాటి వారణోపాయములనుగూర్చి చర్చిస్తున్నారు. అది పల్లెటూరులెండి. మీరందరు బయటికివెళ్ళి మాట్లాడండి అని చెప్పుటకు భయంవేసి అంటే ఏమంటారో అని కిక్కురుమనకుండ ఊరుకొన్నాను.

ఎస్. ప్రమీల (కూచిపూడి)

* * *

స్త్రీలూ—గ్రంథాలయాలూ

ఈరోజుల్లో ఇంచుమించు ప్రతిస్త్రీ చదువుకుంటూంది. అందుచేత భాషాజ్ఞానాన్ని వృద్ధిపర్చే

గ్రంథపఠనం కూడ చాలామంది ఆసక్తి చూపుతున్నారు తెలుగు, ఇంగ్లీషు హిందీ ఇంకా అనేక భాషలలో ఉత్తమ సాహిత్యానికి ప్రతినిధులైన పుస్తకాలు అనేకం ఉన్నాయి అయితే ఇవి అందరికీ అందుబాటులోలేవు. ఆసక్తి, డబ్బుఉండి, పట్టణాల్లో నివసించే స్త్రీలు స్వంత లైబ్రరీలనే ఏర్పరచుకుంటున్నారు కాని, బస్తీల్లోను చిన్న ఊళ్లలోను ఉండే మధ్యతరగతి స్త్రీలకు గ్రంథాలను చదివే అవకాశాలు తక్కువగా ఉన్నాయి.

స్త్రీలకు ప్రత్యేకంగా లైబ్రరీ, స్త్రీ లైబ్రేరియన్ ఉండటం వాంఛనీయం. స్త్రీలువెళ్ళి స్వేచ్ఛగా చదువుకోవడానికి, పుస్తకాలు ఎంచుకొని ఇంటికి తెచ్చుకొని చదవడానికి అవకాశముంటుంది. కాని ప్రత్యేక గ్రంథాలయాలు చాలచోట్ల లేవనే చెప్పాలి. కొన్ని ఊళ్లలో మహిళా సమాజాలే లైబ్రరీలను నడుపుతున్నాయి ఈ పద్ధతి అమలులోకి వచ్చినా బాగుంటుంది.

గ్రంథాలయాల ప్రాముఖ్యంను గుర్తించిన ప్రభుత్వం అన్ని ఊళ్లలోనూ నెలకొల్పుతూంది వీటి నిర్వాహకులకు శిక్షణ కూడ యేర్పాటు చేయబడింది. ఇది స్త్రీలకు అనువైన ఉద్యోగమే.

ప్రత్యేక గ్రంథాలయాలులేనిచోట్ల వారంలో కొన్నిరోజులు స్త్రీలకు కేటాయించాలి. ఆసక్తి ఉన్న స్త్రీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారు

స్త్రీల పఠనాసక్తిని ప్రోత్సహించడానికి గ్రంథాలయాల్లో వారికి తగిన ఏర్పాట్లు చేయడం ఎంతైనా అవసరం

వాణి (అనకాపల్లి)

* * *

పిల్లల మనస్సులు

పిల్లలముందు, ఇతర పిల్లలను గురించి వారి కంటె, అందంగా ఉన్నారనో, తెలివైనవారనో అస్తమానం అంటూఉంటే, వారికి "ఇన్‌ఫీరియారిటి కాంప్లెక్సు" తప్పక వస్తుంది ఇది సామాన్యంగా అన్ని కుటుంబాల్లో జరుగుచున్న విషయమే. పిల్లలమీద ప్రేమను, మోతాదులో వాడితే ప్రయోజకులు కావచ్చును. ఈ మోతాదు ఎంత అనేది వారి వారి స్వభావాన్నిబట్టి, సమయ, సందర్భాలనుబట్టి నిర్ణయించుకోవలసిన విషయం

చిన్న వయసులో వారి సున్నితమయిన మనసుల్లో నాటిన విషయం పెద్ద అయ్యాక వ్రేళ్లు పారి మనసంతా ఆక్రమించుకుంటుంది. కనుక చిన్న బిడ్డలవద్ద చాలా జాగ్రత్తగా మెలగాలి

ఎస్ చంద్రమతి (హైదరాబాదు)

* * *

మీ వయస్సు ఎంత?

ఇప్పుడు చాలామందికి తమ వయస్సు తగ్గించి చెప్పుట ఫ్యాషనుగా నున్నది.

కుమారి పి వి సుజాత, పి. వి లక్ష్మి (బదేర్వి)

* * *

అత్తలూ-కోడళ్లూ

11—5—62 పత్రికలో యం. సుభద్రమ్మ గారు అత్తకోడళ్ళ గురించి వ్రాశారు. అది నాకేమీ నచ్చలేదు. ఎందువలన అనగా, నూతన ప్రపంచములో ప్రతిఇంట అత్తకోడళ్ళ తగవులు చూచుటకు, వినుటకు కూడ విసుగుగా వున్నది.

కుమారి కొల్లా రత్నమాల (అనకాపల్లి)

వంటలు


టొమాటో చట్నీ

కావలసిన వస్తువులు

టొమాటో పళ్లు	—	4	పెద్దవి
నూనె	—	1	చెంచా
మిరపకాయలు	—	4	
ఆవాలు	—	½	చెంచా
నీరు ఉల్లిపాయ	—	1	
మినపప్పు	—	½	చెంచా
ఉప్పు	—	1½	చెంచా
కొత్తిమెర	—	కొస్త	

టొమాటో పళ్లను శుభ్రంగా కడిగి నాలుగేసి ముక్కలుగా కోసుకోవాలి. అల్యూమినియం గిన్నెలో నూనె వేసి కుంపటి మీద పెట్టాలి. నూనె కాగాక ఆవాలు, మినప పప్పు వేసి, ఆ తరువాత ఉల్లిపాయ ముక్కలు మిరపకాయ ముక్కలు చిట్టచివర టొమాటో ముక్కలు వేసి వేగనివ్వాలి. ముక్కలు బాగా ఉడికాక కొత్తిమెరవేసి క్రిందకు దించుకోవాలి.

★



టూరింగ్ టాకీసు

కృష్ణానంద్

మన దేశంలో 3556 పర్మినెంట్ సినిమాహాళ్లు ఉన్నాయని అంచనా. దేశవిస్తీర్ణం, జనాభాదృష్ట్యా ఇది చాలా తక్కువ సంఖ్యనే చెప్పాలి. కనుకనే పల్లెలలో రోడ్ల ప్రక్కన ఈనాడు కూడా మనకు టూరింగ్ టాకీసులు కనిపిస్తున్నాయి. దేశం మొత్తంమీద ఇలాంటివి 1200 వరకూ ఉన్నాయని లెక్కవేశారు. పర్మినెంట్ హాళ్లయితేనేమి, టూరింగ్ హాళ్లయితేనేమి మద్రాసు రాష్ట్రంలో ఉన్నన్ని మరే రాష్ట్రంలోనూ లేవు. ఆంధ్రప్రదేశ్ లో 560 పర్మినెంట్ హాళ్లు, 127 టూరింగ్ టాకీసులూ ఉన్నాయి.

'టెంటు' సినిమాలని మామూలు భాషలోను డేరాబయస్కోపులని జానపదంలోను, సంచార చలన చిత్ర ప్రదర్శనశాలలనే అర్థం యిచ్చేటట్టు తెలుగు వ్యవహారంలోను ఇలా చాలా వున్నాయి టూరింగు టాకీసుకి పర్యాయ పదాలు! నిజానికి యివే అసలైన సిసలైన సినిమాలు. సినిమా చూస్తున్న 'థ్రిల్' అంతా యిందులోనే వుంది. వెనుకటికో సినిమా 'చిన్నది' "వాడావాడా, గోడా గోడా, నాపేరేనోయ్! నేను సినిమాస్టారు ఫోజ్ చిన్నవాడా" అన్నది అంటే దానిబొమ్మ యీ టూరింగు టాకీసుల్లో రంయ్‌మని ఆడేస్తోందని అర్థం. టూరింగు టాకీసు కెడంగా నాలుగు ఫర్లాంగుల్లో మరోడేరా వుండదు. 10 మైళ్లదాకా నిజం కాంక్రీటు సినిమాహాలూ వుండదు. పైగా దీనికి మంత్రిగారు శతదినోత్సవంగాని అదివరకు శంఖుస్థాపనగాని చేయనక్కరలేదు. ఓ డేరా టాకీసు గ్రామంలో వెలిసిందంటే దానిచుట్టూ కుంపటి మిఠాయి మొదలు కవాబ్ పుల్లల దుకాణాలదాకా టీషాపుల సహా ఓ తిరణాల మొలిచిందన్నమాటే! సర్కస్‌డేరామీద వుయ్యాలుంటాయి. సినిమా టెంటుకి ఆకాశంమీది అసలు తారలుకూడా అడపాతడపా తొంగి చూసేటందుకు కంతలుంటాయి. ఇక లోపల "వార్ క్వాలిటీ" ఫర్నిచర్ చాలావుంటుంది. తెల్లగావుందని భ్రమించడానికి సంసిద్ధమై వుంటే కాషాయిరంగులలో ఒకటి అరా చిన్న కంతలలో దానివెనుక బొంగురు గొంతుక లౌడ్ స్పీకర్‌లో నాలుగేళ్ల క్రితం విడుదలైన బొమ్మను ఆడేస్తారు. (రెండే ఆటలుండును ఆలసించిన ఆశాభంగం) మా ఊళ్లో కొద్ది వారేలే సినిమా కాదు; షోలు వుండును నేడే చూడండి; అంటారుకాని రెడ్డి, రాజు, దాసు, అప్పన్న అందరూ వచ్చేదాకా బొమ్మవేయ్యరు. ఈలోగా ఫార్సులు తేటెప్పు కామెడి రికార్డులు వేస్తూ వుంటారు 'తొలిఆట టంచనుగా ప్రారంభం' అన్న బోర్డు (చదవడం అదిరాసిన వాళ్లకేతప్ప మరి కొంచెంమందికి మాత్రమే తెల్సును గనుక) రైలులో పొగత్రాగరాదు అన్నంత ఖచ్చితంగా అమలు జరుగుతుంది

'రుక్మిణీకళ్యాణం' బొమ్మ వేస్తున్నడూ అస్తి, అసలు స్వర్గలోకి సినిమా దిగవడిందని అందరికీ యించుమించు తెలుసుగనుక, తాపీగా తమాషా చిత్తగించాలని (నోటిచుట్టూ చెవినిచుట్టుతోసహా) ఆసామీలు వస్తారుగనుక,—బుక్కింగు తెరచిచాలా చాలాసేపు వుంచబడును. అంతేనా "ఛా'నాయుడు గారూ . బయటినుంచేం చూస్తావయ్యా?. . వుత్తగుడారం . లోనకెళ్లిచూడు మూర్ఛపడి పోతావంతే"నని, "అల్లదేటి? మీసారుగు ఈర్నాయుడు, సుబ్బారాజు బల్లలుకొనేసినారు నువ్వ 'ఛేరు' (కుర్చీ . చేతులుండవు నల్లులుండును కాళ్లు నాలుగూవున్నా ఒకటి లేక రెండు మాత్రమే గ్యారంటీగా నిలుస్తాయి) కొనేయ్" మనే" ఉసిదారులుంటారు అదే పబ్లిసిటీ . ఫలానాతార (లావుగా వున్నా (వఖ్యాతికెక్కినా... మొన్నవిదేశాలు టూరుచేసినా లాభంలేదు) ఎంతగొప్పదైనా పైమాదిరి పబ్లిసిటితప్ప తార పేరు గిరాకీచెల్లదు థియేటరుకి పెద్దగోడ వుండటం అసలు టెంపరరీ లైసెంసుకే చెల్లదు గనుక టెంటులో కుర్చీలు బల్లలువేసినా, నల్లులను కేవలం టిక్కెట్ లేకుండా సినిమా చూడమని (రెండుపరిణామాల తాగాలబొమ్మలకు) పెత్తురు వుండదు అనడమే అవుతుంది గనుక, అధికభాగం "నేలే" వుంటుంది వీటిలో. పొగతాగవచ్చును. (తాగరాదనే బోర్డు చదువరాదు గనుక) మీపక్కవాడు గూబగుయ్యి మనిపించకపోతే అక్కడే తుపుక్కున ఉమ్మివేయవచ్చును యింకా షోకుగా కలరు సోడాలు సినిమావేస్తున్నప్పుడు కూడా అమ్మబడును గనుక తాగొచ్చును. గాలి రాదు ఫ్యానులేదు అనుకోవల్సిన అవసరమేరాదు. ఎందుకంటే టెంటు కంతలలోనించి నక్షత్రాలు కూడా సినీతారలను తొంగితొంగిచూస్తూ మధ్య మధ్య పిల్లగాలిగావీచి పెనుగాలిగా బెదరిస్తాయి కూడాను 'కుక్కలు రారాదు' అనేబోర్డు వుండదు. గనుక వున్నాఅవి చదువవుగనుక అథవా చదివినా వాటికి టిక్కెట్‌లు అమ్మరుగనుక అవీ అటూ యిటూ తిరిగి సినిమా బాగుందా? అని భోగట్టా చేసేస్తూ వుంటాయి ఇదియిలా వుండగా అవతల బెంచీల క్లాసులో ఓ వారబల్లమీద కాళ్లుతన్ని పెట్టేడుకాబోల్లు ఆసామీ దాని నడ్డివిరుగుతుంది. అవతల హీరో మొహంమీద మరకలు (ఫిలింఅరిగిపోయి కొన్ని, తెర చిరిగిపోయి మరికొన్ని) రావడం హీరోయిను ఏడుస్తూవుండగా ఆ బ్యాక్ గ్రౌండు మ్యూజిక్‌కి బోలెడు మెచ్చి కుమక రాజ (కుక్కే మేరే దురుద్దేశంలేదు) కుయ్యోమని వంత పాడటం యివన్నీ మొదలవుతాయి. ఈలోగా తొలియింటర్‌వెల్ వస్తుంది జనం "సేమ్రద్ధా రమణ గోవిందో" మంటారు.

'అంతా పొగాకు సీరాములుకొట్టులో కొనండి పైడుగాని, మా రాబోవుచిత్రం "స్త్రీసాహసం" గాని ఎవరూ చూడరు అసలు అంతవరకూ జరిగిన కథ చెప్పుకుంటూనో ఆసాయంకాలం ఊళ్లో జరిగిన విశేషాలను చెప్పుకుంటూనో చుట్టలుగుప్‌గుప్ మనిపించుతూ మళ్లీ బొమ్మ పడే వరకూ గడిపే



టూరింగ్ టాకీస్.

ఫోటో. శ్రీ కొట్రగడ్డ నరసయ్యగారి సౌజన్యంతో.

స్తారు ఒకే ప్రొజెక్టరు కొన్నిచోట్ల 5, 6 రీళ్ల ఫీడ్ చేయొచ్చునుగాని కొన్నిసార్లు రెండురీళ్ల యింటర్‌వెల్‌లు కూడా సంభవమే అప్పుడా రాతిరి శివరాతిరే! ఈలోగా అవతలరెండో ఆటకి పబ్లిసిటీ, బుక్కింగు అయిపోతూ వుంటుంది ఆటలు మొదలైనవేళతే గ్యారంటీ (షరా. సినిమా బాగులేకపోయినా కనిపించకపోయినా వినిపించకపోయినా డబ్బు వాపస్ యివ్వబడదు) ఎప్పుడవుతుందో ఆ ప్రొజెక్టర్‌కీ ఆపరేటర్‌లకీ తెలియాలి సాధార్నంగా పెర్మనెంటు టూరింగు టాకీసులైతే కాస్త పాకగానో పకడ్బందీ డేరాగానో వుంటుంది

ప్రదర్శనశాలలో ప్రతిధ్వని వస్తుందనే, బాధగాని రోడ్డుమీది కారుహెడ్‌లైట్లు తెర మీద పడతాయనిగాని భయమక్కర్లేదు. కార్లు పగలు కూడా ఈ సినిమా హాలుకి రావు ఇక శబ్దమా? అది ఆకాశంలోకి వెళ్లితిరిగిరాదు లైసెన్సు పరిమితి తీరిపోయేదాకా ఒకే ఊళ్లోవుండి ఆనక జెండాపీకి మరోచోట డేరా పాతేథియేటర్లు వున్నాయి కాస్త పెర్మనెంటుగా కట్టుకుని లైసెన్సుల లను మధ్యలో కొంతకాలమాగి సంపాదించి "సీజనల్‌గా సినిమాలాడే టూరింగు టాకీసులూ వున్నాయి ఏది ఏమైనా ఏజాతి టూరింగు టాకీసైనా సరే దుర్భరంగానే వుంటాయి కేవలం ఎంజాయ్ చేయడం అనేది బాగాతెలిస్తేనేతప్ప అసాధ్యం చుట్టకాల్చడం మధ్యమధ్య ఈలవేయడం సోడాలు తాగడం, "ఒరిత్తగ్గహె"మని హీరో బొమ్మ (ప్రఖ్యాత నటుడని తెలియక!) కేకవేయడం యివన్నీ తెలిసిన అమాయకులే యీ సినిమాలను అతుకులనీ, నాలుగు 'విశ్రాంతులని' 'పాతవని' బాధ పడక చూడగలరు ఆంధ్రదేశంలో చాలా టూరింగు టాకీసులున్నాయి ఇవి 150 పై చిలుకని (ఉన్నవి ఊడినవి కలుపుకొని) అనుకోవచ్చును సాధార్నంగా టార్పాలిన్ వాడే థియేటర్‌లు ఎక్కువే అయినా, వీటిలో రేకులతో నిర్మించినవీ, తాటాకులతో కట్టినవీకూడా వుంటాయి దక్షిణాదిన మద్రాసు రాష్ట్రంలలో కొబ్బరాకులతో పూర్తిగా నగరంలోని థియేటర్లంత ప్లాన్లు, ప్రభా, డాబూ వుట్టిపడేలా యీ టూరింగు సినిమా టాకీసులు కడుతారుగాని ఆంధ్రదేశంలో యింత శ్రద్ధ ఓపికాలేదు. సినిమాలంటేనే జనం వింతగా విపరీతంగా వస్తారు (ఈమధ్య దగ్గరి పట్నాలలో, నగరాలలో వున్న కొత్త సినిమాలకి ఎగబడటం అలవాటై టూరింగులకంతగా రద్దీ లేదని వినికిడి) రెండోది పోటీగా మరోసినిమా వేసే థియేటరు 10 మైళ్ళ దూరంలో లేదా అంటే (వుండకూడదు కూడాను) యిక ఏ సదుపాయం అక్కరలేదు ఎలాగో అలాగ బొమ్మలు తెరమీద ఆడుతూ, వెనకాతల మాటలు పాటలు రావడంచాలు టూరింగు టాకీసులకి అరిగిపోయిన ఫిలిములే యిస్తారని, కొత్తబొమ్మలనిస్తే మంచి సదుపాయాలతో బాగావేస్తామని అనుకోడం కద్దుగాని, కొత్తబొమ్మను టూరింగు టాకీసు ప్రొజెక్టర్ ఒకసారి ఆడిపేదానికి కోతి ఒక్కర్నా, మధ్యమధ్య సౌండు ట్రాక్‌మీద అపస్వరాల్ని, పడతాయన్నది తథ్యం మొత్తంమీద టూరింగు టాకీసు అనుభూతి అనుభవం రెండుకూడా మరవ లేనివే టూరింగు టాకీసులను మరికొంచెం బాగు చేసి మరికొంచెం యిటీవలి చిత్రాలను వేస్తే మార్కెట్ లేదు అనే సినీకారులకు కొంత వ్యధ తీరుతుందేమో.... ★

డాక్టర్ రాజు

బొమ్మల కథ

దేవిక

27



విడీవిడని చిక్కులు



జరిగిన కథ

ఐదు వాటాల లోగిలియిల్లుగలావిడ సరసమ్మగారు మనుమడు సూర్యానికి తల్లీ తండ్రీ తానే అయి పెంచింది. శంకరం గారు హెడ్గుమాస్టరుగావున్న కంపెనీలో చేరిన సూర్యానికి ఆయనంటే గురి. ఆ ఐదు వాటాల లోగిలిలో రకరకాల కుటుంబాలున్నాయి. అందులో సాంబశివంలలితాంబా వాళ్ళ రాజ్యలక్ష్మికి సరసమ్మగారంటే చనువూ, భక్తీ. ఆపిల్లకి సూర్యం బావంటే సిగ్గు. నిర్మలంటే స్నేహం. సాంబశివం గారికి గతం గాయం. సూర్యానికి నిర్మలంటే సానుభూతి. అదివరకు తెలియని మేనమామ జయరావు రాకా, పరిచయం సూర్యానికి గతమంటే భయాందోళనలను కలిగిస్తుంది. నిర్మలకి ట్యుటోరియల్ కాలేజీలో అవమానం జరుగుతుంది. లలితాంబ రాజ్యలక్ష్మిని కొడుతుంది. సాంబశివంగారు బాధపడతాడు.

18

అన్నివాటాలవాళ్ళూ, వెచ్చగా పడుకున్నారు. సుభద్రమ్మ వెంకటరత్నం దంపతులుకూడా చాల పొత్తుగా అలికిడీ రాకండా పడుకున్నారు. నిత్యమూ ఆయింటినించి అర్ధరాత్రిదాకా అరుపులు విన వచ్చేవి. పిల్లలంతా గుడ్డపేలికల్లా పెన వేసుకుని పడుక్కున్నారు.

నిరంజనంగారింట్లోనించి వస్తున్న గాజుల సవ్వడి కిలకిలలు వినడానికి బయట రాలుతున్న తుంపరలు తప్ప యెవరూ లేరు. ఉండీ వుడిగీ విరం

—43 వ పేజీ చూడండి


ఏం యువరాజుగారు షికారుకా? ఒరేయ్ బాలూ!.. ఇలారమ్మంటే సంస్కృతం నేర్చుకోనుంటున్నా ను...నేర్చుకుంటున్నావా?
సంస్కృతమా నేర్చుకుంటేను నాన్నగారూ! చాలా కష్టంగా ఉంది
కష్టం ఏమిట్రా నాన్సెన్స్...మన పక్కింట్లో ముసలాయన్ని చూడు, అరవైయ్యావ ఏడు కూడ చూడు ఎంత శ్రద్ధగా నేర్చు కుంటున్నారో...
ఐతే నేను కూడా అప్పుడే నేర్చుకుంటాను లెండి..

హాయవాతా



జరిగిన కథ

జాబిల్లి చిన్నారిభార్య నోకోమిస్ ముద్దులకూతురు వెనోనా. వెనోనా తల్లి మాటలు పెడచెవినిపెట్టి అరణ్యంలోకి వెడుతుంది. అక్కడ పడమటిగాలి అనే తుంటరివాడు మాయదారి కబుర్లుచెప్పి, వింతలూ వినోదాలు చూపి, ఆమె మనస్సు హరిస్తాడు. వెనోనా గర్భవతి అవుతుంది. పడమటిగాలి ఆమెను వంచించి మటుమాయమవుతాడు. వెనోనా వాడికోసం వెతికి వేసారి, బెంగతో చిక్కి శల్యమవుతుంది. కొంతకాలానికి వెనోనా హాయవాతాను కని దిగులుతో మరణిస్తుంది. నోకోమిస్ మనమణ్ణి చేరదీస్తుంది. హాయవాతాకు ఐదేళ్లు వచ్చాక ఒకరోజు సాయంత్రం వాడికెక్కడ నుంచో ఒకపాట వినిపిస్తుంది. నోకోమిస్ వాణ్ణి ఎత్తుకుని ఆపాట వినవచ్చిన అవైపు తీసుకుని వెడుతుంది. నిజానికది పాటకాదు. పరుగుడు చెట్లనుంచి దూసుకువస్తున్న సముద్రపుహోరు మాత్రమే. అప్పటికే చీకటిపడుతుంది. హాయవాతా సరుగుడు చెట్లలో ఆడుకుంటూ ఉంటాడు. ఇంతలో ఎక్కడనుంచి వచ్చిందో ఒక పెద్దపులివచ్చి, నోకోమిస్ మీద కురుకుతుంది. నోకోమిస్ ఎలాగో తప్పించుకుని బయటపడుతుంది. కాని హాయవాత జాడతెలియక దుఃఖిస్తుంది. కొన్నాళ్లకు ఒక భూతవైద్యుడు హాయవాతా సురక్షితంగా ఉన్నాడనీ, ఒక బ్రహ్మరాక్షసి అతణ్ణి పెంచుతోందనీ నోకోమిస్‌కు చెబుతాడు. నోకోమిస్ మనుమణ్ణి తెచ్చుకోవడానికి బ్రహ్మరాక్షసిఉన్న కొండగుహకు వెడుతుంది. అక్కడ ఉయ్యాలలో నిద్రపోతున్న హాయవాతాను ఎత్తుకుని తీసుకువస్తుండగా నోకోమిస్‌ను ఒక దీపం అడ్డగిస్తుంది.

ఆ అరుపు విని నోకోమిస్ చాలా భయపడింది. అంతలోనే హఠాత్తుగా బ్రహ్మరాక్షసి గుహలో అడుగు పెడితే! హాయవాతా గతి ఏం కావాలి? ఆ పైన తనగతి ఏం కావాలి? అయినా నోకోమిస్ గుండె నిబ్బరంతో నెమ్మదిగా సమాధానం చెప్పింది.

'నువ్వెందుకలాగ అరుస్తావు! పసివాడు హడిలిపోడూ! నా మాట విని నన్ను వెళ్లనీ! ఈ సాయంచేస్తే నిన్నెప్పుడు మరిచిపోనులే!'

దీపం ఆ ప్రార్థనవిని బాగా తగ్గిపోయింది. మళ్లీ యథాప్రకారంగా అయిపోయి—


'ఇదిగో! నోకోమిస్! ఏది ఏమయినా సరే, నువ్వా పిల్లవాణ్ణి ఇక్కడినించి తీసుకు వెళ్లడానికి వీలు లేదు! తెలిసిందా? వాణ్ణి మళ్లీ ఉయ్యాలలో పడుకోబెట్టి వెళ్లిపో!'

అయినా నోకోమిస్ అధైర్యపడలేదు. మళ్లీ బ్రతిమాలుకుంది:

'ఇదిగో చూడు! వీడు తల్లిలేని పిల్లవాడు! నాకోసం బాగా బెంగపెట్టుకుని చిక్కి శల్యమయిపోయాడు! దయతలిచి నన్ను పోనీ! నువ్వు చేసిన ఉపకారం ఈ జన్మలో ఎప్పుడు మరిచి పోనులే!'

నోకోమిస్ మరి మాట్లాడలేకపోయింది. ఆమె చెక్కిళ్లమీద వేడి

41–వ పేజీ చూడండి



మంత్రుల సత్యాగ్రహం

మొన్న ఆదివారం ఉదయం ముఖ్యమంత్రి నాన్నగారి నాయకత్వాన గృహ గవర్నరు తాతయ్య సమక్షంలో మా గృహమంత్రివర్గం పదవీప్రమాణం చేశారు. గత మంత్రివర్గంలో గృహ నిర్వహణ శాఖను నిర్వర్తించిన వదినను నాన్నగారు ఈ మంత్రివర్గంలో చేర్చుకోని కారణంగా గత మంత్రివర్గంలోని ఆర్థికశాఖామంత్రి అన్నయ్య ఈ మంత్రివర్గంలో చేర నిరాకరించాడు.

వి. బి. జి. శ్రీకూర్మం (కొవ్వూరు)

*　*　*

మ డి

మడియను రెండక్షరముల
కుడియించును బామ్మ యింటిమను
జుల నెల్లన్
బడివేళ్ళయిన దనినను
మడి కట్టదు, వంటకాదు; మడికిదె
జోహార్.

మడిబట్ట ముట్టరాదట
మడివేళల మైలబడినమగుడన్
మగుడన్
బుడ బుడ స్నానము చేయును
తడిబట్టలతోడ చలికి దడదడవడకున్.
మడికట్టుకొనుట కొంచెము
తడవైన దినాలయందు "తండ్రీ నేడా
బడికేగకున్న నే మగు?
మడిమహిమల జెపుదు" నంచు
మమ్ముల నిలుపున్.

మడితో వచ్చెడి పుణ్యము
గుడిలో దేమునిని నిలిపి కొలువగ
సమకూ-
డెడి పుణ్యముతో సరియట
మడి! నీ మహాత్మ్యమెన్న మాటలు
గలవే.

"మడివలన గలుగు శుభములు
మడి దేహారోగ్యమునకు మంచిది
కనుకే
మడికట్టుకొనుట" యని తన
మడి మహాత్మ్యముల బామ్మ మరి
మరి చెప్పన్.

'మడికట్టుకొంటివి గదా,
గుడెందుకు పోదువంచు' కొంటె
లడుగుచో
నుడువును "పుణ్యంబధికము
గడియించిన తనకు ముక్తి గలుగు"
నటంచున్.

మడిలో మునుగుచు తేలుచు
"మడిమడి" యని జపముచేయు
మా బామ్మకు, మా
బడిగంట మ్రోగుచున్నను,
కడకెవ్వరిపనులు గంగకలసిననొకటే.

(పి. యస్. రంగారావు)

*　*　*

మతిమరుపు మాధవయ్య

మతిమరుపు మాధవయ్యగారికి భార్య ఒక ఉత్తరంఇచ్చి, రైలు స్టేషనుకు వెళ్ళి పోస్టులో వేసి రమ్మంది. సరేనని మాధవయ్యగారు బయలుదేరి వెళ్లారు. తీరా స్టేషనుకు వచ్చాక ఉత్తరం సంగతి మర్చిపోనే మర్చిపోయారు! అటూ ఇటూ తిరిగి ఇంటిముఖంపట్టారు. నాలుగడుగులు వేశారో లేదో ఎవరో ఒక పెద్ద మనిషి వీపుతట్టి "ఉత్తరం పోస్టులో వేశారా?" అని అడిగాడు. మాధవయ్యగారు తెల్లబోయారు. అంతలో మళ్ళీ తేరుకుని గబగబా దగ్గరలో ఉన్న పోస్టుడబ్బా దగ్గరకు వెళ్లి ఉత్తరం వేశారు.

వెనక్కు తిరిగి నాలుగడుగులు వెళ్లారో లేదో ఎవరి పిలుపో విని ఆగిపోయారు. ఆ పెద్ద మనిషి దగ్గరగా వచ్చి ఉత్తరం "ఏం చేశారు?" అని అడిగాడు. ముక్కూ మొహం తెలియనివారికి 'నా ఉత్తరం సంగతి ఎలా తెలిసింది చెప్మా' అంటూ మాధవయ్యగారు ఈమారు నిజంగానే ఆశ్చర్యపోయారు. "ఉత్తరం పోస్టులో వేశాననుకోండి. ఇంతకూ మీకు దాని సంగతి ఎలా తెలిసింది?" అని ఉండబట్టలేక అతగాణ్ణి అడిగేశారు.

"అయితే మహాబాగు? మీ వీపునఉన్న చీటీ ఇహ నక్కరలేదు లెండి" అనిచిరునవ్వు ఒలకబోస్తూ ఆ పెద్దమనిషి చీటిని ఊడతీసి చూపించాడు. "ఉత్తరం పోస్టు చెయ్యమని

ఈయనకు జ్ఞాపకం చెయ్యండి" అని తాటికాయంత అక్షరాలు దానిలో కనిపించాయి.

నారాయణయ్య, (మద్రాసు)

*   *   *

కడసారి కోరిక

ప్రముఖ వ్యాపారస్థుడొకరు మరణశయ్యమీద ఉన్నాడు. భార్య ప్రక్కన కూర్చుని అతని కడసారి కోరికలు రాసుకుంటోంది.

"నా కారు పెద్దబ్బాయి సూర్యానికి ఇవ్వాలి."

"లక్ష్మీపతికి ఎందుకివ్వకూడదూ? వాడి వ్యాపారానికి బాగా ఉపయోగపడుతుందికూడాను."

"సరే వాడికే ఇవ్వు. నా వాటాలలో మూడోవంతు చంద్రానికి చెందాలి."

"కిష్టిగాడికి ఇస్తేనేం? చంద్రం నెల్లాళ్ళల్లో ఆ డబ్బంతా తగలేస్తాడు."

"అట్లా అయితే కిష్టిగాడికే ఇవ్వు. నాదగ్గరవున్న నగా నట్రా సుబ్బలక్ష్మికి అందజెయ్యాలి."

"దానికెందుకూ? దానికి నగలంటేనే గిట్టవు. సీతారత్నానికి ఇవ్వండి."

వ్యాపారస్తుడిహ సహించలేకపోయాడు. ఉన్న కాస్త ఓపిక కూడగట్టుకుని "ఇప్పుడు చావుకుసిద్ధంగా ఉన్నది నువ్వా నేనా?" అని అతడు పొలికేక పెట్టాడు.

సాంబశివరావు, (మద్రాసు)


*   *   *

గుర్నాధం గారు మొదటిసారిగా విమానం ఎక్కారు. పెద్ద ధ్వనిచేస్తూ విమానం ఇంజన్ తిరగటం మొదలు పెట్టగానే ఆయనకు చచ్చే భయం వేసింది. కళ్లు రెండూ గట్టిగా మూసుకుని, సీటుకు కరుచుకుపోయారు.

రెండు నిమిషాలయ్యాక కళ్లు తెరచి కిటికీలోంచి చూస్తూ "చూడండి భూమిమీద మనుష్యులెలా కనిపిస్తున్నారో! చీమలులా లేరూ" ఆశ్చర్యపోతూ ఆయన తన ప్రక్కన కూర్చున్న పెద్ద మనిషితో అన్నారు.

"అవి చీమలేనండీ! మనమింకా భూమిని విడిచి పెట్టలేదు!" ఆ పెద్దమనిషి నన్నగా నవ్వుతూ సమాధానం చెప్పాడు.

ఎస్. రాజారావు, (ఒంగోలు)





దైవజ్ఞపాతూరి శ్రీరామమూర్తి

1-6-1962 శుక్రవారము మొదలు
7-6-1962 గురువారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈవారం గ్రహస్థితి చాలా అనుకూలంగా ఉన్నది. మీరు ఏ కార్యం తలపెట్టినా పదిమంది యొక్క ఆదరణ, సహాయము లభిస్తవి. ప్రస్తుతం దేహ సౌఖ్యము, మనస్సుకు విశ్రాంతి లభిస్తవి. ఉత్తరదిక్కునుంచి శుభ సంతోషవార్తలు తెలుస్తవి. ధనాదాయం కూడా బాగుంటుంది. మీ మాట తొందరవల్ల జరుగుతూఉన్న పనులలో తాత్కాలికంగా ప్రతిబంధకం రావచ్చు. వాహనాలు, లేక గృహసంబంధమైన పనుల నిమిత్తం డబ్బును విశేషంగా వినియోగించవలసివస్తుంది. వారం రెండవభాగంలో తటస్థపడే క్రొత్త మనుష్యులను గురించి జాగ్రత్తగా ఉండండి. స్నేహితులవల్ల జరుగవలసిన పనులు వారాంతంలో పూర్తి కాగలవు. లెక్కలు మొదలయినవాటిలో పొరపాట్లు రాగల సూచన లున్నవి.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

ఈ సమయంలో మీ వృత్తి, వ్యాపారాలలో గౌరవం బాగుంటుంది. ప్రయాణాలు సుఖంగా జరిగి, సులభంగా పనులు పూర్తిచేసుకొనగలుగుతారు. అధికారులను కలుసుకునే సందర్భాలలో నిబ్బరము, జాగ్రత్త అవసరం. సంఘకార్యాలలో చుట్టుప్రక్కలవారి సహాయసంపదలు సమయానికి లభిస్తవి. కోర్టు కచేరీలలో ప్రతి పనిలోను అభ్యంతరాలు కనుపిస్తూ ఉండటంవల్ల చికాకు కలుగుతుంది. పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది. ఈవారంలో తెలిసేవార్తలు ఆశ్చర్యకరంగాను, ఆందోళనకరంగాను ఉంటవి. తలవనితలంపుగా మీ క్రింద పనిచేసే వారితో తగాదాలువచ్చి, వెంటనే సమసిపోతవి. వారాంతంలో మీ ఆరోగ్యం చెడుతుంది. ఆదాయం కన్నా, ఖర్చులు పెరగకుండా చూచుకొనటం అవసరం. 5, 6 తేదులలో శుభకార్యాలు, వృత్తిలో అనుకూలత.

* * *

గ్రహస్థితి

మేషంలో అంగారకుడు, వృషభంలో సూర్య, బుధులు, మిథునంలో శుక్రుడు, కర్కాటకంలో రాహువు, మకరంలో శని, కేతువులు, కుంభంలో గురువు, మేష, వృషభ, మిథున, కర్కాటకాలలో చంద్రుడు.

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఆలోచించేటప్పుడు సులభంగా తోచిన పనులు తీరా ఆరంభించేసరికి భారంగానూ, విసుగుదలగానూ తయారు అవుతవి. కుటుంబంలో ఒకరి అభిప్రాయం మరొకరికి నచ్చదు. ఆదాయాన్నిమించి ఖర్చులు పెరుగుతవికాని, శ్రమపడి ఎలాగో సమర్థించుకో గలుగుతారు. వ్యాపార, వ్యవహార విషయాలలో మీ పట్టుదలవల్ల ముందుకు పోగలుగుతారు. మొత్తంమీద శ్రమమాత్రం అధికంగా ఉంటుంది. బంధుమిత్రులకు వ్రాసే ఉత్తరాలలో మృదుత్వం చెడకుండా చూచుకొనండి. ధనవిషయంలో మీకు సహాయం చేయవలసినవారు మిమ్ములను ముందుకు నెట్టటానికీ, వెనుకకు రానటానికీ వీలుకాకుండా చేయగల సమయం. శుభవార్తలు తెలుస్తవి. 1, 2 తేదులలో వస్తునష్టం. వృత్తిలో ప్రశంసలు లభిస్తవి.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

శ్రమమాత్రం అధికంగా ఉంటుంది. కాని, వృత్తి, ఉద్యోగాలలో పైవారి ఆదరాభిమానాలు లభిస్తవి. తలవనితలంపుగా క్రొత్తమనుష్యులతో స్నేహం, బంధువర్గంలో ఉన్నతస్థితి లభిస్తవి. మీకు సంబంధంలేని వ్యవహారాలను గురించి ప్రసంగాలు తీసుకొనివచ్చి, మీ కార్యక్రమాలకు ఇబ్బంది కలిగించేవారు తటస్థపడతారు. రాజకీయాలలో మీ స్థితి పెరుగుతుంది. తరచూ ప్రయాణాలు చేయవలసివస్తుంది. వారం మధ్యలో అకస్మాత్తుగా ఇతరులు చేసిన పొరపాట్లకు మీరు బాధ్యత వహించవలసిన అవసరం కలుగుతుంది. సమయానుకూలంగా లభించిన అవకాశాన్ని ఉపయోగించుకొని, క్రమ క్రమంగా ముందుకు పోవలసిన సమయం. ఖర్చులు విశేషంగా పెరిగే అవకాశాలున్నవి. ముందు జాగ్రత్త అవసరం.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

మీకు అన్నివిధాలా ఉత్తమకాలం శ్రమలేకుండా హంగులు అమర్చుకోగలుగుతారు. కోర్టు, కచేరీలలో జయం కలుగుతుంది. ఇతరుల నిమిత్తం మీ ఆదాయాన్ని వదులుకొని కష్టపడతారు. వృత్తి, ఉద్యోగాలలో ఫలితం బాగుంటుంది. అలంకారవస్తువులు కొంటారు. బంధుమిత్రులకు సహాయంచేసి గౌరవం పొందగలుగుతారు. పుణ్యక్షేత్రాలకు వెళ్ళటం వంటి పనులు సుఖంగా జరుగుతవి. ఎవరితో ఏ విధమైన లావాదేవీలు జరిపినా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చూచుకొనండి. చేతిలోని డబ్బు ఖర్చు

తలపెట్టిన తరువాత అవసరాలు పెరిగే సూచన లున్నవి. ఉష్ణాధిక్యంవల్ల, వారం చివర భాగంలో అనారోగ్యం చేస్తుంది. వ్యవహారరంగంలో ఇతరులకు పోటీ ఉండటంవంటి బాధ్యతలు పైన పడవచ్చు. జాగ్రత్తగా ఉండండి. 2, 3 తేదులలో కలహ ప్రసంగాలు, కష్టవార్తలు.

*　　*　　*

కన్య :

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

ఎదటివారి మాటలు తరచు చికాకును కలిగిస్తూ ఉంటవి. గతవారంకన్నా, ఆదాయం బాగున్నట్లే ఉంటుంది. కాని, కార్యభారం, ఎదటివారి నిరుత్సాహప్రసంగాలు వీటివల్ల మనశ్శాంతి లోపిస్తుంది. వ్యాపారవృత్తులలో మీ జాగ్రత్తవల్ల చిక్కులు ఏర్పడకుండా చేసుకోగలుగుతారు. కుటుంబంలో నెమ్మది లభిస్తుంది. మీమీద అధికారం చెలాయించటానికి ప్రయత్నించేవారు ఉంటారు. ధనాదాయం మామూలుగానే ఉంటుంది. సాధ్యమైనంతవరకు సందేహాలను పెంచుకొనకుండా పనులు సాగించుకొంటూ ముందుకు పోవలసిన సమయం. స్థిరాస్తులువల్ల ఆదాయం బాగుంటుంది. కొన్నిసమయాలలో కారణం తెలియని ఆందోళన కలుగుతూ ఉంటుంది. 5, 6 తేదులలో వ్యవహార జయం, ఇష్టవస్తుప్రాప్తి.

*　　*　　*

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

ముందుగా ఆలోచనతోచని సమయం. లభిస్తుందని ఎదురుచూస్తున్న ఫలితం అకస్మాత్తుగా చెయిజారిపోగల అవకాశాలున్నవి. తరచూ, ఉష్ణాధిక్యతవల్ల అసౌఖ్యం చేస్తుఉంటుంది. క్రొత్త మనుష్యులవల్ల ధనలాభము, కార్యసిద్ధి ఉంటవి. పిల్లల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండవలసిన సమయం. వృత్తిలో చాటుగా పోటీ పెరగటంవల్ల మీ పద్ధతులలో మార్పు తీసుకుని రావలసివస్తుంది. శుభ, సంతోషాలవల్ల ఖర్చులు పెరుగుతవి. స్వల్ప విషయాలలో మాట పట్టింపులువచ్చి కలహాలకు దారితీయవచ్చు. మధ్యవర్తులమాటలను నమ్మి, వ్యవహారాలు పెంచుకోవద్దు. ఆదిత్యహృదయ స్తోత్రము పారాయణం చేసుకొనటం మంచిది. మనోధైర్యము, ఆరోగ్యము లభిస్తవి. 3, 4 తేదులలో వృథాశ్రమ, అపవాదులు.

*　　*　　*

వృశ్చికం :

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

చేపట్టిన కార్యం సఫలమవుతున్నదనే, ఉత్సాహం తోస్తుంది. కాని, మరొకప్రక్క ముందు ముందు నిర్వహణబాధ్యతలను గురించిన ఆందోళన అధికమవుతుంది. దైవానుగ్రహంవల్ల మీమాటకు ఎదురులేకుండా పనులు జరుగుతూ ఉంటవి. ధనవ్యయం జరుగవలసిన సమయమేకాని, సుఖం పొందగలుగుతారు. పదిమందిలో మీ పేరుకు విఖ్యాతి లభిస్తుంది. ప్రయాణాలలో మీ ఆరోగ్యం తాత్కాలికంగా దెబ్బతినవచ్చు. ఒకటి, రెండు సందర్భాలలో మీ వృత్తి, వ్యాపారాదులలో ప్రతిబంధక లక్షణాలు కనిపిస్తవి. ఉద్రేకానికి అవకాశం లేకుండా కార్యం సాధించుకొనటానికి ప్రయత్నించండి. అధికారుల స్నేహం లభిస్తుంది. ఏపని జరిగినా, అప్పటికప్పుడు నిర్ణయించుకొని చేయవలసివస్తూ ఉంటుంది. 5, 6 తేదులలో అధికశ్రమ, బంధుమిత్రులవల్ల నిష్ఠురాలు.

*　　*　　*

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ప్రతి చిన్నపని విశేష ప్రయత్నంతో సాధించుకొనవలసివస్తుంది. బుద్ధిబలంతో వర్గంలో ఉన్నత స్థితిని కాపాడుకొంటారు. విరోధులు ప్రతిబంధకాలను కల్పించే సమయం. వృత్తి, ఉద్యోగాలలో విశేషమైన మార్పులు ఏమీ కనుపించవు. కాని, పైటివారి ఆదరణ, మనశ్శాంతి బాగుంటవి. సుఖ, సౌఖ్యాలు లభిస్తవి. విలువగల వస్తువులు ఇతరుల చేతికి పోకుండా చూచుకొనండి. ఎదటివారి సంతృప్తి కోసం లోగడ మీరు చేసిన పనులు ఈ సమయంలో బాధాకరంగా తయారవుతవి. అధికారులతో మృదువుగా మాట్లాడి మీ అక్కరను గడుపుకోగలుగుతారు. కుటుంబంలో ప్రశాంతత తగ్గే అవకాశాలున్నవి. దైవ కార్యాలకు ఆటంకాలు వస్తవి. వ్యాపార సంబంధమైన ఒప్పందాలకు అనుకూలమైన సమయంకాదు. 6, 7 తేదులలో అపవాదులు, స్వల్పఫలితం.

*　　*　　*

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

వృత్తి, వ్యాపారాలలో పరిస్థితులు మధ్య మధ్య శ్రమగా తోస్తున్నా, శ్రద్ధతో మీ ధర్మాన్ని కొనసాగించగలుగుతారు. నిదానంగా ఉపయోగం కలుగుతుంది. ఇతరుల సలహామీద ఆధారపడతగిన సమయం కాదు. శుభ, సంతోషవార్తలు వింటారు. కుటుంబంలోనివారిని సంతృప్తిపరచటం శ్రమకరంగా తోస్తుంది. సంచారము, దేహశ్రమ అధికంగా ఉంటవి. క్రొత్తవారిని నమ్మి, డబ్బుకాని, విలువగల వస్తువులుకాని వారివద్ద ఉంచవద్దు. విద్యాభివృద్ధి ప్రయత్నాలు అనుకూలిస్తవి. హాస్య ప్రసంగాలు క్రమంగా దారితప్పి,మనస్పర్థలవరకు పోగల సమయం. జాగ్రత్తగా ఉండండి. సుఖం నిమిత్తం ధనవ్యయం పెరుగుతుంది. 4, 5 తేదులలో అనారోగ్య సూచనలు సంతోషవార్తలు.

*　　*　　*

ఈ వారము ధరలు

బంగారుధర వారాంతంలో పెరిగే అవకాశాలున్నవి. వెండిధర నిలకడగా ఉంటుంది. మినుములు, పెసల ధరలు క్రమంగా పెరుగుతవి. మిర్చి ధరలో మందీ వస్తుంది. ధనియాలధర వారం రెండవభాగంలో పెరిగే అవకాశాలున్నవి. వేరుశనగపప్పు, నూనెల ధరు స్థిరంగా నిలవక, తరచు హెచ్చు తగ్గులు వచే అవకాశాలున్నవి. నూవులకు గిరాకీ వస్తుంది.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా., శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ఇంతకుముందు మీరు అనుకున్నదానికీ, ప్రస్తుతం జరిగేదానికి అంతగా సంబంధం కనుపించకపోవచ్చు. కాని, పర్యవసానంలో మీ కోర్కెలు సక్రమంగా నెరవేరుతవి. శక్తికిమించిన పనులు చేస్తారు. మీ జాగ్రత్తవల్ల వంచకుల ప్రయత్నాలనుంచి తప్పించుకొంటారు. రక రకాల సమస్యలు ఎదురు అవుతున్నా, గుండె ధైర్యంతో ఎదుర్కోగలుగుతారు. రావలసిన ధనం సకాలంలో చేతికి వస్తుంది. ప్రయాణాలు చేయవలసివచ్చేటట్లు తోస్తుంది. కాని, కార్యక్రమాలు మార్పుచెందగల అవకాశాలున్నవి. ఎదురుచూస్తున్న వార్తలు ఇంకా ఆలస్యం అయ్యే సూచనలున్నవి. పెద్ద మనుష్యులతో స్నేహము, పదిమంది యొక్క ఆదరాభిమానాలు లభిస్తవి. ఎప్పుడూ ఉత్సాహకరంగా ఉంటుంది. 3, 4 తేదులలో బంధువులవల్ల కార్యసిద్ధి, అధికశ్రమ.

*　　*　　*

మీనం :

(పూ. భాద్ర 4 పా., ఉ. భాద్ర, రేవతి.)

ఈవారం మీ పరిస్థితి ప్రోత్సాహకరంగా తోచదు. అనుభవంలో ఏ విధమైన లోపము కనుపించదు. ఆదాయము, గౌరవము, సుఖము అన్నీ బాగానే ఉంటవి. కాని, ఏ పని చేద్దామన్నా ఉత్సాహం ఉండదు. ఇతరుల బలవంతంవల్ల చేసినా, చివరభాగంలో నిలిచిపోయే సమయం. కారణంలేని భ్రమ, ఆందోళనలు మిమ్ములను చుట్టుకుంటవి. మీ నిత్యకృత్యాలలో సాధారణంగా పొరపాట్లు వచ్చినా, వాటివల్ల వచ్చే చిక్కు ఏమీ ఉండదు. అధికారుల ప్రోత్సాహం సంపాదించుకోగలుగుతారు. కుటుంబంలో సంతోషప్రదమయిన సమయం. ఋణభారం తగ్గిపోతుంది. అనుభవంలేని క్రొత్తపనులలో ప్రవేశించవద్దు. 1, 2 తేదులలో ధనలాభం, శుభవార్తలు. ★

నికో
క్రిమిసంహార సబ్బు
పార్క్-డేవిస్ ఉత్పత్తి

మీ చర్మాన్ని, మొటిమలు, పొక్కులు, పేయడంనుంచి కాపాడి పరిశుభ్రంగా ఆరోగ్యంగా వుంచుతుంది దీనితో నిత్యం తలరుద్దుకొంటే, దీని క్రిమిసంహారనురగ, చుండ్రు రాకుండా కాపాడుతుంది నిరుపమానమైన నికో క్రిమిసంహార సబ్బు మీకు మూడు విధాల లాభం చేకూరుస్తుంది; అది పరిశుభ్రంచేయడం, క్రిములను నాశనంచేయడం, సంరక్షించడం మీ చర్మానికి కావలసిన సంరక్షణ నిత్యంచేస్తుంది.



కథ కాని కథ

నాన్నగారూ- జాతికుక్కా!

(మొదటి బహుమతి)

మా తమ్ముడు హైదరాబాదులో అప్పర్ నర్సరీ చదువుతున్నాడు. తెలుగు రాదని, ఇంటిదగ్గర ప్రైవేటు చెప్పిస్తున్నాము.

ఒకరోజున వాడు మేష్టర్ని పంపించి, పలకమీద రాసిచ్చిన మాటలు (నాలుగక్షరాలవి) పెద్దగా చదువుకుంటూ వస్తున్నాడు. మా చెల్లి పరుగెత్తుకుంటూ వచ్చి "చూడక్కా, శివాజీ ఏమంటున్నాడో" అంది. నేను వాడ్ని పిలిచి, కోప్పడ్డాను వాడు బిక్క మొహంవేసి "మేష్టరుగారు రాసిచ్చారక్కా" అని పలక చేతి కిచ్చాడు. అందులో చూద్దునుగదా, "నాన్నగారు, జాతికుక్క" అని రాసిఉన్నది. మేము నవ్వుకుని, "నాన్నగారు" అన్నమాట చెరిపి ఇచ్చాము.

సంకా హేమలత (గుంటూరు)

* * *

రెండెద్దులు!

(రెండవ బహుమతి)

ఒకసారి మేము సెలవులకు మా మావయ్యగారి ఊరికి (బెజవాడ) వెళ్ళాం. మా మావయ్యకు ఒక కొడుకు 15 ఏళ్ల వాడు ఉన్నాడు. ఆరోజు ఆదివారం. మా మావయ్య పూజ చేసుకుంటూ "ఒరే తండ్రీ! నువ్వెళ్ళి దశాంగం (ఒక సుగంధ ద్రవ్యం) తీసుకురా!" అన్నాడు కొడుకుతో.

వాడు వెళ్ళి రెండు పంచాంగాలు తీసుకొచ్చాడు. 'ఏరా! తీసుకొచ్చావా!' అని మా మావయ్య అడిగితే, "దశాంగం దొరకలేదు నాన్నా! అందుచేత రెండు పంచాంగాలు పట్టుకొచ్చాను" అన్నాడు.

వాడి తెలివితేటలకు మేమందరం నవ్వుకున్నాం.

ఆర్ నరసింహారావు (హైద్రాబాద్)

* * *

వీశ 'కాసీ'

(రెండవ బహుమతి)

ఒకసారి మా నాన్నగారు నన్ను, మా తమ్ముణ్ణి పిలిచి బజారుకు వెళ్ళి వీశ వంకాయలు కొని తెమ్మన్నారు. మా తమ్ముడు నాన్నగార్ని "కాసీ" అడిగి నా వెంట బజారుకు వచ్చాడు. మేమిద్దరము బజారులో కొట్టువద్దకు వెళ్ళాము. నేను కొట్టువాడిని "వీశ వంకాయలు ఎంత?" అని అడిగాను. కొట్టువాడు నాతో వంకాయలు తక్కువధరే, కాసీ..." అని అనుమానం వెలిబుచ్చసాగాడు. ఈ మాట విన్న వెంటనే నా ప్రక్క ఉన్న మా తమ్ముడు జేబులోనుంచి కాసీ తీసి కొట్టువాడి కిచ్చి "వీశ" వంకాయ లిమ్మన్నాడు.

వి. అబ్దం (రాజమండ్రి)

● * *

అల్లుని కోరిక

(రెండవ బహుమతి)

ఈ మధ్య నేనొక స్నేహితుని పెళ్ళికి వెళ్లాను. పెళ్లి చాలా వైభవంగా జరిగిపోయింది. ఆనాడు "అలక పాన్పు" పాన్పు మీద బంతులాటలూ, మొదలగు తతంగాలన్నీ పూర్తి అయ్యేసరికి మా వాడికి నీరసం వచ్చినంత పని అయింది. అత్తా, మావ అందరూ వాడిచుట్టూ జేరి "ఏం కావాలి అల్లుడుగారూ! మీ కోరిక లేమిటో చెప్పండి." అని భయపడుతూ అడగటం మొదలెట్టారు.

"నా కేమీ వద్దు. ఈ పక్క మీదికి వచ్చి రెండు గంటల నేపయింది. ముందు ఒక ప్యాకెటు సిగరెట్లు తెప్పించండి! చాలు" అన్నాడు విసుక్కుంటూ! పెళ్లి కుమారుని వింతకోరిక విన్నాక, బంధువుల పరిస్థితి వేరే చెప్పనవసరం లేదనుకుంటాను.

చీమకుర్తి శివకుమారి (గుంటూరు)

★



ఆకాశంలోకి పొగను చిమ్ముకుంటూవచ్చి స్టేషనులో ఆగింది రైలు. అప్పటివరకూ ఉన్న ప్రశాంతత అంతా క్షణంలో మాయమైపోయింది. ఎక్కేవాళ్ళు ఎక్కలేకుండా, దిగేవాళ్ళు దిగలేకుండా ఒకరినొకరు తోసుకుంటున్నారు ఊరికే.

ప్లాట్‌ఫారమ్‌మీద నిలబడి దూరంగా దేన్నో నిశితంగా చూస్తున్నాడు శ్రీహరి. బండితో పని లేదు కాబట్టి, అదివచ్చి ఆగిందని, ప్రయాణీకులు కంగారుపడుతున్నారనీ — ఈ గొడవ అతనికేమీ పట్టినట్టు లేదు.

"మాష్టారూ" అని తియ్యగా వినిపించడంతో ఉలిక్కిపడి ఇటుప్రక్కకి తిరిగాడు. కళ్ళింత చేసుకొని, వింతగా చూసినట్టు తనవంకే చూస్తోంది ఆ అమ్మాయి. శ్రీహరి తనకళ్ళను తానే నమ్మలేకపోయాడు. క్షణకాలం అది కలో నిజమో తేల్చుకోలేకపోయాడు.

చెదిరిన నాలుగు వెంట్రుకలు ముందుకువచ్చి, ముఖంమీదపడి ఎగురుతూంటే, తెల్లనిచీర కట్టుకొని, మిసమిసా మెరిసిపోతోం దా అమ్మాయి. ఆమె ముఖంలో ప్రయాణీక బడలిక ఏమాత్రం లేదు.

"జ్ఞాపకంలేనా మాష్టారూ?" నెమ్మదిగా అందామె.

"శ్యామలా!......" పంచస్వరాలు శ్రీహరి కంఠంలో ఒయకలిపినట్టు వచ్చిం దా మాట. అతడు ఒకరకమైన ఆతృతతో ఉక్కిరిబిక్కిరై పోతున్నాడు.

"ఎంత మారిపోయావు శ్యామలా" అన్నాడు చివరకు.

శ్యామల ఎక్కడనుండివచ్చి, హఠాత్తుగా తన ఎదుట నిలబడిందో తెలియడంలేదు. బండిలో వచ్చిందా! లేక ఈ స్టేషన్నుంచి బండి ఎక్కుతోందా! తనకు తెలిసినంతవరకూ ఇక్కడనుండే బండి ఎక్కడానికి అవకాశంలేదు. బహుశా ఎక్కడినుండో వస్తూండవచ్చని ఊహించాడు శ్రీహరి. బండిని చూశాడు—ఎదురుగా, స్త్రీల కంపార్టుమెంటు ఉంది.

"నేను కనబడిన వెంటనే ఇందులోనుండే దిగి వచ్చిఉండాలి" అని అనుకున్నాడు శ్రీహరి.

శ్యామల ఏమీ మాట్లాడకుండా శ్రీహరివంకే చూస్తోంది విచిత్రంగా.

"ఎక్కడినుండి వస్తున్నావు?" నిశ్శబ్దాన్ని భంగపరిచాడు.



శ్యామల నవ్వింది కొద్దిగా.

"ఎక్కడనుండి వస్తున్నాననుకుంటున్నారు?" ఎదురుప్రశ్నవేసి చూస్తోంది.

శ్రీహరి కేంతెలుసు ఎక్కడినుండి వస్తోందో. అడిగినప్రశ్నకు తిన్నగా సరియైన సమాధానం చెప్పకుండా, అడ్డప్రశ్నలు వేయడం శ్యామలకు మొదటినుండీ అలవాటేనని తనకు తెలుసు. ఏదైనా అడిగితే, దానికి సమాధానం చెప్పేముందు, ఆప్రశ్నను ఆధారంగా రెండు, మూడు ప్రశ్నలు, ఇతరత్రావి వేసి, అప్పుడు వేసిన మొదటిప్రశ్నకు సమాధానం చెబుతుంది.

"నువ్వెక్కడనుంచి వస్తున్నావో నాకేం తెలుస్తుంది శ్యామలా?" అమాయకంగా నవ్వాడు శ్రీహరి. వెంటనే శ్యామలకూడా నవ్వేసింది.

"బంధువులింటికి—అంటే మా పిన్నిగారి వూరు వెళ్ళానండి......తిరిగి మా ఇంటికి వెళ్ళిపోతున్నాను. అయితే, మాష్టారూ, ఇక్కడున్నారేమిటి? ఇదేనా మీ ఊరు?"

ఆఖరిప్రశ్నలు రెండూ కుతూహలంగా అడిగేసింది. సమాధానంకోసం శ్రీహరిముఖంలోకి చూస్తోంది శ్యామల.

"అవును—ఇదే మా ఊరు"

"నిజంగా!......" ఆశ్చర్యంగా చూసింది శ్యామల.

శ్రీహరికి నవ్వు వచ్చింది, ఆమె ఎందుకంత ఆశ్చర్యపడుతోందో.

"నిజమే శ్యామలా! నేనేం అబద్ధం చెబుతున్నాననుకుంటున్నావా! "ఏం! ఇక్కడ దిగి ఈవేళకు మా ఇంటిదగ్గర ఉంటావా?" నవ్వుతూ అన్నాడు సర్దాగా.

"అయితే దిగుతాను మాష్టారూ."

ఆమె పెట్టెకేసి వెళ్ళింది.

శ్రీహరి కొయ్యబారిపోయాడు. తను మాట సర్దాగా అన్నాడుకాని, ఆమె దిగడం సంభవమవుతుందని కలలో కూడా అనుకోలేదు. అలాంటిది ఆమె పెట్టెకేసి నడుస్తూంటే అతని కేం చేయాలో తోచలేదు.

"నిజంగా దిగుతున్నావా శ్యామలా" అంటూ కంగారుగా కేకలేశాడు. ఆకేక ఆమెకు వినిపించిందో లేదో తెలియదు. పెట్టెలోకి ఎక్కి చిన్న పెట్టెను చేత్తో పట్టుకుని బండిదిగి వచ్చేసింది. శ్రీహరి అలా చూస్తూ నిలబడ్డాడు.

"నేను దిగడం ఇష్టంలేదా మాష్టారూ?" పెట్టె క్రిందపెడుతూ అడిగింది.

శ్రీహరి సిగ్గుపడిపోయాడు.

రైలు ప్లాట్‌ఫారమ్ కదిలింది. కూత వేసుకుంటూ, ముందుకు సాగిపోయింది.

"అబ్బే అదికాదు శ్యామలా! నువ్వు మా ఇల్లు..."

"చూడలేనా?" చిన్నగా నవ్వింది. శ్రీహరికి నోట మాటరాలేదు. క్రిందికిచూస్తూ నిలబడ్డాడు ఏంచెప్పాలో తెలియక.

"చూడగలను—చూస్తాను. నా క్కావలసింది ఇల్లు. ఇంటి వైభవమే ననుకుంటున్నారా?...... రండి" అంటూ తొందరచేసింది అతనివంక చూస్తూ.

శ్యామలధైర్యాన్ని లోలోపల మెచ్చుకున్నాడు శ్రీహరి. తనకంటె, ఎంత చిన్నదయినా, మాటల్లో ఆమె దగ్గర ఓడిపోవడమేనని తనకు తెలుసు.

ఇద్దరూ స్టేషన్‌దాటి ఇవతలకు వచ్చారు.

"ఎంతదూరముంటుంది ఇల్లు?" శ్రీహరికేసి తిరిగిందామె.

"మూడుఫర్లాంగు లుంటుందిగానీ .... మాది వక్కటూర్లని తెలుసునా? మీకుమల్లే గొప్పకాదు. మా ఇల్లు నీకు నచ్చుతుందా అని......"

"అదిగో! ఆమాట మరలా అనకండి. రండి వెళ్దాము" నిజంగానే కోపపడింది శ్యామల. ముందుకు నడిచింది. శ్యామల తనను కోపపడినందుకు శ్రీహరికి నిజానికి ఆనందమే కలిగింది.

శ్రీహరి రిక్షా పిలవబోయాడు. ఆమె వద్దని వారించింది. నడిచివెళ్ళాలనే ఆమె కోరిక.

సంధ్యా సమయం. పడమటి ఆకాశం ఎర్రగా ఉంది. సూర్యుని లేతఎరుపు శ్యామల తెల్లచీరపై పడి మబ్బురంగుతో మెరుస్తోంది. జంటలు జంటలుగా పక్షులు ఆకాశంలో ఎగిరిపోతున్నాయి. చుట్టూ ఎటుచూసినా, పచ్చనిచేలు పండి, తలలు ఊపుతున్నాయి. వాటిమీదనుండి చల్లగాలి వీస్తూ శరీరాన్ని పులకరింపచేస్తోంది.

ఈ ప్రకృతి అందాన్ని, సాయంసమయంలో తిలకిస్తూ నడుస్తూఉంటే శ్యామలకు ఒక క్రొత్త అనుభూతి కలిగింది. ఇంతటి ఆనందం ఎప్పుడూ పొందలే దామె.

"ఇంత చక్కటి గాలిని, ఎప్పుడైనా ఎరుగుదునా నేను" అనుకుంది మనసులో. పుట్టి పెరిగినది మొదలు ఆ కృత్రిమవాతావరణంలోనేతప్ప, ఎప్పుడైనా ఇలాంటి నిజమైన-ప్రకృతిలోకి వస్తేగా.

శ్యామల శ్రీహరివైపుకి తిరిగింది. అలా నడుస్తూనే.

"చెప్పండి మాస్టారూ! అప్పటినుండి ఇప్పటివరకూ జరిగిందంతా—విపులంగా చెప్పండి." ఎంతో త్వరగానూ, ఉత్సుకతతోనూ అడిగేసింది. శ్రీహరి ముఖంవంక చూస్తూనే నడుస్తోంది—అతన్నేదో చదవటానికి ప్రయత్నిస్తోంది.

శ్రీహరి చిన్నగా నవ్వాడు. అది నవ్వాలని నవ్వలేదు. శ్యామల ఆ ప్రశ్న వేయడంతో దానికది వచ్చేసింది.

"......నాలో పెద్ద మార్పేమీ రాలేదు శ్యామలా! అప్పు డెలాఉన్నానో, ఇప్పుడూ అదే స్థితిలో ఉన్నాను.

తొలకరి వానలు

ఇక అప్పటి విషయమంటావా, తర్వాత సంవత్సరం అక్కడ ఉండలేదు. నీకు తెలిసే ఉంటుందేమో అప్పుడు. కాలేజీమారి ఇంకో కాలేజీలో చేరి చదివాను. ఆ మార్చికి పరీక్ష పోయింది. మొన్న సెప్టెంబరులో బి. ఏ. పూర్తి చేశాను. పరీక్ష వ్రాసిన క్షణంనుండీ ఉద్యోగంకోసం ప్రయత్నిస్తూనే ఉన్నాను, కాని, ఎక్కడా దొరకలేదు.

మొన్నమాత్రం ఒకదానికి ఇంటర్వ్యూకి వెళ్ళి వచ్చాను. సెలెక్టు అయినట్టుకూడా వచ్చింది నిన్ననే. మరి ఉద్యోగం ఎక్కడ వస్తుందో తెలియదు......ఇంకేమున్నాయి. అంతే—" పూర్తిచేసి, శ్యామలకేసి చూసాడు. ఆమె తల వంచుకుని ఏదో ఆలోచిస్తూ నడుస్తోంది.

గయ్యాళి భార్యతో వేగలేక వరదయ్య దేశం కాని దేశం పారిపోయాడు. వెతకి వెతకి ఆమె చివరకు ఎలాగో అక్కడికి వెళ్ళింది. ఆమెను చూస్తూనే వరదయ్య స్నానాలగదిలోకి దౌడుతీసి, తలుపు బిడాయించాడు. అతడు ఎంతకూ బయట పడక పోతే తలుపు బద్దలు కొట్టి ఆమె లోనికి వెళ్ళింది!

"ఆఖరికి స్నానం చెయ్యాలన్నా నీగోల తప్పదన్నమాట?" వరదయ్య మాటలు నూతిలోంచి వచ్చినట్టు వచ్చాయి.

పి. కృష్ణమూర్తి (మదనపల్లి)

"చాలా క్లుప్తంగా చెప్పేశారు?" ఆమె ముఖంలో చిన్న దరహాసరేఖ మెరిసింది. సమాధానంకోసం తడుముకుంటున్నాడు శ్రీహరి. 'నిజమే; చాలా క్లుప్తంగానే చెప్పాను ఇన్నిరోజులనుండి జరిగిందీ...' అనుకున్నాడు.

"నే నొకటి అడుగుతాను చెప్తారా?"

శ్రీహరి ప్రశ్నార్థకంగా ఆమెముఖంలోకి చూసాడు.

"మీరు పెండ్లి చేసుకున్నారా?" ఆమె తాపీగానే అడిగింది. శ్రీహరికూడా అదే ఊహించాడో ఏమో.

"నువ్వేలా అనుకుంటున్నావు?" తిరిగి ప్రశ్న వేశాడు. ప్రశ్నయితే వేశాడుగాని, అతని ముఖంలో నవ్వుమాత్రం లేదు.

శ్యామల ముందే ఊహించుకుంది శ్రీహరికి పెళ్లయిందో లేదో. అందుకనే, అంత తాపీగా అడిగింది ఇపుడు పూర్తిగా తెలిసిపోయింది. చిన్నగా నిట్టూర్పు విడిచింది.

* * *

శ్రీహరి నడుస్తున్నాడేగాని, అతని బుర్రంతా ఆలోచనలతో నిండిపోయింది. శ్యామల ప్రక్కన నడుస్తూఉంటే గతమంతా కళ్ళకుకట్టినట్లు కనిపిస్తోంది—అంతా నెమరువేసుకోసాగాడు.

కాలేజీలోచేరి, చదివేస్థితి తనకు లేదని తెల్సు. అయినా, తను వెళ్లి కాలేజీలో చేరాడా బీదస్థితిలోనే. చదువుకుందామనిఉంది. ఎవరైనా సహాయం చేయకపోతారా అన్న ధీమాతోనే చేరగలిగాడు. మనసులోని ఆలోచనకున్నంత ధీమా, కార్యరూపంలో చూడలేము. శ్రీహరి అనుకున్నంత ఇదిగా ఎవ్వరూ సహాయం చెయ్యకపోయినా, మొత్తానికి చాలమంది తమ సహృదయతను వెల్లడించారు.

తను అర్థించినవాళ్ళు, చందాలు ఇచ్చినవాళ్ళు చాలమంది ఉన్నారు. వారిలో శివరామయ్యగారు ఒకరు. చందా ఇచ్చినప్పడే కాకుండా వేరే ఇంకోచోట విచిత్రంగా పరిచయమైంది ఆయనతో శ్రీహరికి. అది నాలుగురోజులకు స్నేహంగామారి వా రిద్దరి మధ్య సద్భావాన్ని కలిగించింది. శివరామయ్యగారు కూడా శ్రీహరిమీద మంచి అభిప్రాయమే చూపించారు.

తరచుగా శివరామయ్యగారింటికి వెళ్తూఉండేవాడు శ్రీహరి. సరిగ్గా ఇలాగే ఎందుకు జరగాలని కాదు, కాని కొందరి జీవితంలో ఇలాంటివి కొన్ని ఇలాగే జరుగుతుంటాయి అనుకోకుండా. శివరామయ్యగారి కుటుంబముతో చనువు అయిన కొద్దీ ఇంచుమించు ప్రతిరోజూ సాయంకాలం తప్పక వారింటికి వెళ్లేవాడు శ్రీహరి. వారందరి మధ్యా బాగా చనువు ఏర్పడింది.

ఒకరోజున శివరామయ్యగారు యథాలాపంగా మాట్లాడుతూ, "రోజూ వచ్చి ఒక గంట ఎలాగూ ఉంటున్నావు, ఆ టయంలో మా అమ్మడికి కాస్త ఏమైనా తెలియనివి చెబుతుంటావేమిటి?" అని అడిగారు శ్రీహరిని.

దీనికి శ్రీహరి తబ్బిబ్బయ్యాడు. తనెప్పుడూ ఇలా ఎవరికీ ట్యూషన్‌లాంటిది చెప్పలేదు. అయినా 'సరే' నన్నాడు. ఎవరైనా ఏమైనా చెప్తే దాన్ని కాదనడం అతనికి చేతకాదు. అది తనకు ఇష్టంలేకపోయినా, ఎదుటివారికోసం 'సరే' అనే తత్వంగలవాడు శ్రీహరి. ఎదుటివాళ్ళను నొచ్చుకోనివ్వడు.

రోజూ వెళ్ళి శ్యామలకు తెలియనివి చెబుతూండేవాడు. ఇప్పు డీ క్రొత్తబాధ్యత వచ్చినప్పటినుండీ తప్పనిసరిగా రోజూ శివరామయ్యగారింటికి వెళ్ళవలసివచ్చేది. కాని, ఈ పద్ధతిలోనే అతనికి ఏదో తెలియని ఆనందం కనబడేది క్రమేపీ.

శ్యామల చాలా చలాగ్గా ఉండేది. మొదట్లో శ్రీహరిదగ్గరకు రావడం ఆమెకు బెరుగ్గా ఉండేది. తర్వాత అలవాటుపడిపోయింది. ఇద్దరిమధ్యా మంచి ఆత్మీయత పెరిగింది.

శ్యామలకు చిలిపితనం జాస్తి. ఆమె పాఠం వినేదికాదు. ఏవేవో ప్రశ్నలువేస్తూ, శ్రీహరిని తల్లక్రిందులుచేసేది రోజూ. నిజానికి ఆమె కసలు

ఎలా సమాధానం చెప్పాలో తెలిసేదికాదు శ్రీహరికి. పాఠం చెబుతుంటే వినకుండా అతని ముఖంలోకి చూస్తూ కూర్చునేది.

"పాఠం వినకుండా నా ముఖం చూస్తూ కూచుంటే ఎలా శ్యామలా?"

శ్యామల సిగ్గుతో ముఖం దించుకుని "పొండి మాష్టారూ" అంటూ, బుంగమూతిపెడుతూ మాట్లాడేదికాదు. ఆమెతో రాజీ పడాలంటే శ్రీహరి చాలా కష్టపడాల్సి వచ్చేది. మంచిమాటలుచెప్పి, బతిమాలుకొని తనకు ఆనందాన్ని కలిగిస్తేనే మాట్లాడేది.

రోజులు గడుస్తున్నాయి. వారిద్దరిమధ్యా ఆత్మీయత పెరిగింది. రోజూ ఒకరినొకరు చూసుకోకుండా ఉండలేనంతవరకూ వచ్చింది పరిస్థితి. 'ఎప్పుడు సాయంకాలం అవుతుందా,ఎప్పుడు మాష్టారు వస్తారా' అని ఎదురుచూస్తూ కూర్చునేది శ్యామల. ఒకరికొకరు బాగా దగ్గరైపోయారు. చదువు చెప్పడం పోయి, ఇద్దరూ రోజూ కబుర్లు చెప్పుకుంటూ గడిపేవారు. కొంతకాలంవరకూ ఎవరూ పట్టించుకున్నట్లుగాని, గమనించినట్లుగాని లేదు.

కాని, ఒకరోజు హఠాత్తుగా అనుకోనివిధంగా శివరామయ్యగారు చూశారు. వాళ్ళింత చనువుగా ఉంటున్నారనిగాని, అలా ఉండగలరనిగాని ఆయనెప్పుడూ ఊహించలేదు.

పాఠం చెప్పేసి, బయటకు వచ్చేస్తున్నాడు శ్రీహరి. గుమ్మం దాటుతున్నంతలోనే వెనకనే శ్యామల పరుగెత్తుకొచ్చి, చొక్కా పట్టుకుని ఆపింది. శ్రీహరికి దగ్గరగావెళ్ళి, అతన్ని అనుకునే అతనినోట్లో ఏదో బిళ్ళ పెట్టింది. శ్రీహరి తిరిగి ఆమెను అందుకోబోయేటంతలో శ్యామల తప్పించుకొని పారిపోయింది.

శ్రీహరి గుమ్మందాటివచ్చి మరలా పైకి చూసాడు. శ్యామల నవ్వుతూ చిలిపిగా చూస్తోంది క్రిందికి. శ్రీహరి చెయ్యి ఊపాడు వెళ్ళివస్తానని. మేడపైన ఉండి శ్యామలకూడా వెళ్ళిరమ్మన్నట్లు చెయ్యి ఆడించింది. శ్రీహరి వెళ్ళిపోయాడు.

ఇదంతా ఓ ప్రక్కనే ఉండి కళ్ళారా చూసారు శివరామయ్యగారు. 'తనెప్పుడూ ఊహించనిది జరుగుతోందా' అనిపించింది. దీన్ని ముదరనివ్వడం కూడా మంచిదికాదని నిర్ణయించుకున్నా రాయన.

మర్నాడు మామూలుగానే వచ్చాడు శ్రీహరి. అతన్ని పిలిచారు శివరామయ్యగారు. కొద్దిగా హితబోధచేసి, అక్కడికి రావడం చాలవరకూ తగ్గించుకుంటే మంచిదని చెప్పారు.—అంటే పరోక్షంగా, అసలు రావద్దని ఆయన అర్థం.

ఇలా జరుగుతుందని అనుకోని శ్రీహరి మొదటిసారిగా దెబ్బతిన్నాడు. దించినతల పైకి ఎత్తలేదు. అంతే, అలానే వెళ్ళిపోయాడు మాట్లాడకుండా.

శ్యామల నిశ్చేష్టురాలైపోయింది. వెళ్ళిపోతున్న శ్రీహరిని చూస్తూ, అలాగే నిలబడిపోయింది. ఆమె అంతకన్నా ఇంకేమీ చెయ్యలేదు.

ఆరోజునుండీ శ్రీహరి శ్యామలను చూడలేకపోయాడు. ఆమె ఎలా ఉందో, ఏం చేస్తోందోనన్న విషయాలేమీ తెలిసేవికావు. తనలో తను మథనపడి బాధపడటంతప్ప ఇంకేం చేస్తాడు

తర్వాత చాల రోజులకు సినిమా హాలులో కన్పించింది శ్యామల.

ఏమీ తోచక తనొక్కడే సినిమాకు వెళ్ళాడా రోజున. ఇంటర్వల్ అయింది. బయటకోసారి వెళ్ళివచ్చి కూర్చున్నాడు. హాలులో జనం ఎక్కువగాలేరు. రెండువరుసలముందు కూర్చుని వెనక్కి తిరిగి తనవైపే చూస్తోంది శ్యామల. శ్రీహరికి ప్రాణం లేచివచ్చినట్లయింది. శ్యామలప్రక్క తల్లిగాని, తండ్రిగాని లేరు. 'బహుశా ప్రక్కనేఉన్న స్నేహితురాళ్ళతో వచ్చిఉంటుం'దనుకున్నాడు.

సినిమా మొదలుపెట్టారు. కాని, శ్యామల సినిమా చూడలేదు. వెనక్కితిరిగి శ్రీహరిని చూస్తూనేఉంది

సినిమా అయిపోయింది. అందరూ బయటకు వచ్చారు. వాళ్ళందరిలో శ్యామలను పలుకరించడం అతని కిష్టంలేదు. నెమ్మదిగా ముందుకు నడుస్తున్నాడు.

"మాష్టారూ!" — పిలిచింది శ్యామల.

శ్రీహరి ఆగాడు. శ్యామల దగ్గరకు వచ్చింది. ఏమీ మాట్లాడలేక తలవంచుకుని నిలబడింది దీనంగా. శ్రీహరికి కూడా ఏం మాట్లాడాలో తెలిసిందికాదు. ఊరికే ఆమెను చూస్తూ నిలబడ్డాడు. శ్యామల కనబడిందన్న సంతోషంతోపాటు, వెంటనే విడిపోతుందనే విచారం కూడా అతనిలో స్థానం చేసుకున్నాయి.

శ్యామల తల పైకెత్తింది.

"మిమ్మల్ని జ్ఞాపకం తెచ్చుకోని క్షణంలేదు మాష్టారూ."

"అదృష్టవంతుణ్ణి శ్యామలా" విషాదంగా నవ్వాడు. శ్యామలకూడా నవ్వడంలేదు. ఆమె ముఖంలోనూ విషాదమే.

"కాని.....ఎట్లా.....మాష్టారూ ?" ఆమె ముఖం కుంచుకుపోయింది.

ఏంచెబుతుం దామె! ఆ 'ఎట్లా' అన్న మాటలో ఎన్ని అర్థాలు! ఎన్ని కష్టాలు' వాటన్నిటినీ ఎలా ఛేదించగలదామె. ఆమె నిస్సహాయత ముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది.

శ్రీహరి అర్థంచేసుకున్నాడు శ్యామలను. ఆమె ఏ ఉద్దేశం లోపల ఉంచుకొని మాట్లాడుతోందో అతనికి తెలుసు. కాని, అతనేమీ చేయలేడు. చేసే పరిస్థితిలో లేడు తను.

"మనం గాలిమేడలు కట్టుకొని లాభంలేదు. బాధపడకు శ్యామలా. మర్చిపోవడానికి ప్రయత్నించు. నువ్వు ఆకాశంలోని తారవు—నేను భూమ్మీదనున్న కేవలం......" అతను మాట్లాడలేకపోయాడు.

"వెళ్ళు......వాళ్ళు చూస్తున్నారు" అంటూ ముందుకు నడిచాడు భారంగా.

"అప్పుడప్పుడూ కన్పిస్తూండండి మాష్టారూ" శ్యామల గొంతులోంచి కష్టంగా వచ్చిన మాటలు మాత్రం ముందుకుపోతున్న తనకు వినబడ్డాయి.

వాళ్ళ కారు కదిలి వెళ్ళిపోయింది.

శ్రీహరి నిలబడిపోయి వెళ్ళిపోతున్న కారును చాలాసేపు చూసాడు. అతని హృదయం బరువెక్కిపోయింది. పిచ్చిగా శ్యామలను తలుచుకుంటూ అర్ధరాత్రివరకూ ఎక్కడెక్కడో తిరిగాడు.

అదే శ్యామలను ఆఖరిసారి చూడటం.

మరలా కనబడుతుందేమోనని ప్రయత్నించాడు శ్రీహరి. కాని, ఆమెను చూడలేకపోయాడు. ఆ సంవత్సరముతో అక్కడ చదువు మానేసాడు. వేరే కాలేజీలో చేరాడు.

అప్పటినుండీ స్మృతిలో నిలిచిపోయిన శ్యామల అనుకోనిరీతిగా ఈవేళ కన్పించింది.

"ఎంత విచిత్రంగా కలిసామో" అనుకున్నాడు మనసులో శ్రీహరి.

* * *


"నువ్వు చాలా మారిపోయావు శ్యామలా. సన్నంగాఉండేదానవు—ఇప్పుడు కొద్ది వళ్ళు చేసావు" శ్యామలను చూసాడు శ్రీహరి.

"కాలంతోపాటు మార్పు సహజమే మాష్టారూ. ఎవ్వరూ తప్పించలేరు. మీకు నేను వళ్ళు చేయడమే కన్పించింది తప్ప, నన్ను గురించి మీరేమీ అడగరేం?"

శ్రీహరి సిగ్గుపడ్డాడు. శ్యామల చెప్పింది నిజమే. ఆమె గురించి తనేమీ అడగలేదు. ఎన్నో ఉన్నాయి అడగవలసినవి. అవన్నీ కొల్లలుగాఉన్నా, ఏ మడగాలో తనకి బోధపడటంలేదు. గతాన్ని గురించి ఎలా మొదలుపెట్టి ఎలా అడగాలో తోచడంలేదు.

"నాకు పెళ్ళయింది....." శ్యామల కంఠంలో నుండి వచ్చినట్లు లేదా మాట.

శ్రీహరి అతి కష్టంమీద తనను తాను సంబాళించుకున్నాడు. తను ముందే ఊహించాడు కొద్దిగా. కానతను అడగకుండా తనే స్వయంగా చెప్పింది.



తొలకరి వానలు

శ్యామల మరలా మాట్లాడలేదు. ఇద్దరూ మౌనంగా నడుస్తున్నారు.

పడమటిఎండ తగ్గిపోయింది. గాలి ఇంకా చల్లగా వీచడం మొదలుపెట్టింది.

శ్రీహరి చిన్నఇంటిముందుకు తీసుకువచ్చి ఆగాడు.

"ఇదే మా ఇల్లు" శ్యామలవంక చూశాడు.

శ్యామల ఆశ్చర్యపడింది. మొదట్లో నమ్మలేక పోయింది.

చిన్నఇల్లది. పూరిపాకలా ఉంది. ఒక పెద్దగది, దాని నానుకొని చిన్న వసారా. వసారాగోడ ఒక ప్రక్కన కొద్దిగా కూలిపోయిందికూడా. ఇల్లు కట్టి చాల సంవత్సరాలైనట్లుంది. చుట్టూ తిరిగి అంతా చూసింది శ్యామల. ఆమె కంతులేని విస్మయం కలిగింది.

ఇల్లు ఎంత చిన్నది, బాగా లేకపోయినా, ఇంటి చుట్టూమాత్రం నందనవనంలాఉంది. అన్నీ చెట్లు, తీగలు, పూలమొక్కలు ఒకదానికొకటి పెనవేసుకుని ఉన్నాయి. ఒకప్రక్కగా చిన్న పందిరి—పందిరిమీద అంతా మల్లె. కడుపు నిండిపోయేలాఉంది చూడ టానికి. పూలన్నీ విచ్చుకుని ఉన్నాయి. ఎవరూ ఆ పూలను కోస్తున్నట్లు కనబడదు. ఇంకోప్రక్క గులాబీమొక్క. ఇంచుమించు అన్ని పుష్పాలూ కన బడ్డాయి శ్యామలకు.

"ఈ ఇంటికి ఇదే అందం" అనుకుంది.

మాష్టారిసంగతి తెలుసు తనకు. చిన్న ఇల్లని, ఇతర ఆధారమేమీలేదని, అన్నీ అప్పుడు తనతో చెప్పారాయన. చెప్పినా, ఇంటిని పెద్దదిగానే ఊహించుకొందప్పుడు. ఆ ఇంటినే ఇప్పుడు కళ్ళారా చూసింది తను. "మాష్టారు ఇంత నిర్భాగ్యులా!" అనుకుని మనసులో బాధపడింది. ఈ ఇంటిని, తమకున్న రెండంతస్తుల మేడతో పోల్చిచూస్తే! శ్యామలకు నవ్వు వచ్చింది ఎందుకో.

"ఎంత అంతరం?"

వీటి అంతరమేముంది! అసలు మనుషులమధ్య నున్నదే పెద్ద అంతరం.

సానుభూతితో కూడిన తలంపులన్నీ వస్తున్నాయి ఆమెలోకి.

శ్రీహరివచ్చి తాళం తీస్తున్నాడు.

"ఇదేమిటి! ఎవరూ లేరా ఇక్కడ?" దగ్గరగా వచ్చింది శ్యామల.

"ఉన్నది మా అమ్మేగా—ఆవిడ మా చెల్లిగారింటికి వెళ్ళింది నిన్ననే"

"ఆ సంగతి చెప్పలేదేం?"

అతనేమీ మాట్లాడలేదు.

"నన్ను ఒంటరిగా తీసుకురావడంలో మీ ఉద్దేశం?"

"శ్యామలా!" నిరుత్తరుడైపోయాడు శ్రీహరి. "చెప్పవలసిన విషయమని అనుకోలేదు. లేకపోతే అక్కడే చెప్పేవాడిని. నువ్వు నన్నింత చెడ్డగా...."

మాట పూర్తికాకుండానే పకాలున నవ్వేసింది శ్యామల. శ్రీహరి ఆమెకేసి తిరిగాడు. ఆమె అలా నవ్వుతూనే ఇంటిని పరిశీలిస్తోంది. "ఊరికే అన్నాను మాష్టారూ! బలే భయమండి. న్యాయంగా మంచి వాళ్ళ కసలు భయమనేది ఉండకూడదు. కాని

వాళ్ళకే ఎక్కువ భయం. నేనలాంటిమాట విడిచి పెడతానని, నిజంగా అలా భావిస్తానని మీరు నమ్ము తున్నారా?.....అయితే ఇప్పుడు మీరే నన్ను అర్థం చేసుకోలేదన్నమాట!"

చెప్పుతూ ఇంటిలో ప్రవేశించింది శ్యామల. శ్రీహరికి నోట మాటరాలేదు. మాట్లాడినా లాభంలేదనుకున్నాడు. లోపల ఇల్లంతా కలయ చూస్తోంది శ్యామల. ఇంటిలో చెప్పుకోదగిన సామానుకూడా లేదు. అతి సామాన్యంగా ఉంది ఇల్లంతా. పైకి చూసింది. అన్నీ కన్నాలే. ఒకో రంధ్రంగుండా ఆకాశంకూడా కనబడుతోంది.

"వర్షంవస్తే ఇందులో మనుషులు ఉండ గలరా" అనుకుంది.

"చాలా విచిత్రంగాఉందికదూ మా ఇల్లు?" భావగర్భితంగా మాట్లాడాడు శ్రీహరి.

శ్యామల ఇవన్నీ వినిపించుకున్నట్లే లేదు. ఇల్లంతా తిరుగుతూ, ఇంటిలో ప్రతి వస్తువూ చూడటంలో నిమగ్నమై పోయిందామె.

అంతా అయినతర్వాత వచ్చి, "మరి వంట ప్రయత్నం" అంది శ్యామల. హోటలునుండి కారియర్ రప్పిస్తానన్నాడు శ్రీహరి. శ్యామల అంగీకరించలేదు. తనే వంట చేస్తానంది. శ్రీహరి చెప్పినా ఆమె వినిపించుకోలేదు.

మరి మాట్లాడకుండా వంటసామగ్రి, ఇతరకా కావలసినవన్నీ చూపించాడు. అతనికంతా ఆశ్చర్యంగా ఉందామె ప్రవర్తన. తనేమైనా మాట్లాడి సమాధానం చెబుదామంటే, ఆ అవకాశం రానివ్వకుండానే తన నోరు కట్టేస్తుంది ముందే. తను ఓడిపోతున్నాడు.

ఇప్పటివరకూ గంభీరంగా తనకూడా నడిచి వచ్చిన శ్యామల అప్పుడే ఇంత చలాగ్గా అయిపోయి, ఇంటిమనిషిలా పనులు చేస్తోంది.

శ్యామల స్థితిమంతురాలేనని తెలుసు శ్రీహరికి. కాని, అలాంటిభావాలు ఆమెలో అప్పుడూ చూడలేదు, ఈరోజు ఇప్పుడుకూడా చూడలేదు. ఆమె మనసు తనకు పూర్తిగా తెలుసు. తనను చూడటానికివచ్చి ఈ గుడిసెలో ఇలాంటి పనులమీద ఆసక్తి చూపుతోందంటే, శ్రీహరి ఏమీ వూహించుకోలేకపోయాడు.

కాస్సేపటికి వంట పూర్తిచేసింది శ్యామల. స్వయంగా తనే వడ్డించింది శ్రీహరికి. తర్వాత తనూ భోంచేసింది.

* * *

వాకిట్లో రెండు మంచాలు వేసుకుని చెరో మంచంమీదా కూర్చున్నారు ఇద్దరూ. పైన చంద్రుడు తెల్లగా నవ్వుతున్నాడు. చల్లని పిల్లగాలులు పూలచెట్లమీదనుండి పరుగెడుతూ, గిలిగింతలు పెడుతున్నాయి. ఆ వెన్నెల మధ్యలోకూర్చుంటే తనేదో క్రొత్తలోకంలో ఉన్నట్లనిపించింది శ్యామలకు.

"అబ్బ—ఎప్పుడూ ఇలా ఉండిపోతే" మనసులో అనుకుంది, కలల్లో తేలుతూ.

"ఈ ప్రకృతి ననుభవిస్తున్నవాళ్ళు ఎంత ధన్యులండి."

"ప్రకృతి అంటే అంతటికీ వర్తిస్తుందిగా. అందరూ అనుభవిస్తున్నారుగా దీనిని. ఇక్కడ వేరే ప్రకృతి ఏముంది?"

శ్రీహరి ఇంకా మాట్లాడదామనుకున్నాడు శ్యామల అడ్డు తగలకపోతే.

"బలే చెప్పారు! దేవుడు సృష్టించింది అంతా ప్రకృతే కావచ్చు. కాని, ఇక్కడున్న ప్రకృతి, పట్నంలో ఉంటుందా మాష్టారూ. పట్నానికీ, దీనికీ ఏమైనా పోలికఉందా? ఇక్కడున్న గాలి, ఇక్కడున్న హాయి పట్నంలో ఉంటుందా? ఇక్కడున్నది అసలు ప్రకృతి — పట్నంలో ఉన్నది కృత్రిమ ప్రకృతి. అక్కడ ఆనందమనేది ఉంటుందా! అంటే కొందరికి ఉండవచ్చు. ఏమో......నన్ను ఇలాంటి చోటనే ఉండమంటేనా, నా కింకేమీ అక్కర్లేదు" ఏదో మైకంతో చెబుతోంది శ్యామల తన్మయత్వంతో.

శ్రీహరికి నవ్వు వచ్చింది. 'ఎప్పుడూ పల్లె జీవితం అనుభవించలేదు కాబట్టి, శ్యామలకు అలా అని

"నీ అదృష్టం పండిందిరా! మీ అత్త చచ్చిపోయినదని పత్రికలో చూశాను."

"నిజమేరా. కాని ఏం లాభం. అంతతో ఇంతతో ముట్టచెప్పక పోతుందా అని ఆమె పెంచుతున్న వెధవ పిల్లుల్ని ఎనిమిదేళ్ళు నెత్తిన ఎక్కించుకున్నాను."

"ఇంతకూ మీ అత్త నీకేమిచ్చిం దేవిటి?"

"పిల్లుల్ని!"

ఎస్. స్వర్ణమాల (విజయవాడ)

పిస్తోంది' అనుకున్నాడు. ఆ సరదా యైనా మొదట్లోనే. తర్వాత ఉండదు. పల్లెప్రజలు పట్నంకోసం కలలు కనడం, పట్నంలోనివారు పల్లెజీవితం బాగుంటుందనడం మామూలే. క్రొత్తేమీ కాదు. ఈ విరుద్ధ భావాలు మొదటినుండీ ఉన్నవే.

శ్యామలకుమాత్రం ఏమీ సమాధానం చెప్పలేదు శ్రీహరి. హఠాత్తుగా, శ్యామల గురించి తెలుసుకోవాలని గుర్తువచ్చింది.

ఆమె కనబడినప్పటినుండీ తనకు అనుమానంగానే ఉంది. 'పెళ్ళయిందా' అని తను అడగనైనా అడక్కుండా తనే 'నాకు పెళ్ళయింది' అని చెప్పింది. ఆ ముక్క చెప్పేసి, తర్వాత మరి మాట్లాడలేదు. అప్పటినుండీ శ్యామలను పూర్తిగా అడుగుదామనే అనుకుంటున్నాడు. కాని, తనకు తెలియని భయమో, లేక సంకోచమో అడగకుండా చేస్తోంది. శ్యామలకు పెళ్ళయినట్లుకూడా కనబడటంలేదు.

శ్రీహరి మెదడులో దారీ, తెన్నూలేని ఆలోచనలు వస్తున్నాయి. "నిన్ను గురించి చెప్పేవుకాదు శ్యామలా! మీ అత్తవారు—" ఇంకా ఏదో అనబోయాడు, ఆమె వంక చూసాడు. వెన్నెల్లో తెల్లగా మెరుస్తున్న ఆమెముఖం వాడిపోయి, క్రిందికి వంగిపోయిందది. శ్రీహరి చాలా ఆశ్చర్యపడ్డాడు.

"ఈ వాతావరణం బాగుంది మాష్టారూ" తల కొద్దిగా పైకి ఎత్తి అంది. ముందున్న ప్రసన్నత ఆమెముఖంలో లేదు.

"బాగానే ఉందికాని.....మీఆయనేం చేస్తారు?" శ్రీహరి భయపడుతూనే అన్నాడు. సమాధానం కోసం చూస్తున్నాడు.

శ్యామల కుంచించుకుపోతోంది ఇంకా.

"నే నిక్కడ ఉండటం యిష్టంలేదా మీకు? దయచేసి ఆ విషయాలేమీ అడక్కండి నన్ను."

గతుక్కుమన్నాడు శ్రీహరి. అతనికంతా అయోమయంగా ఉంది. అత్తవారి విషయం ఎత్తితే చాలు బాధ పడుతోంది. ఆ విషయం అడగవద్దంటోంది. ఏమిటి కారణం?—ఇష్టంలేని పెళ్ళి చేసారా?

దాంపత్యం సరిగా జరగడంలేదా? అతను మంచి వాడుకాదా?

అసలు కారణం తెలియకుండా ఎన్ని ప్రశ్నలు మాత్రం వేసుకొని ఏం లాభం? ఆవిషయంలో ఆమెను అడగకూడదనుకున్నాడు శ్రీహరి.

"గాలి బాగా వీస్తోందండి మాష్టారూ" శ్రీహరి ఆలోచనలకు అంతరాయం కలిగింది.

"ఈవేళేకాదు. సంవత్సరం పొడుగూనా ఇదే హాయి ఉంటుం దిక్కడ."

"అదృష్టవంతులు మీరు. దానికి కూడా పెట్టి పుట్టాలి."

"ఏమిటే శ్యామలా నిరాశగా మాట్లాడుతున్నావు. ఇప్పటివరకూ తమాషాగా మాట్లాడావు. మరలా, ఇప్పుడే అంత బేలగా మారిపోయావేమిటి?" ఆమె విచారము తనకు తెలిసినా, ఆమెను సంతోషపర్చాలని అన్నాడు.

"ఆకాశంలో మబ్బులున్నాయండి" మోచేతి మీద ఆనుకుని మంచంమీద పడుకుంది శ్యామల.

"అవును మబ్బులుంటాయి. వర్షం కూడా రావచ్చు. ఈ మే, జూన్ నెలల్లోనే తొలకరివానలు పడతాయి—ఫర్వాలేదు వర్షంవస్తే లోపలకు వెళ్ళవచ్చు" అలా అన్నాడేగాని, 'వర్షమొస్తే అంతా వర్షం లోపల ఉండలేము' అనిమాత్రం అనలేక పోయాడు.

"నాకు నిద్రవస్తోంది పడుకుంటాను" అని అనేసి, మామూలుగా పడుకుని నిద్ర కుపక్రమించింది శ్యామల.

* * *


"మాష్టారూ! మాష్టారూ! లేవండి వర్షం"

మంచందగ్గరకువచ్చి, కంగారుగా శ్రీహరిని లేపుతోంది శ్యామల. నిద్రమత్తునుండి ఉలిక్కి పడిలేచాడు శ్రీహరి. అర్థమైం దతనికి. అప్పటికే వర్షపు జల్లు ఎక్కువైంది. శ్యామల కొద్దిగా తడిసింది.

"వర్షపు చినుకు లంత మోపైనా మీకు మెలకువ రానేలేదు."

"అనుకున్నట్లుగానే వచ్చిందే వర్షం!" మంచంతం

చెమటకాయలను పోగొట్టుటకు ప్రత్యేకమైన సబ్బు మరియు పౌడరు...



జాన్సన్స్ ప్రిక్లీ హీట్

సోప్ మరియు పౌడర్

సౌమ్యమైన మరియు రోగక్రిములను అడ్డే జాన్సన్స్ ప్రిక్లీ హీట్ సబ్బు చెమటకాయల వలన కలుగు బాధకు కారణమైన చర్మముమీది సూక్ష్మ రంధ్రముల మూసుకొని పోవుటను అడ్డును... పేలిన చర్మమునకు వెంటనే ఉపశమనము కలిగించును! సౌమ్యమైన మరియు గుణకారియైన జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడరు చెమటకాయలనుండి వెంటనే ఉపశమనము కలిగించును... మిమ్మల్ని రోజంతా చల్లగా, సౌఖ్యముగా ఉంచును!

జాన్సన్ & జాన్సన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

తీసుకొని ఇంట్లోకి పరుగెత్తాడు శ్రీహరి. వర్షం ఎక్కువైంది. మంచం ఇంట్లోవేసి—ఇంట్లో సామా నంతా సర్ది, బయటకు వచ్చాడు.

వర్షంలో తడుస్తూ, బయటవున్న రెండో మంచం పట్టుకురావటానికి ప్రయత్నిస్తోంది శ్యామల. ఆమె పూర్తిగా తడిసిపోయింది.

"అబ్బా, వచ్చెయ్ శ్యామలా ఆ మంచం తడిసి పోయింది."

పరువెత్తుకెళ్ళి, ఆ మంచాన్ని అరుగుమీద పడేసి, శ్యామలను జబ్బ పట్టుకొని లోపలికి లాక్కుపోయాడు

"నిన్నెవరు పట్టమ్మన్నారు మంచం. ఎందుకు తడిసిపోయావు అనవసరంగా?" శ్రీహరి కొద్దిగా కోప్పడుతూ మాట్లాడాడు.

వర్షం, గాలి ఎక్కువయ్యాయి.

ప్రక్కగదిలోకి వెళ్ళి బట్టలు మార్చుకుంది శ్యామల. ఆమె వణికిపోతోంది. ఇప్పటివరకూ, ఆమె ఎప్పుడైనా వర్షంలో తడిసిందో లేదో తెలియదు. బహుశా ఎప్పుడూ ఒంటిమీద ఒక్క వానచినుకు కూడా పడి ఉండదు. ఈరోజున మొదటిసారిగా వర్షంలో తడిసి, అనుభవంలేక గడగడా వణుకు తోంది చలిలో.

ఇల్లంతా వర్షం. కొన్నిచోట్ల బయట కురుస్తున్నట్లే కురుస్తోంది వర్షం. ఒక గోడమూలకు వర్షం పడనిచోటుకు లాగాడు మంచాన్ని.

శ్యామల కేదో భయంగా ఉన్నట్లుంది ఈ వాతావరణం. ఉరుములు, మెరుపులు తీవ్రంగా ఉన్నాయి. గాలి హోరుమని శబ్దంచేసుకుంటూ వీస్తోంది.

ఆమె వణుకుతూ శ్రీహరిచెయ్యి పట్టుకొని ప్రక్కనే నిలబడింది.

అకస్మాత్తుగా మారిన ఈ వాతావరణానికి శ్రీహరి బాధపడ్డాడు. 'ఈవేళనే, శ్యామల వచ్చినరోజునే ఎందుకిలా జరగాలి' అనుకున్నాడు. శ్యామల బాధ పడుతోందేమో! 'ఎందుకొచ్చానా ఇక్కడికి' అని తనను తాను తిట్టుకొంటుంది బహుశా. తీసికొచ్చి నందుకు తనను కూడా తిట్టుకోవచ్చు. వర్షంలో తడిసింది, జ్వరంగాని రాదుకదా!

అర్థంలేని ఆలోచనలన్నీ వస్తున్నాయి శ్రీహరికి.

"నాకేమిటో భయంగాఉంది మాష్టారూ" శ్రీహరి నానుకునే అంది. బయట ఉరుముతున్న ఉరుములకు ఆమెగుండె దడదడలాడుతోంది. శ్రీహరి కూడా ఆమెభయాన్ని పోగొట్టటానికి ప్రయత్నిస్తున్నాడు.

ఫెళఫెళమని ప్రళయం వచ్చినట్లు పెద్ద ఉరుమొకటి వచ్చింది. శ్యామల అమాంతంగా శ్రీహరి గుండెలకు అంటుకుపోయింది. ఆమె రెండు చేతులతో అతనిని చుట్టేసింది. ఆమె గుండె ఆగిపోతుందేమోనన్నంత భయంపడింది. పెద్దగా ఉచ్ఛ్వాస నిశ్వాసాలు విడుస్తూ వణుకుతోంది.

"భయపడకు శ్యామలా! ఎక్కడో పిడుగుపడి ఉంటుంది" ఆమెను అనునయిస్తూ అన్నాడు. తనకు కూడా భయమేసింది అంత శబ్దానికి.

ఎంతలో ఎంత మార్పు తెచ్చిందో ప్రకృతి! నిన్న సాయంకాలానికి ఎంతో ఆహ్లాదంగాఉన్న వాతావరణం, 5, 6 గంటల్లో ఎంత భీకరమైపోయిందో! ఊహకందని మార్పు వచ్చింది కొన్ని గంటల్లో!

తొలకరి వానలు

శ్రీహరి శ్యామలచేతుల్ని విడిపించబోయాడు. ఆమెచేతు లలానే బిగిసిఉన్నాయి. అతనికి సాధ్యం కాలేదు. ఆమె గుండె ఎంత కంగారుగా కొట్టుకుంటోందో అతనికి స్పష్టంగా తెలిసింది.

శ్యామల స్పర్శ అతనికి క్రొత్తగాఉంది.

పెద్దగాలితెరవచ్చి, దీపాన్ని ఆర్పేసింది. చీకటిలో అయోమయంగాఉంది. శ్యామల చేతుల్లోనుండి బయటపడలేక పోతున్నాడు శ్రీహరి.

శ్రీహరి భయం ఒకటి—శ్యామల భయం ఒకటి.

"మాష్టారూ" కొద్దిగా చలించింది శ్యామల. మరలా వెంటనే అతనిని కావలించుకుంది. వెంటనే గట్టిగా ముద్దుపెట్టుకుంది.

క్షణంలో జరిగిపోయిన ఆవేశ ప్రేరేపణది. శ్రీహరి స్థాణువులా అలా నిలబడిపోయాడు. అంత కన్నా, అతనేమీ చేయలేకపోయాడు.

వర్షపునీరు ఇద్దరిమీదా పడింది పైనుంచి. గబుక్కున విడిపోయి ప్రక్కకు తప్పుకున్నారు. ఆకాస్త ఖాళీ కూడా ఉంచకూడదని కాబోలు అక్కడ కూడా కురుస్తోంది వర్షం.

ఆ వర్షమలా వచ్చినందుకు శ్రీహరి చాలా సంతోషించాడు. లేకపోతే తనేమైపోయేవాడో ఊహించుకుని వణికిపోయాడు.

వర్షం అక్కడపడి చాల ఉపకారం చేసింది ఇద్దరికీ. శ్రీహరి దీపం వెలిగించాడు. అది మిణుకు మిణుకుమంటూ వెలుగుతోంది ఊగుతూ.

కాస్సేపటికి గాలి, వర్షం పూర్తిగా తగ్గిపోయాయి. అంత హఠాత్తుగా తగ్గిపోయాయేమిటా అని ఆశ్చర్యపడింది శ్యామల. క్షణంలో వాతావరణం మారి, బయట వెన్నెల కనిపించింది.

శ్రీహరి బయటనున్న మంచాన్ని తెచ్చుకున్నాడు లోపలికి. ఇద్దరూ మాట్లాడుకోలేదు. శ్యామల మంచం బాగానేఉంది. పడుకుని నిద్రపోయింది. శ్రీహరి ఆతడిమంచంమీదనే ఒరిగాడు. చాలాసేపటికీ గాని నిద్రపట్టలేదు.

తెల్లగా తెల్లవారిపోయింది.

మత్తుగా వళ్ళు విరుచుకుని కళ్ళు తెరిచాడు శ్రీహరి. చాలా వెలుగు వచ్చేసింది. శ్యామల మంచాన్ని చూసాడు.

మంచంమీద శ్యామలలేదు.

గుండె దడదడలాడింది క్షణంసేపు. ఎందుకో అతనికే తెలియదు. 'నాకంటే ముందే లేచి ఉంటుందా' అనుకుంటూ, త్వరగా లేచి, ప్రక్కగదిలో చూసాడు. బయటకువచ్చి చూసాడు.

ఎక్కడాలేదు శ్యామల.

"శ్యామల వెళ్ళిపోయిందా!" శ్రీహరి లోపలకు వెళ్ళాడు మరలా. గదిలో ఆమెపెట్టె లేదు. ఆమె పడుకున్న మంచందగ్గరకు వెళ్ళాడు. మంచంమీద మడతపెట్టి ఉంచిన కాగితం కనిపించింది. చేతుల వణుకుతో కాగితాన్ని విప్పిచదివాడు.

"మాష్టారూ!"

వెళ్ళిపోతున్నాను మీకు కనబడకుండా. క్షమించండి. మీరు క్షమించకపోతే, ఇక నన్నెవరూ క్షమించలేరు. తెల్లవారి లేచి నాముఖం మీకు చూపించ కూడదనే వెళ్ళిపోతున్నాను.

జీవితంలో అందరూ అదృష్టవంతులు కాలేరు. అలా అయితే, తెల్లవారుఝామునలేచి, ఇంత ఉత్తరం వ్రాసి వెలుగురాకుండా వెళ్ళిపోయే అవసరం నాకు రాదు.

బండి దిగిందిమొదలు—మీరు నన్నూ, నా పరిస్థితినీ తెలుసుకోవాలనే చూస్తున్నారు. ఎంత ఆత్రంగా నన్ను అడిగారో కూడా నాకు తెలుసు—ఊహించుకోగలను మీ మనస్సును. కాని, మీరు తెలుసుకోలేకపోయారు. ఈ క్షణంవరకూ నా స్థితి మీకు తెలియదు. నే నుండగా నా స్థితిమీకు తెలియకూడదనే మీకు నేనేమీ చెప్పలేదు. 'నాకు పెళ్ళయింది' అని నాకు నేను చెప్పుకున్నప్పుడు మీ ముఖంలోని భావాలను నేను గ్రహించాను. ఆ వెనక నేనెంత బాధపడ్డానో, ఏ నిస్పృహ నన్నావరించిందో—అది మీకు తెలియదు. నన్ను మీరు అర్థంచేసుకోగలరని తెలుసు నాకు. కాని, 'శ్యామల ఇంత గడుసైపోయిందేమిటా' అని తప్ప, అంతకన్నా వేరే ఆలోచించటానికి అవకాశంలేదు మీకు. మీ కేమీ తెలియనప్పుడు మీరు మాత్ర మేం చేస్తారు!

"ఎప్పటినుండో ఊహించుకుంటూ, చక్కగా నిర్మించుకున్న స్వర్గంలోనుండి కొందరిని బయటకు నెట్టేస్తూ ఉంటారు మనుష్యులూ, విధీ కలిసి. అలాంటి నిర్భాగ్యురాల్ని నేను.

నాగురించి ఎక్కువ ఏమీ వ్రాయకూడదు. మీ గురించితప్ప, నే నింకేమీ ఆలోచించేదాన్ని కాదా రోజుల్లో. మీనుంచి విడిపోతానా అనే ఆలోచన కూడా రాలేదు నాకెప్పుడూ. కాని, మన మూహించుకొన్నవి ఎప్పుడూ నెరవేరవని తెలిసింది తర్వాత—మీరు వెళ్ళిపోయినతర్వాత ఆ సత్యం తప్ప నాకింకేమీ తెలియలేదు.

హృదయమంతా చీకటైపోయింది. జీవితంలో సుఖపడే దేముంటుంది? కొన్ని విషయాల్లో ఎంత మంచివారనిపించుకొన్నా, ఇంకొన్ని విషయాల్లో చాలా నీచంగా ఆలోచిస్తారు కొందరు. మా నాన్నగార్ని చాలా గౌరవిస్తారు మీరు. నావిషయంలో మాత్రం ఆయన చాలా నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించారు. ఎందుకో నాకు ఇప్పటికీ తెలియదు.

పెళ్లి అనే పేరుతో నన్ను తీసికెళ్లి గుండెజబ్బు మనిషికి అంటగట్టారు. ఆస్తికి ఆశపడా? కట్నం ఇవ్వలేకా! లేక నాకు వరుడెక్కడా దొరక్కా?—ఏమో నాకది పెళ్ళి అనిపించలేదు. బానిసగా నన్ను అమ్మారేమో ననుకున్నాను. కాని, అదైనా నిలిచిందా! పెళ్ళిరోజున సరే, ఆయన్ను చూడనేలేదు. తర్వాతకూడా ఆయనముఖ మెలా ఉంటుందో చూడలేదు. పెళ్ళయినరాత్రే గుండెజబ్బు హెచ్చయిందని ఆసుపత్రికి తీసుకుపోయారు. మూడోరోజున చనిపోయారని కబురువచ్చింది. 'భర్త చనిపోయారట' అనే ఊహమాత్రం మిగిలిపోయింది నాకు.

ఇదీ మాష్టారూ నా అదృష్టం.

జరిగిపోయినతర్వాత కన్నీరుకార్చేవాళ్ళు చాలా మంది ఉంటారు. మా నాన్నమాత్రం బాధపడినట్లు గ్రహించాను. బహుశా అప్పుడు తెలిసిందేమో. "అమ్మాయి జీవితం నాశనం చేసాను' అని అంటున్నారప్పుడు. 'శ్రీహరిలాంటి అబ్బాయి పువ్వుల్లోపెట్టి పూజించుకోవలసిన అమ్మాయిని, చేతులారా గొంతు నులిమాను" అని కూడా అన్నారేమో!

తొలకరి వానలు

ఇదీ నా జీవితం. నే నిప్పుడు విధవనే నంటారా మాష్టారూ! మిమ్మల్ని అడగటం పొరపాటు. నేను విధవను. అలా శాసించింది సంఘం. మెళ్ళో మంగళ సూత్రం మూడురోజులే ఉంది. తర్వాత పోయింది. బొట్టు లేదు. అవును. నేను విధవనే.

రాత్రి తొలకరివానల పుణ్యంవలన నేను రక్షించ బడ్డాను. లేకపోతే క్షణికావేశంలో నాశనమైపోయే దాన్నేమో. మీకున్న నిబ్బరం నాకు లేకపోయింది. మీలో ఇంత మంచి గుణముందని రాత్రే గ్రహించ గలిగాను. ఆవేశానికి హద్దు పెట్టగలిగారు. నే నిప్పుడు సిగ్గుపడుతున్నాను.

ఇక వ్రాయలేను మాష్టారూ. మీకు ఉద్యోగం వస్తుంది. మంచి సుగుణవంతురాల్ని పెళ్ళిచేసుకొని సుఖపడండి. భవిష్యత్తంతా మీకు వెన్నెలే. ఎప్పుడూ, ఆఖరిశ్వాస విడిచేవరకూ నేను కోరుకునేది మీ సుఖమే. శ్యామలను మనసులోకి రానివ్వకండి.

సెలవు మాష్టారూ! ఇట్లు,
శ్యామల.

బుఱ్ఱ వేడెక్కిపోయింది శ్రీహరికి. కళ్ళంట నీళ్ళు కారుతున్నాయి. తనస్థితి తను గ్రహించుకో లేకపోయాడు. చేతిలోని ఉత్తరం క్రిందపడిపోయింది.

'శ్యామలా' అంటూ బయటకు పరుగెత్తాడు.

పరుగెత్తుతున్నాడు స్టేషనుకి. ఎక్కడో కొట్టిన ఏడుగంటలు వినిపించాయి. శ్రీహరి పరుగు హెచ్చించాడు.

ఇంకో పదినిమిషాల్లో బండి వెళ్ళిపోతుంది. అందుకోగలడా? బండి దాటిపోతుందేమో! శ్యామలను అందుకోగలడా!

శ్రీహరి పరుగు హెచ్చించాడు. రైలును అందుకోవాలి. ఆయాసంగా రొప్పుతూ పరుగెడుతున్నాడు 'కూ' అని రైలుకూత వినిపించింది. ఇంకెంతో దూరంలేదు స్టేషను.

స్టేషనుదగ్గర కొచ్చేసరికి ఆఖరికూత కూసింది రైలు.

గేటులోంచి సరాసరి దూసుకుంటూ ప్లాట్ ఫారమ్మీదకు వెళ్ళిపోయాడు శ్రీహరి. అప్పటికే బండి బయలుదేరింది. అయినా ఎక్కాలి. ముందుకు పోతున్నాడు కదిలిపోయిన బండికోసం.

వెనకనుండి నాలుగు చేతులు బలంగా ఆపు చేసా యతన్ని.

"ప్రాణాలు పోతాయయ్యా" ఎవరో అన్నారు ప్రక్కనుండి.

"లేదు— విడిచిపెట్టండి నన్ను" శ్రీహరి రొప్పుతున్నాడు.

"ఇంకో బండి ఉంది. దానికి వెళ్ళవచ్చు."

"వీల్లేదు. దాటిపోతుంది" విడిపించుకోడాన్కి ప్రయత్నించాడు.

"ఏం భయపడకు. ఆ బండి ఎక్కించి గమ్య స్థానం చేర్చే బాధ్యత నాది. సరా" భరోసాఇచ్చి గట్టిగా పట్టుకున్నా డాయన.

"ఆ బండికా!......వెళ్ళమంటారా?" పిచ్చిగా గొణుక్కున్నాడు శ్రీహరి.

రైలు దూరంగా కూతవేసుకుంటూ వెళ్ళి పోయింది. ★

వేడి కన్నీటిధారలు ప్రవహించాయి. ఆ ధోరణి గమనించి దీపం ఇంకా తగ్గిపోయి ఏదో తీవ్రంగా ఆలో చిస్తూన్నట్టు సన్నగా వెలిగింది. అప్పటికి ఆ గుహలో అలుముకున్న పొగ బాగా తగ్గిపోయింది. నోకోమిస్ ఆ అదును కనిపెట్టి బతి మాలుకో బోతున్నట్టు దీపానికి బాగా దగ్గరిగా వెళ్ళింది. ఎంతో దిగులు పడుతున్నట్టు అభినయిం చింది. ఊపిరి బిగ బెట్టి శక్తి కొద్దీ గట్టిగా ఉఫ్ అని ఊదింది. దానితో అదీపం ఒక్క గావుకేక పెట్టి ఆరిపోయింది!

నోకోమిస్ 'బతుకు జీవుడా!' అనుకుని హాయవాతాని గట్టిగా గుండెకద్దుకుని ఒక్క అంగలో ఆ గుహాద్వారం దగ్గిర వాలిపోయింది! కాని దాని తలుపెవరో అవతల గట్టిగా బిగించారు! నోకోమిస్ శక్తి కొద్దీ దబదబా తలుపు తట్టింది! కాని అది తెరుచుకోలేదు! అంతలోనే పెద్ద గద్దింపు వినబడింది:

'ఎవరు నువ్వు? ఎందుకు వచ్చావీ గుహలోకి?

'నే నెవరినయితే నీకేం? ముందు తలుపు తియ్యి?'

'ఓహో! అలాగా! నే నెవరినో తెలుసునా?'

'ఎవరు నువ్వు!''

'ఈ గుహనాదే! నా గుహలోకి వచ్చి ఆదీపం కళ్ళుగప్పి ఉఫ్ అని ఊదేసి పిల్లవాణ్ణి తీసుకు పోవడాని కెన్నిగుండెలు ఉన్నాయి నీకు! నే నెవరినో తెలుసునా? బ్రహ్మరాక్షసిని! జాగ్రత్త!'

ఆపైన నోకోమిస్‌కి మరి నోట మాట పెగలలేదు! నాలిక పిడచ గట్టుకుపోయింది! ఆ నాటితో బ్రహ్మ రాక్షసి చేతుల్లో తనకి హాయ

హయవాతా అద్భుతగాథ

25—వ పేజీ చూడండి

వాతాకి ఆయుర్దాయం మూడిందని నిశ్చయించుకుంది. అయినా ఎలాగో అలాగో అలాగ ధైర్యం చిక్కబట్టు కుని—

'నావల్ల పెద్ద పొరబాటే జరిగి పోయింది. ఏం చెయ్యను! ఒక్క క్షణ మయినా పసివాణ్ణి విడిచి పెట్టి

ఒక సైనికాధికారికి రాజధాని కంటే యుద్ధరంగమే నయమని పించింది.

"రాజధాని జీవితం మీ కెలా ఉంది?" ఒకరోజున విందుకు పిలి చిన పెద్దమనిషి అతణ్ణిఅడిగాడు.

"ఏం జీవితమండీ! యుద్ధ రంగమే నయం. ఇక్కడ మిత్రు లెవరో, శత్రులెవరో తెలుసు కోటం మహాకష్టంగా ఉంది!" సైనికాధికారి మనసులో మాట చెప్పేశాడు.

పి. సోమయాజులు (కాకినాడ)

ఉండలేక ప్రాణాలకి తెగించి ఇంతటి సాహసం తల పెట్టాను! చిట్ట చివరి కిలాగ నీకు పట్టుబడి పోయాను! పోనీలే! నీ ఇష్టం వచ్చినట్టే చేస్తాను. తలుపుతియ్యి!' అంది.

'హాయవాతాని ఇక్కడ విడిచి పెట్టి వెళ్ళిపోతావా?' మళ్ళీ గొంతెత్తి గర్జించింది బ్రహ్మరాక్షసి!

'అలాగే!'

'మాట తప్పావంటే జాగ్రత్త! నిన్ను నిలువునా చీల్చి రక్తం కళ్ళ చూస్తాను!'

'మాట తప్పను లే! హాయ వాతాని నీకే అప్పగించి వెళ్ళి పోతాను లే! వాడు ఎక్కడున్నా సరే! పదికాలాలపాటు చల్లగా ఉంటే చాలు! నాకదే పదివేలు!'

బ్రహ్మరాక్షసి ఆ సమాధానం విని నెమ్మదిగా తలుపు తెరిచింది. నోకోమిస్ గుహదాటి అవతల అడుగుపెట్టి—

'ఇదిగో! నేనన్నమాట అక్షరాల నిలబెట్టుకుంటున్నాను.హాయవాతాని తీసుకో! కాని ఒక్కమాట! వాణ్ణి మెల్లిగా లేపి పలకరించి ఒక్క ముద్దు పెట్టుకుని నీ చేతికిచ్చి తిన్నగా నా మేడలోకి వెళ్ళిపోతాను! అంత వరకు కొంచెం ఓపికపట్టు! ఇకమళ్ళీ ఎప్పుడు ఇక్కడికి రాను లే!' అని ప్రాధేయపడింది.

నోకోమిస్ మాటలు విన్నతరు వాత బ్రహ్మరాక్షసికి కూడా కొంత జాలి కలగకపోలేదు. 'కన్న మమ కారం కన్న పెంచిన మమకారం గొప్పది! నోకోమిస్ హాయవాతాని చిన్నప్పటినుంచి పెద్దవాణ్ణి చేసింది. ఆపైన వాడు నోకోమిస్ కన్న కూతురు వెనోనా కొడుకు! పోనీ ఒక్కముద్దు పెట్టుకొని పలక రిస్తే ఏం పోయింది!' అనుకుంది. కాని పైకిమాత్రం—

'అయితే తొరగాకానీ!'అని విసు క్కుంది. నోకోమిస్ హాయవాతా నుదుటిమీద ముద్దులు కురిపించి నెమ్మదిగా మేలుకొలిపింది. వాడు కళ్ళు తెరిచీ తెరవడంతోనే 'అమ్మమ్మా!' అని పిలిచి చేతు లతో ఆమెమెడ గట్టిగా కౌగలించు కున్నాడు. నోకోమిస్ రెండు చెక్కిళ్లమీద వేడివేడి కన్నీళ్ళు జలజలా రాలాయి. పాపం బ్రహ్మ

రాక్షసి కళ్ళుకూడా కొంచెం చెమ్మగిలక పోలేదు. అంతలోనే ఆమె ముఖం ఇంకొక్క పక్కకి తిప్పవేసుకుని చిటికెనవేలితో కళ్ల నీళ్ళు తుడుచుకుంది.

అంతలోనే నోకోమిస్ కాలి కొద్దీ పరుగు లంకించుకుంది! బ్రహ్మరాక్షసి అది కనిపెట్టి గావుకలతో ఆమె వెంట పడింది!

అప్పటికప్పుడే నోకోమిస్ ఆ అడవిలో చాలాదూరం పరిగెత్తింది. ఆ పైన ఆ భూతవైద్యుడు ఉపదేశించిన మంత్రం అదేపనిగా పెద్దగా ఉచ్చరించడం మొదలు పెట్టింది.

బ్రహ్మరాక్షసి అలాగే నోకోమిస్ వెంటపడి పరిగెడుతూంది. కాని ఆ మంత్రాక్షరాలు చెవికి పడగానే ఆమె నవనాళ్ళు కుంగిపోయాయి. క్రమక్రమంగా ఎంతగా ప్రయత్నించినా ఒక్క అడుగు వెయ్యడమే గగనమయిపోయింది. మరి పరిగెత్తడం మానేసి గొంతెత్తి అరుస్తూ తానున్నచోట కుప్పగా కూలిపోయింది.

అప్పటికప్పుడే నోకోమిస్ తన మేడ సమీపించింది. గిరుక్కున వెనక్కి తిరిగిచూసి బ్రహ్మరాక్షసి తన వెంట పరిగెత్తలేక కుప్పగా కూలపడిన సంగతి పసిగట్టింది. మరి భయం లేదనుకుని తిన్నగా తన మేడలోకి వెళ్ళిపోయింది. హాయవాతాని ఎంతో ఆప్యాయంగా ఉయ్యాలలో పడుకోపెట్టింది.

అంతలోనే ఆ భూతవైద్యుడు అక్కడికివచ్చి 'చూశావా! నా మంత్రమహిమ' అన్నాడు. నోకోమిస్ అతనిని అనేకవిధాల అభినందించింది. ఒడిలో దోసిళ్ళ కొద్దీ రత్నాలు గుమ్మరించింది. భూతవైద్యుడు ఆ బహుమతులతో ఆనందం పట్టలేక ఎగిరి గంతేశాడు.

హాయవాత్రా అద్భుతగాథ

"నోకోమిస్ ఇంత హాయవాతాని ఆ బ్రహ్మరాక్షసి ఏమి చెయ్యలేదు! ఒక రక్షరేకు మీద నేను చెప్పిన మంత్రం చెక్కించి మెడలో కట్టావంటే అది వాడివైపయినా తేరిపార చూడలేదు! ఇంతే కాదు! ఆ మంత్రాక్షరాలు నీ మేడ సింహద్వారంమీద రాయించావంటే ఆ బ్రహ్మరాక్షసి ఇక ఇటువైపే రాలేదు."

"భూమికీ సూర్యునికీ మధ్య ఉన్న దూరమెంత?" ఉద్యోగం కోసం వచ్చిన యువకుణ్ణి అధికారి అడిగాడు.

"దూరమెంతో నాకు ఖచ్చితంగా తెలియదుగాని, నా ఉద్యోగం నేను సక్రమంగా చెయ్యటానికి సూర్యునివల్ల ఇబ్బంది కలగదనిమాత్రం గట్టిగా చెప్పగలను" యువకుడు తొణకకుండా సమాధానం చెప్పాడు.

అధికారి అతడికి ఉద్యోగం ఇచ్చాడు!

సి. కుసుమాదేవి (చీరాల)

నోకోమిస్ అక్షరాల అతడు చెప్పినట్టు చేసింది. అయినా హాయవాతాని ఎప్పుడు వెయ్యికళ్లతో కనిపెట్టి చూసింది. ఆ తరవాత హాయవాతాకి ఎన్నెన్నో వింత సంగతులు చెప్పింది. వాణ్ణి ఎత్తుకుని ఆకాశంలో పెద్దపెద్ద నక్షత్రాల అనుపానులు, పుట్టు పూర్వోత్తరాలు అన్నీ చెప్పింది. ఒకనాడు హాయవాతాని ఎత్తుకుని మేడ వెనకాల ఉద్యానవనంలోకి వెళ్లింది.

హాయవాతా కళ్లు పెద్దవి చేసి 'అమ్మమ్మా! ఆకాశంలో అదేదో పెద్ద రత్నాల వంతెనలాగుంది! అదేమిటి?' అన్నాడు.

'రత్నాలవంతెన కాదురా! నాయనా అది!'

'మరేమిటి'

'మన తోటలో రకరకాల రంగుల పువ్వులు, ఎర్రకలువలు, తెల్లవారేసరికి వాడిపోతాయి తెలుసునా!'

'అవునవును! ఆ తరవాత అవ్వన్నీ ఏమయిపోతాయి!'

'ఆ వాడిపోయిన పువ్వులన్నీ ఆకాశంలోకి ఎగిరి వెళ్ళిపోయి మళ్ళీ వికసించి అలాగ వంకరగా నిలబడి తళతళా మెరుస్తాయి.'

'అయితే అది రత్నాల వంతెన కాదా?'

'కాదు'

'మరి దానిపేరు?'

'ఇంద్ర ధనుస్సు'

'అమ్మమ్మా! ఆ పువ్వులన్నీ కోసుకోవాలని ఉంది! నన్నక్కడికి తీసుకు వెళ్ళవూ?'

'అమ్మో! అప్పుడే! ఇంకా కొంచెం పెద్దవాడవయ్యాక తప్పకుండా అక్కడికి తీసుకు వెడతానులే!'

ఆ తరవాత క్రమక్రమంగా హాయవాతా ఇంకా పెద్దవాడయ్యాడు. సాముగరిడీలు, కత్తి యుద్ధాలు, విలువిద్య, అన్నీ నేర్చుకున్నాడు. హాయవాతా కప్పటికి ఇరవై ఏండ్లు నిండాయి. ఆ రోజుల్లో అతడు ఆ ప్రాంతంలో అంతట మరి అంతటి మహాబలశాలి లేడనిపించుకొన్నాడు!

(ఇంకా ఉంది)

విడీ విడని చిక్కులు

23-వ పేజీ తరువాయి

జనంగారి పెద్దమ్మచెల్లెలు ఆవలించడం.... "రామా! రామా" అనడం ఎవరేనా వినేవాళ్ళుంటే వినవొచ్చు.

నిర్మల తనగదిలో పాఠాలతో కుస్తీపడుతున్నది. ఒథెల్లో శీలంగురించి ఆమె ఇంగ్లీషులో కంఠతా పట్టేందికి తాపత్రయం పడుతూంది. కాని ఒథెల్లో గురించి ఆమెబుర్రలో అనేకరకాలయిన ఆలోచనలు, తెలుగులో, ప్రవేశించి అల్లరిపెడు తున్నాయి.

నిర్మల ఎలక్ట్రిక్‌దీపందగ్గర చదవడం లేదు. పది గంట లవగానే దీపం ఆర్పవల్సిందే. అది అద్దెకున్న వాళ్లకు పరిపాటి.

అథవా మరోగంట దీపం వుంటే సూర్యం కాని నరసమ్మగారు కాని ఊరుకున్నా తతిమ్మా సమాజం మాత్రం వూరుకోదు.

దాని కత్తికి రెండువేపులా వాడి. "చదువుల సరస్వతి! అబ్బ! తెల్లవార్లూ చదివి వుద్ధరిస్తుందట్రా లోకాన్ని" అంటుంది.

"అదే, యిదో యిలా, కాలువలై పారుతోంది" 'అని సణుగుతుంది.'

"తాను చదువుకుంటే మరోరు గవ్వలాడు కుంటారు. అద్దెకున్నప్పుడు అందరూ ఒకటే.... తన సొంత యిల్లా! సొంతమీటరూ అయితే తనయిష్టం .... అత్తరుదీపా లెట్టమను...." అని నరసమ్మగారి దగ్గర ఫిర్యాదు రూపంలో దులిపేస్తారు కొందరు.

వీధి తలుపుచప్పుడు వినిపించింది నిర్మలకి.

వడవలోవున్నది, తనగదే గనక టకటక విని షిస్తున్నది.

నిర్మల లేచింది. తీద్దునా మానుదునా? అని.... కాని అంతలో ఆమెకి అదివరకు విన్న వుదంతం ఒకటి జ్ఞాపకం వచ్చింది.

ఒకసారి ఇలాగే నిరంజనంగారి కోడలు ఒక రాత్రివేళ తలుపుచప్పుడు విని, తెరచిందట. ఇప్పుడు నిర్మలగదిలోవుండే స్టూడెంటు తలుపు తెరవగానే మీదపడ్డాడట. అది జరిగి ఆర్నెళ్ళు అంతే!

కలగంటున్న రాజ్యలక్ష్మి వులిక్కిపడి లేచింది.

ఆమెకి కూడా వినిపించింది' 'టకటక''మని తలుపు చప్పుడు.

'తడుతున్న వ్యక్తికూడా చాలా మొహమాటంగా తడుతున్నాడు.

అది తప్పకుండా సూర్యం అయ్యుంటుం దని పించింది.

గభిక్కున లేచింది. జాగ్రత్తగా గడియ యెత్తు కుని తలుపు తెరిచి తొంగిచూసింది.

సూర్యంవాళ్ల ఇంటి తలుపు ఓరవాకిలిగా వుంది. అందులోంచి దీపంకాంతి కనపడుతోంది.

ఆమె అనుమానం తీరింది.

తలుపు తెరుద్దామని మారుఆలోచన లేకుండా బయలుదేరింది. ఒక చెంపగాడితే నీళ్ళూ ఒకచెంప గాడితే పాలుకారే ఆపిల్లకి ఆ సాయంత్రం జరిగిన రాద్ధాంతమే జ్ఞప్తికిరాలేదు.

అంతలో నిర్మలకూడా ధైర్యంవహించి ఇవ తలకి వచ్చింది.

సూర్యం లోపలికి వచ్చేసరికి "మీరా?" అంది నిర్మల.

ఆ వెనకాలే రాజ్యలక్ష్మి వచ్చి "అక్కా! యింకా పడుక్కోలే" అనడిగింది.

"నువ్వెలా వచ్చావ్?" అనడుగుతూ తలుపు మూసింది నిర్మల.

సూర్యం నడవదాటి వెళిపోతున్నవాడల్లా 'రాజా!' అన్నాడు.

రాజ్యలక్ష్మి సూర్యం వానలో తడిసిపోయాడా? లేదా! అని చూడ్డానికి వచ్చినట్లు వచ్చింది.

"బామ్మ పడుక్కుందా?"

రాజ్యలక్ష్మికిమాత్రం యేం తెలుసు?

"ఏమో మరి?" అంది.

"నువ్వింకా ఇంటికి పోలే?" నలిగిపోయిన ఆమెని చూసికూడా అనుమానంగా అడిగేడు.

స్త్రీలకు లెక్కలంటే సరదా ముంచుకొస్తుంది! అందుకే తమ వయస్సు చెప్పవలసివస్తే రెండు చేత భాగించి చెబుతారు. చీరెల ఖరీదులు రెండు రెట్లు, భర్తల జీతాలుమూడు రెట్లుపెంచుతారు. స్నేహితురాళ్ళ వయస్సులు మరొక అయిదేళ్ళు హెచ్చించి గాని చెప్పరు!

కె. హనుమంతరావు (విశాఖపట్టణం)

రాజ్యలక్ష్మి గ్రహించింది. తనింకా నరసమ్మ గారిదగ్గరే వున్నానని సూర్యం అనుకుంటున్నాడని.

"లేదు.....నిద్దట్లో లేచేనం"ది.

"మంచిపని చేసేవ్....మళ్లీ పడుక్కో" మని నవ్వేడు సూర్యం.

రాజ్యలక్ష్మికి వెళ్లిపోతున్న దానికే తిరిగి ఏదో జ్ఞాపకం వచ్చింది.

"కొంపదీసి, ఈ బావ అమ్మమ్మగారిని లేపడం ఇష్టంలేక. ఆకలిపొట్టతో పడుక్కుంటాడేమో.... నేనుపోయి ఒడ్డిద్దునా!" అనుకుంది.

అంతలో ఆ పిల్లకి తగనిసిగ్గూ, భయమూ వేసింది. "పిన్ని లేస్తుందేమో! ఆ ఇంతా!" అని గబ గబ తమవాటాకేసి అంగలు వేసింది.

"ఒకవేళ పిన్నిలేచి లోపల గడియవేసుకుంటే?"

* * *

సూర్యం పిల్లిలా అడుగులో అడుగు వేసు కుంటూ, మెల్లిగా తలుపువేసి, తన మంచంమీదికి చేరుకున్నాడు.

నరసమ్మగారికి ఎవరో తట్టిలేపినట్లు తెలి వొచ్చింది.

"ఒరేయ్! ఏమిట్రా అది?" అన్నది ఆవిడ లేచి విందుంటూ.

సూర్యం "పడుక్కో బామ్మ! లేవకు, లేవకు" మన్నాడు.

లయిట్ వేసింది నరసమ్మగారు.

"బాగుందిరా! బయస్కోపు కెడితే అన్నం పెట్టి నన్నానేమిటి? ముసలిముండని' యెందుకున్నా" నన్నది.

సూర్యం తనను లేపడం ఇష్టంలేక ఆకలితో పడుక్కుంటున్నాడని ఆమె ఉద్దేశం.

సూర్యం బామ్మదగ్గిర భయపడ్డాడు. ఏం చెయ్యాలో తోచిందికాదు.

శంకరంగారింట తను భోంచేసివచ్చాడు. తప్పింది కాదు. వర్షం ఒకవంక మొత్తేస్తూన్నది. మరోవంక శంకరంగారు. "నువ్వు తినకపోతే నా కాకలి ప్రాణాలు పోతున్నాయ్......పాపం చుట్టుగుంటుం"దని అల్లరపెట్టేడు.

వెడతానంటే ఇంటిల్లిపాది నొచ్చుగున్నారు. వెళ్లను మీరు భోజనాలు చెయ్యండి అంటే "ఊహూ" తినమని కూచున్నారు.

సూర్యానికి యేడుపొచ్చింది.

వాన వెలిసినాక బయలుదేరేడు...తోవలో బామ్మతో నిజం చెప్పాలా? అబద్ధం ఆడాలా? అని చర్చించు కుంటూ నడక సాగించేడు.

మళ్లీ వాన మొత్తేసింది.

గుండేసికొట్టినా బండి కనిపించలేదు. తడుస్తూ వెడదామంటే బామ్మ చంపేస్తుంది. ఆ అర్థ రాత్రి సాంబ్రాణి ధూపంవేసి, మిరియాలు కషాయం పెట్టి......తాగించేస్తుంది.

ఓ పంచను తలదాచుకున్నాడు.

నరసమ్మగారు చటుక్కున జ్ఞాపకంవచ్చినట్లు సూర్యం దగ్గరగా వచ్చి.

"తడిసేవా? ఏం?" అన్నది తల నిమురుతూ.

"ఊహూ! లేదే.....రిక్షాలో వచ్చా!"

"పరేరా!" ఆమె వంటింట్లోకి నడిచింది. "నీకోసరం ఇష్టపడతావని, పాలో్లీ, చేశా"నని ఆమె కేకేసింది.

సూర్యం సిగ్గుతో చచ్చిపోయాడు. ఆ వయ స్సులో ఆమెకు ఇంత కష్టం కలిగించడమే మహా పరాధం అని బాధపడ్డాడు.

చొక్కా ఇప్పుకుని భోజనానికి వెళ్లేడు. ఐనా తప్పించుకుందికి ఆఖరి ప్రయత్నం చేసేడు.

"బామ్మా! మరేం! ఓ స్నేహితుడు ఇవాళ వద్దు అంటూవుంటే బోలెడు టిఫిన్ పెట్టించేడే."

"అయ్యో! అదేం స్నేహంరా! వెధవసరుకులు యేం నూనెతో చేశారో ఏమోరా!"

"మరి వాడి పుట్టింరోజాట!" ఆమాట విని నరసమ్మగారు నవ్వింది.

"అందుకని హోటల్లో విన్ను మేపి, అతగాడు మేసేడన్నమాట."

"మరేం! అందుకని మజ్జిగపోసేసుగుంటామా" ముద్దులు గురిపేడు సూర్యం.

"ఏమేం తిన్నావురా?"

"కంధకూర, అదీ వేపడం.....కొబ్బరికాయ పచ్చడి అప్పడాలు......ఇత్యాదులు తాను పొయ్యం్రతం తిన్నవి. కానిబయటికి నవ్వుతూ, "కాజా! జిలేబి, గులాబ్ జాం. అంటూ ఏకరువు పెడుతూవుంటే నరసమ్మగారు "ఒరేయ్! నోరుమూసుకోరా!" నేను ముసలి దాన్నిగదాని ఆటపట్టిస్తున్నావ్!" అన్నది చిరు కోపం నటిస్తూ.

సూర్యం ఉలిక్కిపడ్డాడు.

"నీకు ఒక తీపివస్తువు తింటేనే మొహం మొత్తి లోకు వస్తుందికదా? అన్ని తీపిపదార్థాలెల్లా తిన్నావురా?"

సూర్యం బామ్మదగ్గర ఓటమిని ఒప్పుకున్నాడు, "తీపి తినలేదమ్మా కారం తిన్నాను" అని—.

19

రాజ్యలక్ష్మి నరసమ్మగారి డాబామీద ఒడియాలు యేరుకుని బుట్టలో వేసుగుంటున్నది.

ఆకాశంమీద పేదరాసి పెద్దమ్మ పసుపు,కుంకుమా గంపల కెత్తుకుంటోంది.

ఎర్రని పరికిణీమీద పచ్చని పట్టు ఓణీ వేసుకుంది రాజ్యలక్ష్మి. గులాబీరంగు జాకెట్టు తొడుక్కుంది. సంధ్యకాంతు లామె చెవినున్న ఒకే ఒక్క పొడి నక్షత్రాలమీద వింతరంగుల సోయగంతో జారుతున్నవి.

నరసమ్మగారి డాబామీద ఆవకాయ, అప్పడాలూ, ఒడియాలు ఇత్యాదులు యెండేసుకుందికి అందరికీ హక్కులేదు. అంత చొరవా లేదు.

నరసమ్మగారిదగ్గర రాజ్యలక్ష్మికి వున్న చనువు అందుకు కారణం.

సూర్యం ఆఫీసునించి వస్తూనే, రాత్రి, ఆ ఉదయం, తనమనసును వేధిస్తున్న ప్రశ్నలు అడుగుదామనుకున్నాడు బామ్మని.

ఏమి అడగాలో, ఎలా అడగాలో తెలిసింది కాదు. "జయరావుట! జయరావు" అని పరోక్షంలో వున్న మేనమామని తిట్టుకున్నాడు.

"ఒరే సూర్యం! నేను ఇవాళ పౌర్ణమి. శివాలయంలోకి వెళ్లొస్తా. ఎటూ ఉడాయించకుమా" అన్నది నరసమ్మగారు పొత్తువంచె కచ్చదోపుకుంటూ.

సూర్యం సరే నన్నాడు. సిగరెట్టు అవసరం యెక్కువగా కనిపించింది. "జయరావు మొహం తగలెయ్య! వీడు కనిపించిం దగ్గర్నించి ఈ సిగరెట్లకి ఖర్చెక్కువయ్యింది" విసుక్కున్నాడు డాబా యెక్కుతూ.

రాజ్యలక్ష్మిని చూసి గతుక్కుమన్నాడు. రాజ్యలక్ష్మి నీవు ఇతనికేసి వుండడంనించి, ఆ పిల్ల ఇతగాణ్ణి గమనించనేలేదు.

సిగరెట్ వెనక్కి పట్టుకున్నాడుకాని, క్రింది నించి బామ్మ మళ్లీ మెట్లదగ్గరికివచ్చి కేకలు వేస్తే? సిగరెట్ కాలిక్రిందవేసి నలిపేసాడు.

నన్నని కూనిరాగా లేవో తీస్తూ, అట్లకాడతో ఒక్కొక్కటే ఒడియాలు గోకుతున్నది రాజ్యలక్ష్మి.

విడీ విడని చిక్కులు

పడమర సూర్యాస్తమయం. తూర్పున అంతకంటే ఎర్రనిబింబం చంద్రోదయం.

ఆలస్యం అయ్యిందేఅన్న తొందరతో కొంగ తేలిగిపోతున్నాయి!

అసలు సంధ్యవేళ అయ్యింది. గబ్బిళాలు పొగేయి నిండివి.

బంగారునీరు పోసినట్లున్న వాతావరణం వెలవెలమంటున్నది. చంద్రుడు వెన్నెలకి జాగావేసుకుంటున్నాడు క్షణక్షణానికీ!

రాజ్యలక్ష్మిమీద వెర్రి ఆపేక్ష కలిగింది సూర్యానికి వెనుకపాటున వెళ్ళి కళ్లుమూసేడు.

పరధ్యానంలో ఉందేమో ఉలిక్కిపడి "అమ్మో" అంది. సూర్యం షాక్‌తిన్నట్లు చేతులు తీసేసి, "అబ్బే......నేనే......" అన్నాడు తడబడుతూ.

రాజ్యలక్ష్మి, సూర్యాన్ని గుర్తించి, ధైర్యంగా ఊపిరి తీసుగుని, "ఫో! దొంగా" అనేసింది.

సాక్ష్యం చెప్పటానికి వచ్చిన గని కార్మికుడు ప్రమాణం చేస్తున్నాడు. అతని చేతులు నల్లగా ఉన్నాయి.

"చేతులకు తొడుక్కున్న ఆ 'గ్లోవ్ స్'తీసి మరీ ప్రమాణం చెయ్యి" జడ్జీ గర్జించాడు.

"ముందు తమరు కళ్ళజోడు పెట్టుకోండి!" గని కార్మికుడు తపీమని మాట విసిరాడు.

కె. మహేశ్వరి (హైదరాబాదు)

ఆ ఒక్కక్షణంలో ఆమె మిలమీలా చూసిన చూపులు సూర్యాన్ని గుండెల్లో కితకితలు పెట్టేయి.

రాజ్యలక్ష్మి అంతలో సిగ్గుపడి తల ఒళ్లో పెట్టేసుగుంది.

"ఏయ్! కోణంగీ! ఒంటిరిగా మా వొడియాలు ఎత్తుకుపోతున్నావా?" మోకాళ్లమీద కూచున్నవాడల్లాగేవుండి ప్రశ్నవేశాడు.

"మరేఁ! ఇవి సుభద్రపిన్నిగారివి.....మనవి కావు"

"అచ్చా! అయితే నీకెందు కీ వెట్టిచాకిరీ?"

"అంటే మా పిన్నివీ, వాళ్లవీ చెరిసగం......" రాజ్యలక్ష్మి బోధపరిచింది.

సూర్యంకూడా సాయంచెయ్యబోయేడు.

"అమ్మో వద్దు......" వారించింది రాజ్యలక్ష్మి.

ఆపిల్ల చేతికి బంగారుగాజు లుంటే ఎంత భాగుణ్ణు అనిపించింది. ఆ వారించిన చిన్నచెయ్యినట్టే గుండెల కదుముకుంటేనో అనిపించింది, కాని, "ఏంగె"అని విడుదు(త్తళ్లుమా(తం వేసేడు సూర్యం

"మగాళ్లు చేసేపనుల్లుగావు"

సూర్యానికి రాజ్యలక్ష్మిమీద. వెన్నెలంత వాత్సల్యం కలిగింది.

లేచి నిలబడి, దూరంగావెళ్ళి గోడమీద కూచున్నాడు.

"ఇంతటి అందాలరాణికి ..... సుగుణాల కుప్పకి మొగు డెవడౌస్తాడో" ననుకున్నాడు.

"ఏయ్ రాజా! చిన్నమాట....." వెళ్ళిపోతున్న దల్లా గంప నడుంమీద ఆన్చి పట్టుకుని యెందుకన్నట్లు కళ్లెగరేసింది.

"నీకళ్ళు చాల పెద్దవి.....ఒప్పుకున్నావుకాని.... ఇలారా!"

"ఊహూ."

"రెండుజెళ్లేసుకో......"

సూర్యం ఎందుకన్నానా అన్నట్లు: అవకాశముయితే అన్నమాటలు వెనక్కిలాక్కుందామా అన్నట్లు అతను చివరి అక్షరాలు అన్న తీరుమ బట్టే గ్రహించవచ్చు.

రాజ్యలక్ష్మి మెరుపుతీగెలా పారిపోయింది.

సూర్యం సిగరెట్టు మజాగా, సంతృప్తికరంగా వెలిగించి.

"రాజును చదివిస్తే ఏం? ఎంత చురుకయ్యిందో కదా!"

"శంకరంగారియింట రాధకి ప్రవేటు చెబుతానని ఒప్పుకున్నాను. కాని మూడేళ్లక్రితం ఈ జ్ఞానం వుంటేనా? ఈపాటికి రాజు మెట్రిక్‌లేషన్‌కి వెళ్లదూ? అనుకున్నాడు.

"అనవసరంగా శంకరంగారింటఆపిల్లలకి పాఠాలు చెబుతానని ఒప్పుకున్నానే" అని కొంచెం బాధపడ్డాడు కూడాను.

లేచి పచారుచేయడం మొదలుపెట్టేడు. ఎందుకనో ఉద్వేగంగావుంది తనలోనని పదేపదే అనుకున్నాడు.

నూతికేసి చూసేడు.

అక్కడ నిర్మల నీళ్లు తోడుకుంటున్నది.

"అన్నట్లు ఈవిడ ఇవాళ ట్యుటోరియల్ కాలేజికి వెళ్ళలేదా యేమిటి చెపుమా?" అనుకున్నాడు.

నిజమే నిర్మల కాలేజి మానేసింది. "బెంగపడిపోయింది లక్ష్మి. నామట్టుకి నేను పరీక్షకి వెళ్లగలనా? ఏం చెయ్యను చెప్పు?" అని

నిర్మల అప్పుడేవచ్చి, గళాసులు తొలుచుకుంటున్న రాజ్యలక్ష్మితో అన్నది. నిజానికి అది తన మనసులోని బాధని బయటపెట్టుకోడమే.

రాజ్యలక్ష్మి గ్లాసులు అట్టే పట్టుకుని, "బావని పాఠాలు చెప్పమని అడగనా? బావ బి.య్యే ...... తెలుసునా?" స్వరంగా అడిగింది. ఆపిల్ల నిర్మల కోరడమేతడవుగా వరమిచ్చిందికి సిద్ధం అన్నట్లు రెండు క్షణాలు నించుంది.

"అమ్మో!" అప్రయత్నంగా అని వెళ్లిపోయింది నిర్మల బిందె నడుంమీదికి యెత్తుకుని.

"వస్తున్నా పిన్నీ!" అని

"ఓసీ నీ దుంపతెగరానే" అన్న రాక్షసి కేకకి బదులుగా అంటూ పరిగెత్తింది రాజ్యలక్ష్మి కూడా.

20

అభ్యంతరాలు, ఆటంకాలూ ఇత్యాదులు మనిషి విభాయించకనూ తప్పదు. వాటిని యెదుర్కొనకా తప్పదు. కాని ఊరికే కూచోడం, అదే పనిగా దైనందినకార్యక్రమాలకి కట్టుబడివుండటం కూడ కష్టమే.

సూర్యానికి బెంగేమిటి?

పైలాపచ్చీసులో వున్నాడు. సంసారం బాధరాబందీ లేదు. అన్నీ బామ్మే చూసుకుంటుంది. ఆవిడది పిడుగులాంటి శరీరం. ఆవిడే అంటూవుంటుంది ఆ మాట కూడా.

నెలసరి సామానులు గురవయ్యసెట్టిదగ్గరికి లిస్టురాసి పట్టుకెళ్ళి, తానే పట్టించుకొస్తుంది. కొన్ని బట్టలంటేనూ, కిటికీ తెరల్లాంటివీ, దుప్పట్లు ఇత్యాదులు సూర్యంచేత తెప్పించుతుంది.

నరసమ్మగారి జీవితంలో రకరకాల కష్టాలను మోసింది. ముఖ్యంగా ఆమె గుండెల్లో మానని గాయాలున్నాయి. దైవం చేసిన అపకారాలున్నాయి. మనుషులు చేసిన ద్రోహాలున్నాయి. అయితే ఆమెకు తీరని కోరికలు లేవనే చెప్పాలి.

ఆవిడ సూర్యంమీద అన్ని ఆశలూ, పంచప్రాణాలు పెట్టుకుంది. అతగాడిని పెంచింది. పెద్ద చేసింది.

ఆవిడ నమ్మకం, తను నిత్యమూ, శివలింగానికి అభిషేకంచేస్తూ, సూర్యంమేలు కోరడంనించే అతనికి ఉద్యోగం అయ్యిందని, అలాగే చక్కని చుక్క కూడా లభ్యమవుతుందనీ ఆమె ధృఢ విశ్వాసం.

ఆవిషయంలో ఆమె కింకా ఎటువంటి నిర్ణయాలు లేవు.

సూర్యం చదువుకున్నప్పుడు జల్సాగా చదివేడు. ఉద్యోగంకూడా నిర్లక్ష్యంగా చేస్తున్నాడు. నిశ్చింతగా ఉంటున్నాడు.

కాని, అతని మనసులో ఆందోళన బయలుదేరింది. జయరావుగారి సంభాషణ అతని హృదయంలో అర్థంకాని తుఫానులు రేపింది.

తనెరుగని తల్లిదండ్రులగురించి దుఃఖం రాలేదు. తోబుట్టువు ఎలా ఉంటుందో ఎరుగనివాడుగనక అక్కయ్య గురించి యేమీ అనిపించలేదు.

కాని, తన గతంగురించి ఆవేదన, కుతూహలం పీడించింది. గతంలో ఒక్కోసారి, ఏదో తెలియరాని నిజముందేమోనని భయమేసింది.

బంధువర్గంతో అన్ని సంవత్సరాలుగా ఎటువంటి సమ్మంధమూ ఉండకపోడం అతనిలోఆదివరకెన్నడూ కలిగించనంతటి అనుమానాలు కలిగించింది.

నరసమ్మగారి నడుగుదామంటే ఎలాగ సంభాషణ పొడిగించాలో తెలిసేదికాదు.

మంచిభక్తుడు దైవాన్ని చెడ్డకోర్కె అడగలేనట్లే సూర్యం బామ్మముందు, "నువ్వు అబద్ధం చెప్పావు జయరావు మా నాన్న చెడ్డవాడనీ, మా గత జీవితంలో ఏదో గుంభనవుందని అన్నాడు. నిజం చెప్పు?" అని అడగలేకపోయేడు.

అసలు తనగురించి యేమిటి తెలియాలి?

బామ్మకి ఒక్కడే కొడుకు అతనే తన తండ్రి. ఆయిన కలకత్తాలాఫీసులో పెద్దఉద్యోగం చేసేడు! అందుకు ఫోటోలుకూడా సాక్ష్యం ఉన్నాయి. సరే. ఆయన గతించేడు. అదీ తనదురదృష్టంఅనిపించే నాటి అందులో అసంభవం తోచలేదు.

తల్లి అటుతర్వాత ఆవిటిమనిషి ఆవడవించి తండ్రిలేనిపిల్లాడే అని తనగురించి బెంగ పడడంనించి మంచంమీద తీసుకోవల్సివచ్చింది. అంతేకాదు. తను శనిగ్రహంలా ఆ దంపతుల ప్రాణాలు తీసేనని పించింది. కానిసూర్యానికి ఆ బెంగ ఈ ఆందోళనకి కారణం అవలేకపోయింది.

జయరావు ప్రర్థపహించినట్లు అన్నాళ్ళు రాకపోయి, ఇవాళ రావడానికి కారణం చిక్కలేదు.

వర్షం కుండపోతగా కురుస్తోంది. రోడ్డు ప్రక్క ఒక భామామణి చెడిపోయిన కారు మరమ్మతు చేసుకుంటోంది. దారిన వెళుతున్న కారు మెకానిక్ ఆమె పడుతున్న యాతన చూడలేకపోయాడు. వానలో తడుస్తూనే వెళ్ళి కారు బాగు చేసిపెట్టి 'కారు బాగుపడింది. ఇక మీరు వెళ్ళవచ్చు' అని ఆమెవైపు చిరునవ్వు చిందిస్తూ అన్నాడు.

"ష్! ఎందుకట్లా అరుస్తావ్? వెనకసీట్లో ఆయన నిద్రపోతున్నారని తెలియదూ!" ఆమె రుసరుసలాడుతూ కారు పోనిచ్చింది.

డి. జయరాజ్ (కాకినాడ)

"బామ్మా!" తన మంచంమీద వెల్లకితలా పడుక్కుని పిలిచేడు.

నరసమ్మగారు "రామా! రామా!" అని ఆవలించి, "ఏవిరా!" అంది.

"పనేంలేదూ!" సూర్యానికి ఏమిటి అడగాలో తెలియక, "నీకు నా జీతం అందగానే ఏం చెయ్యమన్నావే?" అన్నాడు.

"జీతం పట్టా......అదా ఇప్పుడు నీ అనుమానం?" నవ్వేసిం దావిడ. నవ్వుతూనే అన్నది:

"నీ ఉద్దేశం ఏంటెద్దామని?...." ఈ ముసిల్దానికి పటిక పంచదార తెచ్చి, జీతంపెట్టానికి ఇస్తావో?"

సూర్యం బామ్మ ఏమైన నొచ్చుకుందావి కించపడ్డాడు.

"ఊహూ....ఒట్టు వంచె కొని తెస్తా!" నన్నాడు.

"నాకు మూడు పొత్తువంచె లున్నాయిగాని...దాన్ని బ్యాంకులో వేయి......నీ కొనక డబ్బు అవసరం చాలా వుంది......నీ కడుపున చల్లగా కడివెడు పిల్లలు పుట్టాలి......" మనసారా మనుమడ్ని ఆశీర్వదించింది నరసమ్మగారు.

"అది సరే......అయితే అప్పుడు చెబుతాగాని....ఈ జయరావు ఇన్నాళ్ళ రాలేదేం?"

"జయరావా?....అదేమిట్రా....మరీ బొడ్డు కోసి, ఆడ్డాల్లో పెట్టినట్లు! మావయ్య అనొద్దూ?" అన్నది కూకలేసే ధోరణిలో నరసమ్మగారు.

"లేదులే మేనమామగారూ......అని దోసిలి పడతాను"...

"సరేగాని, ఇప్పు డా ఊసెందుకురా నీకూ?" పొగడీసింది నరసమ్మగారు.

"మొన్న సాయంత్రం కనిపించి యేమేమో వాగాడే అతగాడు." చెప్పేడు సూర్యం.

నరసమ్మగారు గతుక్కుమంది.

ఆవిడకి తెలుసు జయరావు ఏమేమి అన్నది. సూర్యం అన్నమాట లామెకి ఇంకా యెక్కువే అర్థమయ్యాయి.

"అంతేరా బాబూ! బావమరదులు ఎప్పుడూ అలాగే ఉంటారు......"

"అది సరే......నాన్న అమ్మనీ ....." ఎలా పొడిగించాలో తెలిసిందికాదు సూర్యానికి.

"మహారాణిలా చూసేడు......పండంటి పిల్లల్ని గన్నాడు......అయితే కష్టాలు చెప్పి రావు....కర్మ యెవరినయినా ఇబ్బందులు పెడుతుంది......"

ఆమె గొంతుక మారిపోయింది. నిట్టూర్చింది. సూర్యం సంభాషణని పొడిగించడం భావ్యంకాదనుకున్నాడు.

"మరి నాకు ఒడుగు చేసేవే......" అనడిగేడు.

"పాపిష్ఠిదాన్ని ఆఖరికి నీకు ఉపనయనమూ, పెళ్ళి అడిగేదాకా చేయలేకపోతున్నా"నని బాధపడింది నరసమ్మగారు.

"ఛా! ఛా! ఏం మాటలవి బామ్మా మా అమ్మవి కదూ!......" సూర్యం లేచి ఆమె మంచంమీది...కెళ్ళి కూచున్నాడు.

ఆవిడ అంత నొచ్చుకుంటుం దనుకోలేదు. చాలా బాధపడ్డాడు సూర్యం.

ఆ కోపంలో జయరావుని గుండేసి కొడదామనుకున్నాడు అగుపిస్తే......

"నీ కింక ఒడుగు పెళ్లి చేసేస్తా......" నంది నరసమ్మగారు సూర్యంతల నిమిరి.

"ఊహూ......నే చేసుగోను......" ముద్దులు కురిసేడు సూర్యం.

కాని, అతని హృదయం తేలికపడలేదు. తన జీవితం వెనకాతల యేదో రహస్యముందన్న శంక అతని నిద్దురను చూరగొన్నది.

(సశేషం)


రోజంతా చల్లగా మరియు
సువాసన వెదజల్లుతూ ఉండుటకు
పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కు వాడండి
పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కు ఎంతో మెత్తగా, పుష్పమువలె లావణ్యమును మరియు సువాసనను కలిగి వుంటుంది! ఇది చికాకును కలిగించే చెమటను త్వరగా పీలుస్తుంది. మీరు రోజంతా సువాసన వెదజల్లుతూ హాయిగా ఉండుటలో సహాయపడుతుంది. దీనిని అన్ని కాలములలోనూ ప్రతి రోజు ఉపయోగించండి!
POND'S
DREAMFLOWER TALC
DREAMFLOWER TALC
చీస్‌బ్రో-పాండ్స్ ఇనకార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఏలో స్థాపించబడినది)
[WT-P 3274]

డున్నమాట! ...... పచ్చకాగితాలు పొగజేసి తాగే వాడేమో! .... విధి అనుకూలించలేదుగనుకనే— తాను బీడీలతో తృప్తిపడవలసి వచ్చింది.

ప్రేమానందం ఎక్కువ చదువుకోలేదు. కనీసం మాధ్యమిక పాఠశాలనైనా దాటుకోలేక పోయాడు. చదువుకోకపోయినందుకు అతడు చాలా కాలంతర్వాత ఈనాటికీ చాలాసార్లు చింతించాడు. కాని—ఆ చింతించేతీరుమాత్రం వేరు......తనకు ముందుచూపు లేకపోయింది. చదువుకు స్వస్తిచెప్పాడు. బుద్ధిగా చదువుకొని, ఏ స్కూలుఫైనలో ప్యాసయి వుంటే—తానూ ఈనాటికి ఒక గుమాస్తాగానైనా ఉండగలిగేవాడు. అప్పుడు సిగరెట్లుగాకపోయినా— రోజుకు రెండుకట్టల బీడీలైనా కాల్చేసేవాడు. బీడీకోసం తడువులాడుకునే దురదృష్ట యోగం పట్టేదికాదు. ఈ బంట్రోతు బ్రతుకులో ఆ యోగం తనను పొంచి పొంచి పట్టుకుంటోంది.

...అతని జేబులో ఇప్పుడు ఒక్క బీడీముక్కైనా లేదు. అది లేకపోతేపోయింది; అయ్యో విధీ! ఆ జేబులోనే ఒక్క కానీ అయినా ఉండరాదా?......

......జీతాలు కలియుగంలో వస్తాయి. ఈరాత్రి కృతయుగం! రేపు త్రేతాయుగం! ఎల్లుండి ద్వాపర యుగం!...........ఆ మరునాడే కలియుగం!....... అంతవరకు జేబులో కానీ ఉండదు.

......పగలు—ప్రేమానందంలా నిర్జీవమై పోయింది. చీకటి క్రమ్ముకొంది. ప్రేమానందం భార్య రాజమ్మ దీపం వెలిగించింది. దీపం వెలుగులో అతని కొడుకు గోపీ — ఎక్కడ సంపాదించాడో— పిల్లల కథల పత్రిక తిరగేసుకుంటున్నాడు. రాజమ్మ కంచాలు కడుక్కుంటోంది. ప్రేమానందం బీడీ నామస్మరణ చేస్తూ, జడపదార్థంలా చలనరహితంగా కూర్చున్నాడు. అతనికి పిచ్చి పట్టినట్టుంది.

......గోపీ ఉన్నట్టుండి విరగబడి నవ్వాడు. వాడు చదువుతున్న పత్రికలో ఒక తమాషా కనిపించింది. "ఒరే! దేవుడు మనకు చెవులెందుకు ఇచ్చాడురా?" అని పంతులు ఒక విద్యార్థిని ప్రశ్నించాడు. అందు కా విద్యార్థి—"బీడీ ముక్కలు ఆర్పి పెట్టుకోడానికి మేష్టారూ!" అని జవాబిచ్చాడు. ఈ తమాషా గోపీని నవ్వించింది. వాడు నవ్వుతూనే దాన్ని తండ్రికికూడా వినిపించాడు. కాని— అది ప్రేమానందాన్ని నవ్వించలేకపోయింది. ఆ విద్యార్థి జవాబులో అసమంజసమేమీ కనిపించలే దతనికి. "చెవులు—వినడానికి!" అనేదే జవాబై వుంటే అతను నవ్వేవాడేమో!......

రాజమ్మ అన్నానికి లేచిరమ్మంది. తండ్రీ కొడుకు లిద్దరూ అన్నంముందు కూర్చున్నారు.

"నాన్నా! నాకో అణా ఇవ్వు! ఈ రాత్రి పుష్పపల్లకి మెరవణి!" అన్నాడు గోపీ. తాను కొడుకు గనుక ప్రేమానందం తండ్రి గనుక వాడు ధైర్యంగా అడిగాడు.

ప్రేమానందం మాట్లాడలేదు. గోపీ మళ్ళీ రెట్టించాడు—

ధర్మహాని

16-వ పేజీ తరువాయి

"చిల్లర లేకపోయినా సరేలే! నేను మార్చుకొస్తానుగా!"

ప్రేమానందం ఇంతవరకు తాపంలో వున్నాడు. ఇప్పుడు దానికి కోపంకూడా తోడైంది. "నా దగ్గర అణా కానీ లేదురా!" అన్నాడు కోపంగా.

"అణాకానీ దేనికి? అణా చాల్లే!" అన్నాడు గోపీ.

ప్రేమానందం చేయి కడుక్కుంటూ—"నాకూ కావాలి ఒక కానీ!" అన్నాడు. గోపీ అణా కావాలని మొండికేశాడు. ప్రేమానందానికి అరికాలిమంట నెత్తికెక్కింది. అతడు గోపీని తన్నబోయాడు.

ఒకాయన పిల్లిపిల్లను పెంచాడు. అదంటే ఆయనకు ఎంతో మక్కువ. దానికిమాటలు నేర్పాలని మనుషులు తినే తిండి పెట్టేవాడు. కానిమాటలు రాలేదట. ఓరోజున చిలకలను వండి తినిపించాడు. పిల్లికి మాటలు వచ్చాయి. కాని ఆ పెద్దమనిషి ఆ మాటలు వినకుండానే చచ్చిపోయాడు. ఎంత పిలిచినా పలక్కపోయేసరికి పిల్లిపిల్ల ఇలా విసుక్కుంది: "ఎనిమిదేళ్ళు నేను మాట్లాడాలని అనుకుని, తీరా నేను మాట్లాడితే వినడేం!"

చంద్రమౌళి, కాళహస్తి.

శాంతమూ, ఓపికా గోపీని రక్షించబోయాయి. ప్రేమానందం ముందు అరెంటినీ తన్ని తగలేసి, తర్వాత తనపని కానిచ్చాడు. గోపీ ఏడుస్తూ, లాగు పైకి లాక్కుంటూ వీధిలోకి వెళ్ళిపోయాడు.

కోపం చల్లారక—"ఒసేయ్ రాజీ!" అన్నాడు ప్రేమానందం—బీడీమీది ప్రేమనంతా పెళ్ళాం మీద ఒలకబోస్తూ.

"ఏం రాజా?" అంది, ఆమె కొడుకును కొట్టాడన్న అలుకభావంతో.

"నీదగ్గర ఒకటేకానీ, లేదా రెండే నయాపైసలున్నాయా?........" అన్నాడు ప్రేమానందం మూడేయేండ్ల ముద్దు పాపలా.

"నాదగ్గరలేదు....."

"పోనీ, అలమరాలో డబ్బీలో ఏమన్నాఉందా?"

"అందులో లేదు గనుకనే—వక్కింట్లో అరపడి ఉప్పు అప్పు దీసుకున్నా నివాళ........"

తన్ను తానే అసహ్యించుకున్నాడు ప్రేమానందం. ఈ వెధవ బంట్రోతుజన్మానికన్నా — బీడీఫ్యాక్టరీ ముందు భిక్షగాడిగానైనా పుట్టకపోయాను— అనుకున్నాడు. విరాళగా నిట్టూర్చి, తన ఆనందాన్ని వెతుక్కుంటూ వీధిలో పడ్డాడు.

* * *

రోజూ ఈ సమయానికంతా ఊరు, మాటుమణిగేది. కాని, ఈరోజు ఊరంతా కోలాహలంగా ఉంది. వీధుల్లో సందడి తగ్గలేదు. పిల్లలు ఉత్సాహంగా అటూ ఇటూ పరుగులెడుతున్నారు. దూరంగా ఎక్కడో లౌడ్‌స్పీకరులోంచి సినిమాపాటలు నిర్విరామంగా వినిపిస్తున్నాయి. రాత్రికి—పుష్పపల్లకి ఊరేగింపు జరుగుతుంది.

......రాజమ్మకు మనస్సంతా గోపీమీదే వున్నది. "నిష్కారణంగా దెబ్బలు తినిపోయాడు. ఎక్కడ తిరుగుతూ ఉంటాడో? ...... ఏదైనా కొనుక్కు తినడానికి వాడిదగ్గర చిల్లరకూడా లేదు — పాపం!......"

సినిమాపాటలు క్రమంగా దగ్గరౌతూ విన్పిస్తున్నాయి. ఇళ్ళలోని జనమంతా వాకిళ్ళల్లో నిలబడ్డారు. రాజమ్మకూడా వాకిట్లోకి వచ్చి నిలబడింది. వీధిచివర — గ్రామఫోనుపాటల్ని మోసుకొస్తూ ఏదో వ్యాను కనిపించింది. ఆ వ్యానుకు ముందుగా కొందరు పిల్లలు అట్టముక్కలు చేత బట్టుకొని, కేకలుపెడుతూ వస్తున్నారు.

పిల్లల్ని దురభ్యాసాలకు ప్రోత్సహించే ఉపాధ్యాయులుగానీ, తమ ఉపాధ్యాయుల యెదుట ఆ దురభ్యాసాలను ధైర్యంగా సమర్థించగల విద్యార్థులుగానీ — ప్రపంచంలో ఎక్కడా ఉండకపోవచ్చు. కాని — ఈ బీడీ పారిశ్రామికులు అటువంటి పాత్రలనూ సృష్టించగలరు.

ఆ పిల్లల్లో గురువుకు, శిష్యులకు మధ్య ఈక్రింది విధంగా సంభాషణ జరుగుతోంది:

"గోపాలా!"

"ఏం సార్!?"

"ఎక్కడికెళ్తున్నావ్?"

"అంగడి కెళ్తున్నా!"

"ఏం కొనడానికి?"

"బీడీ కొనడానికి!"

"ఏం బీడీ?"

"......మార్కు బీడీ......"

"గోపాలా!"

....

ఈవిధంగా కేకలుపెడ్తూ, వారు దగ్గరకు వచ్చారు. రాజమ్మ తన కొడుకును చూచి, అబ్బురపడింది. వాడి నోటిదగ్గర మెగాఫోనువుంది. వాడు ఉపాధ్యాయ గాత్రధారి! మిగతా పిల్లలచేతులో

ధర్మహాని

వెదురు కర్రలకు కట్టివున్న అట్టముక్కలున్నాయి. వాటిపైన — "ఎల్లప్పుడూ ..... మార్కు బీడీలనే వాడుడు" అని వ్రాసివుంది. వాళ్ళు కేకలు పెట్టుకుంటూ ముందుకు సాగిపోయారు.

కనురెప్పపాటులో ఆరిపోతూ, మళ్ళీ కనురెప్ప పాటులో వెలుగుతూ, ఆశా నిరాశల్లా మినుకు మినుకుమంటున్న విద్యుద్దీపతోరణాలతో అలంకరింపబడి, నాలుగువైపులా వర్ణకచిహ్నాలతో, బీడీకట్టల వర్ణచిత్రాలతో, ఒకటి రెండు సినిమాతారల ముఖచిత్రాలతో నిండిపోయి రంగురంగుల కాంతులతో ఆకర్షణీయంగావున్న బీడీవాళ్ళ వ్యాను సినిమా పాటలతో, మధ్య మధ్య బీడీప్రకటనలతో చెవులు గింగురులెత్తిస్తూ—ఆ పిల్లల వెనుకే సాగిపోయి, వీధికి మరొకచివరన మలుపు తిరిగింది. రాజమ్మ తనకొడుకుని తలుచుకొని మురిసిపోతూ, ఇంటిలోపలికి వెళ్ళింది.

గంట పదకొండు కావస్తూఉండగా, గోపీ ఇంటికి వచ్చాడు. తానొక ప్రయోజకుడైనంత గర్వంతో వాడు జేబులోనుంచి నాలుగు బీడీకట్టలు పైకి తీసి, తల్లికి చూపించాడు. వాడి శ్రమకు ప్రతిఫలంగా ప్రకటనకర్తలు వాడికి ఆ బీడీకట్టలిచ్చారు. పిల్లల్నికూడా ధూమపానానికి ప్రోత్సహించి, తమ వ్యాపారాన్ని పటిష్టం చేసుకోవాలని వాళ్ళ ఉద్దేశం గాబోలు!.....

వీధులన్నీ తిరిగి వాడు అలసిపోయాడు. నిద్ర భరించడానికి శక్యంగాకుండా పోయింది. అందుకే వాడు నేరుగా ఇంటికి వచ్చేశాడు.

గోపీకి ఒక చిన్న పెట్టెవుంది. అందులో వాడి పుస్తకాలు, ఆటవస్తువులు భద్రంగా ఉంచుకుంటాడు. ఆ పెట్టెను తెరచి, ఆ బీడీకట్టల్ని అందులో ఉంచాడు. చాపమీద బోర్లగిలా పడుకుని, వాటికేసే చూస్తూ, నిద్రమత్తులో హాయిగా ఏదో ఆలోచించుకోసాగాడు.....తనవద్దనుండి అంగడివాళ్ళు ఈ బీడీలను అసలువెలకు కొనరు. అణాన్నర చొప్పున అమ్మినా నాలుగు కట్టలకు ఆరణాలు రాకపోదు. తెల్లవారగానే తనచేతిలో ఆరణాలు.......ఆ ఆరణాల పునాదులపైన తీయని కలలు నిర్మించుకుంటూ వాడు మైమరచి నిద్రపోయాడు.

అర్ధరాత్రివేళ ప్రేమానందం హతాశుడై ఇంటికి తిరిగివచ్చాడు. అతని సమస్య ఒక్క బీడీ! ఆ సమస్య పరిష్కారమే కాలేదు. చెప్పుకుంటే సిగ్గు చేటు; ఒకడు ఖాళీ జేబులు తిరగవేసి చూపాడు. మరొకడు—"ఇదిగో! ఒకే బీడీని మూడోసారి కాలుస్తున్నాను......" అన్నాడు. ఒక అంగడిలో అప్పు అడిగితే—వ్యాపారంలో ఊపిరాడక సతమతమౌతూవున్న అంగడివాడు "లేదు పో"మ్మంటూ కసురుకున్నాడు.

"ఛీ! జీవించడం బుద్ధితక్కువ పని!" అనుకున్నాడు ప్రేమానందం.

అతడు ఇంట్లో కాలు మోపగానే ఒక్కసారిగా దిగ్భ్రాంతుడయ్యాడు. సన్నగా మినుకుమినుకుమంటున్న లాంతరు వెలుగులో—తెరువబడివున్న గోపీ పెట్టె కనిపించింది. ఆ పెట్టెలోని బీడీలు అతడి కళ్ళకు—ఆకలిగొన్నవాడికి అన్నంలా, శోభనంనాటి పెళ్ళాంలా కనిపించాయి. ఆనందం పెట్టెలోనుండి ఒక్కసారిగా పైకెగిరి అతణ్ణి కౌగలించుకొంది.

*　　　*　　　*

తెల్లవారగానే గోపీ కలల్లోంచి మేలుకున్నాడు. తన పునాదులకోసం తేరిపారజూచుకున్నాడు. అతని పునాదులు మాయమైపోయాయి. పెట్టెలో బీడీకట్టలులేవు. వాడికి ఏడుపొచ్చింది. "నా బీడీలోయ్!" అంటూ గట్టిగా ఏడుస్తూ కాళ్ళు విలవిల లాడించాడు.

బీడీదేవతను ఆరాధిస్తూ, "ఆహా! ఎంత హాయిగా వుంది—ఈ ఉషోదయం!......" అనుకుంటూ, ఉత్సాహాన్ని తన హృదయంనిండా అలదుకొంటూ వున్న ప్రేమానందానికి కొడుకు ఏడుపు వినిపించింది......."పోనీ ఊరుకోరా! బీడీలు నీ కెందుకు? జీతం రాగానే జ్ఞాపకం చెయ్.....సినిమా కెళ్దాం....' అనేశాడు తేలిగ్గా.

అతని మాటలు వినగానే గోపీ ఏడుపు తక్కువ ఆగిపోయింది. వాడిముఖం క్రమక్రమంగా వికసించి, గంగాళమంతైంది. అందుకు కారణం—తండ్రి చూపించిన ఆశకాదు........

జగత్తులో ధర్మం అంటూ ఒకటున్నది. ప్రేమానందం తండ్రి. గోపీ—ఇంకా రెక్కలైనా రాని కొడుకు. కుటుంబంలో ప్రతి వ్యక్తికీ కొన్ని బాధ్యతలూ, హక్కులూ వున్నాయి. తండ్రి పోషిస్తాడు. కొడుకు పోషింపబడుతాడు. అడిగే హక్కు కొడుకుది. ఇచ్చే బాధ్యత తండ్రిది. ఇదీ—ధర్మం!

కాని, ఇక్కడ ధర్మం తల్లక్రిందులైంది. గోపీ తండ్రిని అణా అడిగాడు. అతడు వాడి ముచ్చట తీర్చలేకపోయాడు. పోనీ — అంతటితో ఊరకుంటే ధర్మానికి హాని కలిగేదికాదు; సంసారంలో లోటుపాట్లు సహజమే!....కాని—ప్రేమానందం తన అవసరాన్ని తీర్చుకోడానికి కొడుకును వినియోగించుకున్నాడు.

గోపీకి భాష అందుబాటులో లేకపోవచ్చు. భావానికిమాత్రం వాడు దగ్గరవాడే! తనస్థానం చాలా స్వల్పమైనది. కాని, తాను తన స్థానాన్ని కూడా అధిగమించాడు. తనది కానటువంటి ఒక పెద్ద బాధ్యత తను సునాయాసంగా నిర్వర్తించగలిగాడు. అందుకే వాడిలో అసంతృప్తీ, సంతోషమూ, సగర్వమూనూ!...

......గోపీ తన తండ్రికేసి చూశాడు. వాడి కళ్ళకు ప్రేమానందం ఒక బుల్లిపాపాయిలా కనిపించాడు! ★

సినిమా వార్తలు

ఫోర్‌స్టర్ నవలపై చిత్రం

ప్రఖ్యాత బ్రిటిష్ నవలా రచయిత ఇ. ఎం. ఫోర్‌స్టర్ రచించిన 'ఏ పాసేజ్ టూ ఇండియా' ఆధారంగా చలనచిత్రం తయారు కాబోతోంది.

శ్రీ ఫోర్‌స్టర్ తమకు రాయల్టీగా వచ్చిన 1000 పౌండ్లను హైదరాబాద్‌లోని అంజుమాన్—ఇ—తారాక్కీ—ఇ—ఉర్దూ సంస్థకు విరాళంగా ఇచ్చివేశారు.

చెడులో మంచి

"చిత్రనిర్మాణంలో అధికవ్యయంలాంటి ఇబ్బందులవల్ల ఈరోజున నిర్మాత బాక్సాఫీసు సూత్రాలకు, కళకు, వాస్తవానికి దూరంగా పారిపోవటమే వినోదమనుకునే అభిప్రాయానికి లంకెపెట్టుకొని చిత్రాలు నిర్మించక తప్పటంలేదు. అందువల్లనే చిత్రనిర్మాత తన ఈ జీవికద్వారా సంఘ

13-వ పేజీ తరువాయి

సేవాలక్ష్యాన్ని నిరూపించుకోటం కష్టమైపోతున్న"దని ప్రముఖ దర్శకనిర్మాత మహేష్‌కౌల్ ఇటీవల బొంబాయిలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యాన జరిగిన సభలో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రాచీన రసశాస్త్రాల దృష్టిలో వినోదమనేది తాదాత్మ్యభావాన్ని కలిగించే విధానమేనని, కానీ దేశంలో ప్రబలిపోయిన 'పలాయన' సిద్ధాంతం సినీ జీవులను ప్రలోభపెట్టే తేలికప్రమాణాలకు త్రోవ తీసిందని కూడా శ్రీ కౌల్ అన్నారు.

మానవుని జీవికకు సంఘసేవాభిలాషకు ఓ పెద్ద అడ్డుగోడ ఉంది. ఎంత కష్టమైనా ఈ అడ్డుగోడను తొలగించి ఈ రెండిటిని ఏకం చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీ కౌల్ అన్నారు.

8 మిల్లీ మీటర్ల చిత్రం

రూపన్‌తారీ అనే యువకుల సంస్థ 8 మిల్లీమీటర్ల ఫిల్ముపై కథాచిత్రం తీయాలని కలకత్తాలో సన్నాహాలు చేస్తోంది. 'బాల నేరాల' పై తీసే ఈ కథాచిత్రంలో అందరూ బాల నటీనటులే పాల్గొంటారట.

వ్యాపారదృష్టి లేకుండా తయారవుతున్న ఈచిత్రం పేరు ఇంకా నిర్ణయించలేదు.

హిందీ చిత్రజగత్


హిందీలో సెబాష్‌మీనా

తమిళంలో ప్రజామోదం పొందిన హాస్యపూరిత అపరాధ పరిశోధకచిత్రం "సెభాష్‌మీనా"ను పద్మినీ పిక్చర్సువారు హిందీలో నిర్మిస్తున్నారు.

మద్రాసు భరణీ స్టూడియోలో తయారయ్యే ఈ చిత్రంలో మాలాసిన్హా, షమ్మీకపూర్, ఆగా,



'మంచిమనసులు'లో సావిత్రి, నాగేశ్వరరావు.



వోల్గా ప్రొడక్షన్ ప్రథమ చిత్రం ప్రారంభోత్సవ సమయంలో క్లాప్‌కొట్టిన శ్రీ పి. యస్. రామకృష్ణరావు, గిరిజ, రేలంగి.

హిందీ చిత్రజగత్

ఓంప్రకాశ్, మోహన్‌ఛోటీ నటిస్తున్నారు. సంభాషణలు: ఇందర్‌రాజ్ ఆనంద్, పాటలు: శైలేంద్ర, హస్రత్‌జైపురీ, సంగీతం: శంకర్, జైకిషన్. నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. పంతులు.

జెమినీ దర్శకుడు కిశోర్‌సాహు

ప్రఖ్యాత దర్శకుడు కిశోర్ సాహు జెమినీ సంస్థ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నట్లు ఆసంస్థ అధిపతి యస్. యస్. వాసన్ ఇటీవల వెల్లడించారు. తదితర విషయాలు ఆయన వెల్లడించలేదు.

'అప్నా బనాకే దేఖో'

బొంబాయి పరిసరప్రాంత జీవనవిధానం ఆధారంగా చిత్రసంఘం సంస్థ నిర్మిస్తున్న పై చిత్రానికి వారం రోజులు పాటు షూటింగ్ జరిగింది. మనోజ్ కుమార్, ఆశాపరేఖ్, నజీర్ హుస్సేన్, సుందర్, గౌతమ్ ముఖర్జీ, లచలా సచ్‌దేవ్, జేబీషిర్లే తదితరులు పాల్గొంటున్న ఈ చిత్రానికి దర్శకుడు: జగదీశ్‌నిరులా, కథ: రంజన్ బోస్, సంభాషణలు: బ్రజేంద్రగౌర్, సంగీతం: రవి. నిర్మాతలు: జగదీష్ నిరులా, గౌతమ్ ముఖర్జీ.

తాజమహల్

తన కళావైభవంతో ఇటాలియన్ కాన్సల్ జనరల్ డా. ఎ. ఆస్బేసినే మురిపించిన 'తాజమహల్' నిర్మాణం శరవేగంతో సాగుతోంది.

ప్రదీప్‌కుమార్, బీనారాయ్ పాల్గొంటున్న ఈ భారీచిత్ర దర్శకుడు: యం. సాదిక్. ఇటీవల 20రోజులపాటు చిత్రీకరణంలో సహీర్‌లు ధియానవి రచించిన మూడుపాటల చిత్రీకరణంకూడివుంది. జబీన్, రహమాన్, జీవన్, వీణా, మినూ ముంతాజ్, ఇంకా పలువురుకూడా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: రోషన్, నిర్మాత: ఎ. కె. నడియాడ్‌వాలా.

మై అకేలా మూర్చు

అలంకార్ చిత్రావారు నిర్మిస్తున్న చిత్రానికి పై పేరు మార్చి 'బాత్‌ఎక్ రాత్‌కి' అనే పేరుంచారు. దేవానంద్, సవితా ఛటర్జీ, ఉల్హాస్, జగదీశ్‌సేర్, జానీవాకర్, నటిస్తున్న ఈ చిత్రం దర్శకుడు నిర్మాత: శంకర్ ముఖర్జీ ఇటీవల ఫిల్మిస్థాన్ స్టూడియోలో ఒకనృత్య సన్నివేశాన్ని చిత్రీకరించారు. సంగీతం: యస్. డి. బర్మన్.



నవీనచిత్రవారి 'సవతికొడుకు'లో సి. యస్. ఆర్.

తెలుగు చిత్రవార్తలు

'అప్పగింతలు'

విభిన్న మనస్తత్వాలను, గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబింపచేసే అప్పగింతలు చిత్ర నిర్మాణం జోరుగా సాగుతోంది.

యం. యం. ప్రొడక్షన్స్ పేరిట, మధుసూదనరావు దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రంలో జగ్గయ్య జమున, రమణమూర్తి, రాజసులోచన పాల్గొంటున్నారు.

నరసరాజు సరసరచన, రమణారెడ్డి అమాయకపు నటన ప్రత్యేకాకర్షణగాగల ఈ చిత్రంలో 'రాధిక' అనే కొత్తనటి పరిచయం కాబోతున్నది.

జానపదచిత్రం మాయామోహిని

లోగడ ఆంధ్రప్రజానీకానికి గాంధారి గర్వ గర్వభంగం, వీరజగ్గడు లాంటి చిత్రాలను ర్పించిన కృష్ణసాయి ఫిలిమ్స్‌వారి తృతీయ కానుక 'మాయామోహిని' త్వరలో విడుదలకాబోతోంది.

ఉదయకుమార్, హరిణి, రాజశ్రీ, లీలావతి, జయశ్రీ, నరసింహరాజు పాల్గొన్న ఈ (తె. సే.) చిత్రం మాటలు, పాటలు: అనిసెట్టి, సంగీతం. రాజన్, నాగేంద్ర దర్శకత్వం: హున్సూరు కృష్ణమూర్తి, నిర్మాత: అప్పారావు.

"రమణీయ నృత్యాలు, వీనుల విందైన సంగీతం, భయంకరమైన కత్తియుద్ధాలు—" వగైరాలు, చిత్రం ప్రత్యేకాకర్షణలట.

ప్రసాద్ ఆర్ట్సు చిత్రం

ప్రత్యగాత్మ దర్శకత్వంలో పై సంస్థ నిర్మిస్తున్నచిత్రంలో ఇప్పటికి 5పాటలు చిత్రీకరించారు.

నాగేశ్వరరావు, కృష్ణకుమారి, జి. వరలక్ష్మి రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, గిరిజ, మిక్కిలినేని, ప్రభృతులు పాల్గొంటున్న ఈ చిత్రానికి నిర్మాత: అనుమోలు వెంకట సుబ్బారావు. సంగీతం: రాజేశ్వరరావు.

జూలై 15 లోగా చిత్రాన్ని పూర్తి చేయాలని నిర్మాతల సంకల్పం.

హరివంశం

11-వ పేజీ తరువాయి

చున్నారు ? సుదక్షిణకు అంతయు విచిత్రముగ నున్నది. అది నదియా ! అది వృక్షమా ! అవి ఇసుకలా ? ఏడో మహాపురుషు డాకాశచుంబిశిరస్కుడై నిలబడినాడు. ఏరో స్త్రీలు, శ్వేత వస్త్రధారిణులు—అతనిని ఆర్తలై కన్పించక వెదికికొనుచున్నారు. అతని చేతిలోని వేణువు జారి నదియై ప్రవహించుచున్నది. విచిత్రనాదములను కల్పన చేయుచున్నది. ఆ పురుషు డచ్చటనే యున్నాడు. అతడు వారికి కనుపించుటలేదు. వారు అతనిని వెదికికొనుచున్నారు. విచిత్రమేమనగా తానును వెదకుచున్నది. కన్నులకు కనపడుచున్నవానిని తానును వారివలెనే వెదకుచున్నది. తానును వారితో కంఠమును కలిపి,

నల్లనివాడు పద్మ నయ
నంబులవాడు కృపారసంబు పై
జల్లెడువాడు మౌళి పరి
సర్పిత పింఛమువాడు నవ్వు రా
జిల్లెడు మోమువా డొకడు
చెల్వల మానధనంబు దెచ్చె నో
మల్లియలార ! మీ పొదల
మాటున లేడు గదమ్మ దెల్పరే !

అని అడుగుచున్నది. తానును వారిలో నొక్కతయై విలపించుచున్నది. వారి కతడు కన్పించుటలేదో ! తనకు **కన్పించుచున్నాడు. తాను వానిని దరియలేకపోవు**చున్నది. వారితో నాత డిచ్చట నున్నాడని చెప్పవలయునని చెప్పలేకపోవుచున్నది. చెప్పలేక విలపించుచున్నది. అతడు తనకు తనకన్న వేరై కన్పించుచున్నాడు. మరి వారికో !

అంతలో ఎవ్వరో గల్లున నవ్వినట్లయినది. ఆమె ఏకాగ్రత చెడినది. కన్నుల ఎదుట విశ్వేశ్వరుని ఆలయ శిఖరాగ్రము మిట్టమధ్యాహ్నపు ఎండలో మిలమిల మెరసిపోవుచున్నది. ఆ కన్నులతో సుదక్షిణ తనకా వికటహాసము వినవచ్చినదిక్కునకై చూచినది. ఆమె చూపులతో శ్రీ కృష్ణవేషధారి, పౌండ్రకుడు, ప్రహస్యాంగుడై ఒదిగి కన్పించినాడు. ★

—హరితశివశర్మ

మనమూ-మనదేహస్థితి

15-వ పేజీ తరువాయి

తుంది. ఇల్లా రెండు రకములయిన అయానులలోనూ స్వస్థస్థితినికోరే గుణము వుంటుంది. ఈ గుణమే సర్వప్రాణులలోనూ వున్నది.

అయనీకరణమును అనేక రకములుగా సాధించవచ్చును.

ప్రతి బేటరీలోనూ, పాజిటివ్‌పోలు, నెగెటివ్ పోలు అని రెండు భాగములు ఉంటవి. ఈ భాగములు కోటానుకోట్ల అణువులు చేరి ఏర్పడినవేగదా? ఏభాగంలో అణువులలో ఎలెక్ట్రానులు ఉండవలసిన వాటికన్నా తక్కువగా ఉంటవో అది పాజిటివ్ అవుతుంది. దేనిలో ఎలెక్ట్రానులు అధికంగా వుంటవో అది నెగెటివ్ అవుతుంది.

ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి బేటరీ పాజిటివ్ నెగెటివులలో జరిగే అయనీకరణముమీద ఆధారపడి ఉంటుంది. సాధారణంగా ఒక అణువు ఒక ఎలెక్ట్రానును మాత్రమే విడుస్తుంది. 'కరెంటు' పాజిటివునుండి నెగెటివుకుపోయే ఎలెక్ట్రానుల బారు.

ఈ పాజిటివ్ నెగెటివులు రెండు కడ్డీలుగా వుండవచ్చును. లేదా ఒక ప్లేటుగా ఉండవచ్చు. లేదా ఒక పొరగా ఉండవచ్చును. ఒక కణంగానూ వుండవచ్చును.

కొన్ని వస్తువులలో విద్యుచ్ఛక్తి బాగా ప్రవహిస్తుంది. ఇటువంటి వస్తువులను కండక్టర్లు అంటారు. మరికొన్ని వస్తువులలోనుంచి ప్రవహించదు. వీటిని ఇన్‌సులేటర్లు అంటారు. విద్యుచ్ఛక్తి ప్రభావానికి గురిఅయినప్పుడు, తమలో ఎలెక్ట్రానుల ప్రయాణానికి దోహదంకలిగించే వస్తువులు కండక్టర్లుగా ఉంటవి. అదేపరిస్థితులలో ఎలెక్ట్రానులప్రవాహానికి అనుకూలములు కానివి ఇన్‌సులేటర్లు అంటారు. ప్లాస్టిక్, రబ్బరు, ఇటువంటివి. లోహములు, నీరు, కొన్ని వస్తువుల కరిగిన ద్రావణములు మంచి కండక్టర్లు. కండక్టర్లలో కరెంటు ప్రవహిస్తున్నప్పుడు ఒక అణువు నుండి మరొక అణువుకు, లేక-ఒక అయానునుండి మరొక అయానుకు ఎలెక్ట్రాను పోతూ వుంటుంది ఒక పరమాణువు ఒక అణువునుండి మరొక అణువుకు పోయేకాలమును జగులు 'క్షణం' అన్నారు. అంటే మనం 'క్షణం' అన్నమాట ఉచ్చరించేలోగా ఎన్నో క్షణాలు గడిచిపోయేవేగంతో విద్యుచ్ఛక్తి ప్రవహిస్తుంది!

ఒక వస్తువులోనుంచి ప్రవహిస్తున్నప్పుడు మూడు ముఖ్యములయిన ఫలితములు కలుగుతవి.

(1) వేడి ఉత్పత్తి కావడం, ఆ వేడి అత్యధికమైనప్పుడు కాంతి ఏర్పడుతుంది. ఇందుకు మంచి ఉదాహరణము ఎలెక్ట్రిక్ బల్బు.

(2) విద్యుచ్ఛక్తి ప్రవహిస్తున్న వస్తువు చుట్టూ ఒక అయస్కాంతావరణ ఏర్పడుతుంది (Magnetic field) ఇది చాలా ముఖ్య ఫలితము.

(3) విద్యుచ్ఛక్తి ద్రావణములలో ప్రవహిస్తున్నప్పుడు రసాయనికవికృతులు ఏర్పడుతవి. తత్ఫలితంగా ఒక వస్తువునుండి మరొకవస్తువు తయారవుతుంది. జీవకణంలో ఈవిధమైన మార్పులు చాలా జరుగుతూ వుంటవి.

మైలతుత్తము (కాపర్‌సల్ఫేట్) ఒక రాగి అణువు, ఒక గంధకము అణువూ, నాలుగు ఆక్సిజను అణువులు చేరి ఏర్పడుతుంది. అది నీళ్లలో కరగంగానే అయొనైజు అవుతుంది. అప్పుడు అది కార్బను సల్ఫరు ఆక్సిజను అనే మూడురకముల అయానులుకాదు. (1) రాగి, (2) సల్ఫేటు (SC4) మారిపోతుంది. అంటే ఒక గంధకంఅణువు నాలుగు ఆక్సిజనుఅణువులుచేరి ఏర్పడ్డ సల్ఫేట్ అనే సంయుక్త ద్రవ్యము అంతా ఒకే అయానుగా ప్రవర్తిస్తుందన్నమాట. అల్లాగే సిల్వర్‌నైట్రేట్ అనే వస్తువులో ఒక వెండిఅణువు ఒక నైట్రోజన్ అణువు మూడు ఆక్సిజన్ అణువులూ వుంటవి. అది నీళ్లలో కరిగినప్పుడు వెండి అయానుగానూ (NO3) నైట్రేట్ అయానుగానూ మారిపోతుంది. నీళ్లలో కరిగినప్పుడు విద్యుచ్ఛక్తి ప్రవహించడానికి వీలుకలిగించే వస్తువులను "ఎలెక్ట్రొలైట్లు (Electrolites) అంటారు. పరిశుద్ధ జలంలో విద్యుచ్ఛక్తి ప్రవహించదు. కాని, లవణముల ద్రావణములలో విరివిగా ప్రవహిస్తుంది.

ఒక లోహలవణ ద్రావణంలో, పాజిటివ్, నెగెటివ్ దూరంగావుంచి, వాటిలోనుంచి కరెంటును పంపితే, అది ఆ ద్రావణంలోగా ప్రవహిస్తుంది. ఇందుకు కారణం ద్రావణంలో వస్తువులు కొన్ని నెగెటివ్ అయానులుగానూ, పాజిటివ్ అయానులుగానూ మారిపోవడమే. పాజిటివ్‌పోలుకు 'ఏనోడ్' (Anode) అనే పేరు ఉంది. నెగెటివు పోలుకుకేథోడ్ (Kathode) అనేపేరు వుంది. నెగెటివు అయానులు ఏనోడ్ వైపుకుపోయి, దానిమీద పేరుకొంటవి. ఏనోడ్‌వైపుపోయే అయానులను 'ఏనయానులు' (Anions) అంటారు. కేథోడ్‌వైపుకు పోయే అయానులను 'కేటయానులు'అంటారు.

మూలములు 'లోహములనీ, అలోహములనీ రెండురకములని ఇదివరకే తెలుసుకున్నాము. సాధారణంగా ఎలెక్ట్రోలైట్లలో, 'అలోహపదార్థములు' (Non Metalic Substances) నెగెటివ్ ఛార్జికల ఏనయానులు. క్లోరిన్, బ్రోమిన్ వంటివి ఇటువంటివి. లోహములు, పాజిటివ్‌ఛార్జి కలవి. అవి కేటయానులు.

లోహవస్తువులకు వెండి, బంగారు, నికెల్‌పూత పూయడంలో ఈ సూత్రమే ఉపయోగించబడుతున్నది. ఏ లోహద్రావణంలో ఎంతలోహం కేటయానులయి, కేథోడ్‌మీద పేరుకుంటుందో ఆ పరిమాణాన్నిబట్టి ద్రావణంలోనుంచి ప్రవహించిన కరెంటు పరిమాణాన్ని నిర్ణయిస్తారు. ఉదాహరణగా వెండిలవణంద్రావణంలో కేథోడ్‌మీద, సెకండుకు .00118 గ్రాముల వెండి పేరుకోటానికి కావలసిన కరెంటును 'ఏంపియరు' అంటారు. అందులో వెయ్యవభాగమును మిల్లిఏంపియరు అంటారు. శరీరంలో ఉత్పత్తిఅయ్యే విద్యుచ్ఛక్తి చాలా స్వల్పమైనది. దానిని మిల్లిఏంపియర్లలోనే కొలుస్తారు. హృదయం సంకోచవ్యాకోచములవల్ల ఉత్పత్తిఅయ్యే విద్యుచ్ఛక్తిని మిల్లి వోల్టు (Volt) లలోనూ, ఆ కరెంటును మిల్లిఏంపియర్లలోనూ కొలుస్తారు.

ఒక బేటరీలో ఒక కొననుండి మరొక కొనకు విద్యుచ్ఛక్తి పోతూ ఉంటుంది. రెండుకొనలు కలిపినప్పుడు దానిని "పరిభ్రమణము" (సర్క్యూట్) అంటారు. ఈ పరిభ్రమణములో ఒక బల్బు వున్నదనుకోండి. దానిలో విద్యుచ్ఛక్తి కాంతిగానూ, వేడిగానూ మారుతుంది. అసలు తీగెలో విద్యుచ్ఛక్తి ప్రవహిస్తున్నప్పుడే వేడిగా మారుతుంది. అప్పుడు కరెంటు రెండుకొనలమధ్య ఒక మార్పు ఏర్పడుతుంది. దానిని 'శక్తిభేదము' (potentiontial-difference) అంటారు. అల్లాగే ఒక రకమయిన శక్తి విద్యుచ్ఛక్తిగా మారినప్పుడు ఆ శక్తిని (Electro notive Force) విద్యుజ్జనకశక్తిఅంటారు. ఈవిధమయిన శక్తి అనేక రూపములలో వుంటుంది. బేటరీలో రసాయనిక వికృతులవలన పుట్టిన శక్తి విద్యుచ్ఛక్తిగా మారుతున్నది. ఇక్కడ విద్యుజ్జనకశక్తి, రసాయనికము శరీరంలో ఉత్పత్తిఅయ్యే విద్యుచ్ఛక్తి కేవలం రసాయనికవికృతులవల్ల ఏర్పడేది.

ఇంతవరకు జీవకణములో జరిగే కార్యకలాపమును అర్థంచేసుకుంటానికి కావలసినంతగా, రసాయనిక వికృతులనుగురించీ, అణువిజ్ఞానమును గురించీ, దానిమీద ఆధారపడిన విద్యుద్విజ్ఞానమునుగురించీ తెలుసుకున్నాము. శరీరంలో జరిగే ఏ కార్యమును అర్థంచేసుకోవాలన్నా ఈ విజ్ఞానము అవసరం. ★





భగ్న వీణ

9 వ పేజీ తరువాయి

వీణ తెచ్చుకున్నాడు. అనూరాధ ఆయింటికి మొదటిసారి వొచ్చినప్పటినుంచి చూస్తున్నది. చాలా అందంగా ముద్దుగా వున్నదది. ఈనాడది పలుకుతుంది.

ఉపేంద్ర వీణ శృతి చేశాడు. ఆతరువాత కొంతసేపు సర్వచైతన్యమూ స్తంభించిపోయి నాదాకృతి దాల్చినట్లయింది అక్కడ. ప్రకృతి సర్వమూ సంగీత ప్రపూంతమై శోభించింది. అనూరాధ పరవశురాలై పోయింది.

ఆ నాదం ఆగేసరికి ఉపేంద్ర జాబ్బాతడిసి పోయింది—కన్నీటితో. అనూరాధ కొన్నిక్షణాలకు తెప్పరిల్లి "ధన్యురాలిని" అన్నది.

"ఈ వీణ మాగురువుగారిచ్చిన బహుమతి" అన్నాడతను కళ్ళు తుడుచు కుంటూ నవ్వుతూ.

"అదృష్టవంతులు."

"ఈ వీణకూ మామూలు వీణకూ తేడా కనబడ లేదూ?"

అనూరాధ 'నిజమే' ననుకుని "అవును. కాని అర్థంకాలేదు" అన్నది.

"ఇది శంఖవీణ. పైకి మామూలుగానే వున్నా నాదోత్పాదన కలిగించే యీ బుర్రతో శంఖపు పరలవంటి పరలున్నాయి. అందువూలాన మామూలు వీణల్లో మీటుకు మీటుకు మధ్యవుండే ఖాళీ పోయి చిత్రమయిన నాదం నిండుతుంది యిందులో."

అనూరాధ ఒక్కక్షణం తటపటాయించి "మరొక్కసారి వాయించరూ" అన్నది.

ఉపేంద్ర నవ్వి "చదువుకునే పిల్లలు అలా అడక్కూడదు" అన్నాడు.

"మాష్టర్ని పాఠాలెగ్గొట్ట వచ్చునా?"

ఇద్దరూనవ్వుకున్నారు.

ఆరాత్రి అనూరాధ ఆనందంతో నిద్రపోలేక పోయింది.

మరునటి రోజు శుక్రవారం. తలంటిపోసుకుని తనకి యిష్టమయిన చీరే, రైకా ధరించి ఉపేంద్ర యింటికి ఒచ్చింది అనూరాధ. ఆవరణలో ఏపుగా పెరుగుతున్న పచ్చటి మొక్కలూ వాటిమధ్యవున్న పచ్చికమీద సున్నితంగా పడుతోన్న ఉదయకిరణాలూ ఆమెకు ఎంతో ఉల్లాసాన్ని కలుగజేసాయి. ప్రేమగా క్రోటన్లను తడుముతూ ముందుకు వచ్చిన అనూరాధకు వరండాలో నరసయ్య చిరు' నవ్వు ముఖంతో ఎదురై "ఇయాల పొద్దుటే వచ్చారే అమ్మగారూ" అన్నాడు.

"ఊఁ!....అయ్యగారు మేడమీద వున్నారా?"

"ఉహుఁ! బైటికి వెళ్ళారు"

కొద్దిగా ఆశ్చర్య పడింది అనూరాధ "ఏమ్?" అన్నది కళ్ళు పెద్దవిచేసి.

"రైలుటేశన్ కెళ్ళారు. ఇయాల చినబాబుగారొత్తుండారుగా?"

"చినబాబుగారా?" అన్నది అనూరాధ అర్థంగాక.

"అయ్యగారి అబ్బాయిగారూ, అమ్మగారూ!

ఆరి మామయ్యగారు ఆరూ వత్తుండారు"

అనూరాధకు కథ కొంతవరకూ అర్థమైనట్లని పించింది. మిగతాది నరసయ్యను అడిగి తెలుసు కున్నది. ఉపేంద్రకి రెండుసంవత్సరాల క్రితం భార్యావియోగం కలిగింది. ఆతరువాత అతడు భాగ్య నగర ఆకాశవాణిలో ఉద్యోగమూ వగైరా త్యజించి, తమ స్వంత మేడవున్న ఈఊరు వచ్చే శాడు. ఆరేళ్లకొడుకు రాంబాబు మేనమామదగ్గర ఉంటున్నాడు. ఆరు నెలలనుంచీ, నాన్నని చూడా లని వాడు అల్లరిచేస్తే, ఆరోజు మేనమామ ఆతడిని తీసుకువస్తున్నాడు.

'ఆరాధన అంటే అదేనేమో' ననుకున్నది అనూరాధ.

వారిద్దరూ అలా మాట్లాడుకుంటూవుండగానే గేటుదగ్గర బండిఆగిన చప్పుడయింది. నరసయ్య సంభ్రమంతో లేచి, గేటుదగ్గరకి పరుగెత్తాడు. జట్కాలోంచిదిగిన ఆరేళ్ల కుర్రవాడు చెంగున వచ్చి, నరసయ్యను చుట్టేసుకున్నాడు. నరసయ్య వాడిని ఎత్తుకుని ఉపేంద్ర, అతడి బావమరిది వెంటరాగా లోపలకు వచ్చాడు. ఉపేంద్ర అనూ రాధను చూడంగానే, "హలో" అని పలుకరించి, "ఇతడు నా బావమరిది చిరంజీవి. ఈమె అనూరాధ చిరంజీవి! ఈ కళఅంతా ఆమె చలువే" అని ఆ ఇద్ద రికీ పరిచయం చేశాడు. అంతా లోపలకు వచ్చారు. కొంతసేపు గురువుగారితో పిచ్చాపాటీ మాట్లాడి ఇంటికివచ్చింది అనూరాధ.

వారంరోజులు గడిచాయి. ఈ వారంరోజు ల్లోనూ రాంబాబు అనూరాధదగ్గర బాగా మాలిమి అయిపోయాడు. ఉపేంద్ర, చిరంజీవి అది చూసి నవ్వి "మీఇంటికి తీసుకుపొండి వాడిని అన్నారు. అనూ రాధ సిగ్గుపడింది. అందుకుతోడు నరసయ్య ముసి ముసినవ్వులు నవ్వుతూ ఆమెవంక చూడటం ప్రారం భించాడు. అనూరాధ మొదట్లో అది గమనించక పోయినా, కొన్నాళ్లకి 'ఎందుకో'నని ఆశ్చర్యపోయింది.

ఒకరోజున అనూరాధ, ఉపేంద్రా, చిరంజీవీ కూచుని మాటాడుకుంటూండగా, చిరంజీవి "కళా కారుల్ని చేసుకున్న ఆడది సుఖపడదనుకుంటాను. ఏం అనూరాధాదేవీ?" అన్నాడు చటుక్కున.

"ఎందుకని?" అన్నది అనూరాధ చకితురాలై.

"ఎప్పుడూ వాళ్లూ ఊహాలోకాల్లో విహరిస్తుం టారుకదా?" అని ఉపేంద్రవైపు చూడండి అన్నట్లు సైగ చేశా డతను.

అనూరాధ అతనివైపుచూసి నవ్వాపుకున్నది. ఉపేంద్ర గాలిలో వీణ వాయిస్తున్నాడు!

"ఏమంటారు?" అన్నాడు చిరంజీవి నవ్వు ముఖంతో.

"అనేందుకేముందిగాని, అర్థం చేసుకోగల హృద యంవుంటే కళాకారుల సాన్నిహిత్యం ఆనంద ప్రదమే" అన్నది.

"అవున్లెండి. మీరూ ఆజాతివారేగా?"

నవ్వి వూరుకున్నది అనూరాధ.

ఆ మరుసటిరోజు సువర్చల వచ్చి, "మాష్టార్ని మనిషిని చేశావుటే?" అన్నప్పుడు ఆనందంతో ఉప్పొంగిపోయింది అనూరాధ. అతడిలో కానవస్తున్న మార్పుకంతటికీ తానే కారణమా అని ప్రశ్నించు కుంటే వచ్చిన సమాధానం ఆమెను గర్వితురాలిని చేసింది. అందుకు తాను పడ్డశ్రమా గుర్తు కొచ్చింది. పాఠం చెప్పించుకోవడానికి వెడితే దీన వదనంతో వెర్రివాడిలా సాక్షాత్కరించేవాడుఉపేంద్ర. పలుకరిస్తే వేదాంతం మాట్లాడేవాడు. తాను నీరు గారిపోయినా, అతడిపై కలిగిన జాలితోకూడిన అభి మానంతో జవం తెచ్చుకుని హాస్యోక్తులూ, తమాషా కబుర్లూ వల్లించి, అతడి దైన్యం పోగొట్టేది. అతడు పావుగంట పాఠంచెబితే, అదే మహాప్రసాదం అని వినేది. నిజం కూడా అంతేనేమో. వీణాతంత్రు లపై, అతడివేళ్లుచేసే విన్యాసం తనను ముగ్ధు రాల్నిచేసి, అప్రయత్నంగా తన చేత వీణ వాయిం పించేవి.

అలాకాదూ తాను నేర్చుకున్నది?

ఈ అనుబంధంలో చిత్రమేమీలేదు అనుకున్నది అనూరాధ. ఇది మానవ సహజం. అతడు దైవో పహతుడు. తాను మానవి. బాధ్యతలను తలదాల్చ టానికి వెనుకంజవేసే స్వార్థమూ, పిరికితనమూ తనకు లేవు!

ఆమాట విన్న నేస్తురాలు సువర్చల "అన్నీనా?" అన్నది.

"అంటే?" అన్నది అనూరాధ అమాయ కంగా.

"ఆలోచించుకో" అన్నదామె నవ్వుతూ.

అనూరాధకు నిజంగానే ఆక్షణాన నేస్తురాలి ప్రశ్నలోనిభావం అర్థంకాలేదు.ఆ మరునాడు,ఉపేంద్ర ఇంటికివెళ్ళినప్పుడు నౌకరు నరసయ్య ఆమెను చూసి, ఆనందంతో నవ్వుతూ, "అయ్యగార్ని తిరిగి మనిషిని చేశావమ్మా" అన్నప్పుడు ఎందుకో ఒక్క క్షణం కలవరపడిందామె. అందుకుతోడు ఆ సాయం త్రం ఉపేంద్ర తనకు వీణ వాయిద్యంలోని ఘన తను విపులీకరిస్తున్నప్పుడు రాంబాబువచ్చి, మామూ లుగా 'ఏమండీ' అని పిలిచేవాడు. 'నమస్తేపిన్నీ' అనడంతోఆమె తెల్లబోయింది. అదేక్షణాన ఉపేంద్ర ముఖం పాలిపోవడం ఆమె గమనించింది. అనూరాధ నోట మాట రాలేదు.

ఉపేంద్ర కొన్ని క్షణాలకు తెప్పరిల్లి, "ఉత్త అల్లరివెధవ. ఏమీ అనుకోకు అనూరాధా" అన్నాడు. గుటకమింగి వూరుకుంది అనూరాధ.

ఆపూట పాఠం అంతటితో అంతంకాక తప్ప లేదు.

ఆరాత్రి అనూరాధకి కొంత అర్థమైనట్ల యింది.

నిజమే! పరిస్థితులూ, సంఘటనలూ దారితీస్తోన్న పరిణామం అలాగేవుంది. అందులో వైచిత్రి లేదు కూడా అతడు .....అందగాడే! అమాయకుడూ, సహృదయుడూ కూడా! అన్నిటికీమించి అతడిలోని కళావైదగ్ధ్యం! కాని....

అనూరాధ తన తలంపులను తన ఎదలోనే దాచు కుంది అప్పటికి. కాని, అది ఉవ్వెత్తునపొంగే, అను రాగజలధి. ఆయకట్టు అసాధ్యం. నేస్తురాలు విని, "మంచిదే అనూ! ఆయనా ఆ తలంపుతోనే వున్నట్లు విన్నాను" అనడంతో సిగ్గుతో కుంచించుకుపోయింది అనూరాధ.

రెండునెలలు గడిచేసరికి అనూరాధ మిసెస్ ఉపేంద్ర అయింది.

భగ్న వీణ

ఆ ఫలితానికి కారణభూతులయిన అన్నగారిని సువర్చలనూ మనసులో దైవాలుగా సన్నుతించుకున్నది అనూరాధ. ఆమె ఆనందానికి అవధులులేవు.

కొలది రోజులలోనే ఉపేంద్ర మామూలు మనిషయిపోయాడు.

'కల' సంసారం. అందులో ఏరికోరి ఒకరిపై ఒకరు మరులుగొని చేసుకున్న దాంపత్యం. రోజులు నిమిషాలవలె గడిచిపోయాయి. రాంబాబు నెమ్మదిగా మాంటిస్సోరీలో అయిదో తరగతికి వచ్చాడు— రెండేళ్లు పెరిగి.

వాడికి నీళ్లు పోస్తున్నప్పుడు, గారాలుపోతే లాలిస్తున్నప్పుడు, రాత్రుళ్లు జోలపాడుతున్నప్పుడు అనూరాధకు ఆనందంతోపాటు ఎదలో మారు మూల నెక్కడో వెలితిలాంటిభావం కలగసాగింది. ఆ సమయాన ఆమెకు కించిత్ ఆశ్చర్యం కలిగేది.

ఏముంది తనకుతోడు? తాను తప్ప, మరోలోకం ఎరగనివాడు తన భర్త. రాంబాబు తనను కొడుక కన్నా......

మనోవీణ తీగెలని ఎవరో కర్కశంగా మీటారు అప్పుడు! తెలుసుకో తెలుసుకో!' అంటున్నట్లు అనూరాధ మనసు వికలమైంది.

ఒంటరిగా బాల్కనీలో నుంచుని, కింద ఏపుగ పెరిగిన మొక్కలనుచూస్తే వాటి శాఖలకు వేలాడే ఫలాలు కిసుక్కున నవ్వేవి. ఆహారాన్ని మోసుకుపోయే పిచికలూ, చీమలూ ఎక్కడి తంత్రులనో మీట 'హిహిహి' అని వెళ్లిపోయేవి. ఉపేంద్రతోకలిసి షికారుకో, సినిమాకో వెళ్ళినప్పుడు అనతిదూరంలో కేవ్వుమన్న శిశువు ఆమె ఎదలో గునపం దింపేవాడు. తనకూ కావాలి మాతృత్వం!

ఆమె దిగులుగా ఖేదంగా ఉన్నప్పుడల్లా ఉపేంద్ర 'శంఖవీణ' శృతిచేసేవాడు. అనూరాధ కదిలిపోక నిలు గలిగేదికాదు. అతడిపై వాలిపోయి, సోలిపోయేది. అతడుమాత్రం 'ఏమిటి నీదిగులు?' అని అడిగి పాపానపోలేదు. అందుకు అనూరాధకు కష్టం కల లేదు. అసలా స్పృహ ఆమెకు ఉంటేకదా?

ఒకరోజున—ఆనాడు ఉపేంద్ర దగ్గరలోవున్న కొండల దగ్గిరకి పిక్నిక్ ఏర్పాటు చేశాడు. అనూరాధకు ఉత్సాహం లేకపోయినా, సువర్చలా, ఉపేంద్ర బలవంతం చేయడంతో ఒప్పుకున్నది. కృష్ణానది లాంచిమీదదాటి తోటలమధ్యనుంచి పరుగెత్తుతూ ఆ కొండలవద్దకు జేరుకున్నారు వాళ్ళు. అనూరాధకి కాళ్ళు బొప్పులు పుట్టేదాకా, ఆ పరిసరాలన్నీ తి గింది. అక్కడంతా మామిడితోటలు. పేరుకి కొండ కాని, అవి చిన్న చిన్న గుట్టలు మాత్రమే. ఆ కొండలో ఓ గుహ ఉన్నది. అందులో ఈ మూలనుం ఆమూలవరకూ దాదాపు ముప్పయి అడుగుల పొడ గున, విశ్రాంతి తీసుకుంటున్న అనంత పద్మనాభ స్వామి విగ్రహం వున్నది. ఒంటరిగా ఆ గుహ దగ్గి రకు వచ్చింది అనూరాధ. కింద చదునుగావున్న ప్రదేశంలో వెంటతెచ్చిన పట్టాపరిచి, ఫ్లాస్కుల్లోంచి పాలుతీసి, కాఫీ ఏర్పాట్లు చేస్తున్నారు ఉపేంద్ర సువర్చలా. రాంబాబు సరసయ్యతో తోటలవైపు బయలుదేరాడు. ఒక్క నిముషంపోయాక, ఒక స్త్రీ వాళ్లదగ్గరకు వచ్చింది. చాలా అసహ్యంగావుంది. దాని చేతిలో పింగాణీ బొచ్చె ఒకటేవుంది. అ

చూపించి, వాళ్లని ఏదో అడుగుతున్నది. ఉపేంద్ర రెండుసార్లు కసిరి, మూడోసారి ఫ్లాస్కులోని పాలు కాసిని ఆ బొచ్చిలోపోసి పొమ్మన్నాడు. ఆ స్త్రీ వెళ్ళిపోయింది.

అనూరాధ నిట్టూర్చి, గుహలోకి వచ్చింది. గబ్బిలాల వాసనతో ముక్కులు బద్దలయిపోయాయి., చెంగు అడ్డంపెట్టుకుని అనంతపద్మనాభస్వామిని నఖశిఖ పర్యంతం పరీక్షిస్తూ పాదాలవద్దకువచ్చి, కాలికేదో మెత్తగా తగలగా ఉలికిపడి కిందకు చూసింది.

పొత్తిళ్లలోవున్న పాప కెవ్వుమన్న అరుపు! తెల్లబోయింది అనూరాధ.

అదేక్షణాన 'వత్తన్నాతండ్రీ! వత్తన్నా' అన్న వగర్పు స్వరమూ, ఆ వెనుక అనూరాధ యిందాక చూసిన స్త్రీ లోపలకు వచ్చారు. ఆమె అనూరాధను చూసి, ఒక్కక్షణం వెనక్కుతగ్గి, ఆ తరువాత గుక్కపట్టి ఏడుస్తున్న పాపడిని ఎత్తుకుని పింగాణీ బొచ్చెలోని పాలు నెమ్మదిగా పెడుతూ, 'నాతండ్రీ! అన్నది. అనూరాధ ఆ స్త్రీవంక పరీక్షగా చూసింది. ఆమెకు పాతికేళ్లకన్నా ఎక్కువ వుండవు. ఆమె వాలకంలో ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నజీవితం ప్రతిఫలించింది. అనూరాధ మనసు తిరిగి వికలమయింది.

సాయంత్రంవరకూ పిక్నిక్‌లో అన్యమనస్కంగానే గడిపింది అనూరాధ. అది ఉపేంద్ర గమనించకపోలేదు. అయినా, అతడి నోటివెంట అందుకు సూచనగా ఒక్కముక్క కూడా వెలువడలేదు. ఇంటికి మరలేవేళకి ఆకాశంనిండా దట్టంగా మబ్బులు పట్టాయి. అంతా తొందర తొందరగా సామాను సర్దివేసుకుని బయలుదేరారు. నాలుగడుగులు వేసే సరికే ఆకాశం వికటంగా గర్జించి, కుండపోతగా నీరు కుమ్మరించసాగింది.

లాంచీదగ్గరకు వచ్చేసరికే అంతా పూర్తిగా తడిసిపోయారు.

ఇంటికి వచ్చినతరువాత తడిబట్టలు మార్చుకుని పొడివి కట్టుకున్నారు అంతా. సువర్చల వాళ్లతో పాటు వెచ్చ వెచ్చని టీ తాగి, ఇంటికి వెళ్ళిపోయింది. అనూరాధ కేశాలు ఆరబెట్టుకుంటూ బాల్కనీ వెనుకవున్న వరండాలో కూర్చున్నది.

ఒక గంట గడిచింది. ఉపేంద్ర కూర్చున్న చోటునించి లేచి, "చలివేస్తున్నది అనూ! గదిలోకి పోతున్నాను" అని లోపలకు వెళ్లాడు. అనూరాధ కొంతసేపు అలాగే కూర్చుని వంటమనిషి కేకకులేచి భర్తవున్న గదిలోకి వెళ్ళింది. వంటినిండా రగ్గు కప్పుకుని, పడుకుని వున్నాడు ఉపేంద్ర. అనూరాధ అతనివద్దకువచ్చి "భోజనానికి రారూ?" అన్నది.

ఉపేంద్ర నెమ్మదిగా "ఊహు" అన్నాడు.

అనూరాధ ముందుకువంగి, అతడి నుదుటిపై చేయివేసింది.

చేయి చుర్రుమన్నది!

అనూరాధ కంగారుగా, "జ్వరమా?" అన్నది.

"ఊ" అన్నాడు ఉపేంద్ర నవ్వుతూ—పేలవంగా.

అనూరాధ వడి వడిగా హాల్లోకివచ్చి నరసయ్యను కేకవేసి, "అయ్యగారికి జ్వరం వచ్చింది. పోయి డాక్టరుగార్ని పిలుచుకురా" అన్నది. రాంబాబుతో కబుర్లు చెబుతూ కూచున్న నరసయ్య లేచి, అరగంటసేపటికి డాక్టరును వెంటబెట్టుకువచ్చాడు.

ఈ అరగంటలోనూ ఉపేంద్ర జ్వర తీవ్రత హెచ్చిపోయింది. వచ్చిన డాక్టరు వంకయినా చూడలేకపోయిన అనూరాధ లేచి, పక్కన అవతల నిలబడింది. డాక్టరు నాడి పరీక్షించి, "వానలో తడిసినందువల్ల వచ్చిన జ్వరమమ్మా. రేపొద్దుటికి తగ్గిపోతుంది" అన్నాడు. ఆ కంఠం ఎక్కడో విన్నదానిలా స్ఫురించి అనూరాధ, అతడివంకచూసి, చకితురాలై "మీరా?" అన్నది.

అతడి పరిస్థితీ అంతే అయింది. ఒక్కక్షణానికి తెప్పరిల్లి, "మాత్రలుఇచ్చి వెళతాను. నాలుగుగంటల కొకటి వెయ్యండి. ఓ అరగంటలో బాగా నిద్రపడుతుంది. తెల్లారాక మళ్లీవచ్చి చూస్తాను" అన్నాడు.

"అలాగే" అన్నది అనూరాధ.

ఉపేంద్ర అపస్మారస్థితిలో కళ్ళు మూసుకుని పడుకుని వున్నాడు. అనూరాధ అతడినిలేపి, మాత్ర వేసి మింగించింది. నరసయ్యచేత ఉడుకులాం తెప్పించి వేసింది నుదుట.

కొంతసేపు మౌనంగా కూర్చుని లేచాడు డాక్టరు.

అనూరాధ "ఉండండి! ఏదన్నాతాగి తీసుకు వెళుదురుగాని" అన్నది.

అతడు కాదని వెళ్ళబోయి నవ్వుతూ, "సరే! మీమాటమాత్రం ఎందుకు కాదనాలి?" అని కూర్చుండిపోయాడు.

అనూరాధ లోపలకువెళ్ళి ఓవల్టీన్ కప్పునిండా కలుపుకు తీసుకువచ్చి, అతడికి ఇచ్చింది. అతడది అందుకుని చప్పరిస్తూ, "మీ మారేజీకి రాలేకపోయాను" అన్నాడు.

అనూరాధ ఏమీ అనలేదు.

"నాన్నగారూ, అమ్మగారూ కోపగించుకున్నారా"

"అడగకపోయారా?"

"ఏదీ? ఈవూరువచ్చి ఇంకా వారంరోజులయినా కాలేదు. ఆసుపత్రి హడావుడిలో చావటానికి కూడా తీరిక ఉండేట్లులేదు."

అనూరాధ సన్నగా నవ్వుకున్నది. అయిదారేళ్ల క్రితం విద్యార్థిగా తమఇంటికి వచ్చినప్పుడు ఎలా ఉన్నాడో, అలాగే, అంత ఉషారుగానూ వున్నా డతను.

అతను కప్పు బల్లమీదపెట్టి, ఆదమరిచి నిద్రపోతున్న ఉపేంద్రవంక ఒక్కసారిచూసి, "ఈయన భాగ్యనగరంలో కొన్నాళ్లు వున్నారుకదూ?" అన్నాడు.

"ఊ!"

"ఆయన మొదటిభార్యను నేను బాగా ఎరుగుదును. ఇద్దరూ చాలా అన్యోన్యంగా వుండేవారు..... కాని, ఏం ప్రయోజనం? కొడుకునుకన్న ఏడాదిలోనే ఆమె........." చటుక్కున ఆగిపోయా డతను.

"నాకు తెలుసు" అన్నది అనూరాధ.

"తెలుసా? అన్నాడతను ఆశ్చర్యంగా.

"తెలియకుండా ఎలా ఉంటుంది? కొడుకు కూడా వున్నాడుగా?"

"అదికాదు."

"మరి?" ఈసారి ఆమె ఆశ్చర్యపోయింది.

అతను ఒక్క నిముషం తటపటాయించాడు. ఏదో చెప్పదలుచుకున్నాడనీ, అది చెప్పలేక బాధపడుతున్నాడనీ గ్రహించి, "ఫరవాలేదు చెప్పండి" అన్నది అనూరాధ గుండెలలోతుల్లోంచి మెల్లిగా కలుగుతున్న భయంవల్ల ఒణుకుతున్న గొంతుకతో,

భగ్నవీణ

అతను మరొక్క నిముషం సందేహించాడు. చివరికి "ఈ విషయం చెప్పవలసి వస్తుందనుకుంటే ఇక్కడికి రాకనేపోయేవాడిని. మొదట్లో గుర్తు రాలేదు కూడా. కాని.....అతని మొదటిభార్యమీద అతడికివున్న ప్రేమ మీ జీవితాన్ని నాశనం చేసింది అనూరాధాదేవీ! ఆ కొడుకు కలిగినప్పుడు ఆ తల్లిపడిన ప్రసవ వేదన నేను కళ్లారా చూశాను. మా డాక్టర్ ఆమె బ్రతుకుతుందన్న ఆశ వదులుకున్నది. భగవతీకృప వల్ల ఆ తరువాత బ్రతికిందనుకోండి. కాని, ఆ సంఘటన ఉపేంద్రను బాగా కదిలించివేసింది. అందుకని......" అని అర్ధోక్తిలో ఆగిపోయాడు.

"చెప్పండి" అన్నది అనూరాధ దడ దడ కొట్టుకుంటున్న గుండెలతో.

"అతను పిల్లలు కలుగకుండా ఆపరేషన్ చేయించుకున్నాడు."

* * *

తుళ్లిపడి లేచికూచున్నది అనూరాధ.

ఆమె మనసు మరింత అల్లకల్లోలమయి పోయింది. మంచంమీద పడుకుని హాయిగా నిద్రపోతున్న భర్తవంక చూసిందామె. ఆముఖం ఎంత అమాయకంగా ఉంటుంది! ఎంత సహృదయుడు అతను? అయితేనేం?

తెలిసీ తన జీవితం నాశనం చేశాడు! ఆమెలోని సంఘర్షణ కొంతసేపటికి ప్రతీకారరూపందాల్చింది. తన జీవితాన్ని దగ్ధంచేసిన ఈ మనిషితో తనకు ఏమి పని! తానూ చదువుకున్నది. లోకంలో బ్రతుకలేకపోదు. ఒకవేళ తన బ్రతుకు భంగం కలుగుతే తనను తాను అంతం చేసుకోగలదు. తన సుఖంతో, తన మనసుతో రాక్షసంగా క్రీడించిన ఈ మనిషితో తనకు ఎట్టి.......

అనూరాధ ఒక నిశ్చయానికివచ్చి, లేచి నించున్నది. ఉపేంద్ర వళ్లు తెలియకుండా నిద్రపోతున్నాడు. ఆమె ఆ గది గుమ్మంపక్కగావున్న టేబిల్ దగ్గరకుపోయింది. డ్రాయరుతెరిచి, అందులోనుంచి లెటర్‌పాడ్లూ, కలమూ తీసింది. భర్తకు తాను వెళ్లిపోతున్నట్లు, తిరిగిరానట్లు తెలియజేస్తూ, ఉత్తరం వ్రాసి, బల్లమీదవున్న వీణక్రింద కనపడేలాపెట్టింది. చెంగు ఒళ్లంతా కప్పుకుని, చివరిసారిగా ఆ గది వయిపూ, భర్తవైపూచూసి మేడ దిగింది.

తెల్లవారబోతున్నది. వీధిలో జన సంచారం ప్రారంభమైంది. అనూరాధ వడి వడిగా ముందుకు నడిచి, దాదాపు గేటు దగ్గరకు వచ్చేసింది. అక్కడాన ఆమెకు ఒక్కసారి తిరిగి, ఆ యింటివైపు చూడాలనిపించింది.

ఆదృశ్యం—అనూరాధ అక్కడున్న 'ఆర్చి' పైన వాలిపోయింది. ఆమె అంతరాంతరాలలోంచి వేదనా, దుఃఖమూ పెల్లుబికి రాసాగింది. తను ప్రాణాధికంగా పెంచుకున్న ఈ తోట, తను మనసారా కోరుకున్న ఈ కాపురం—ఇవి తాను వదలవలసిందేనా?

గత్యంతరం? కావాలని ఉపేంద్ర చేసిన ఈ ద్రోహానికి ప్రతీకారం తాను చెయ్యాలి. అతడు తన వియోగంతో కుమిలి కుమిలి ఏడవాలి. అప్పుడు తనకు ఆత్మసంతృప్తి.

కాని, అప్పటికయినా నిజమయిన సంతృప్తి

కలుగుతుందా? 'కలుగుతుంది', 'కలుగదు' ఏది నిజం?

అనూరాధ ముందుకు అడుగువేసి అక్కడున్న వచ్చికపై వాలిపోయింది. ఆమె మనసు తిరిగి సంఘర్షణకు లోనైంది.

తా నా ఈనాడు ఈ యింటినీ, భర్తనూ వదిలి పెట్టి వెళ్లిపోతుంది. అందువల్ల తనకు జరుగగల మేలు ఏమున్నది? ఉపేంద్ర మళ్లీ పూర్వస్థితికి రావచ్చు. ఇంద్రభవనంలాంటి ఈ యిల్లు పాడయి పోవచ్చు. తనకు మాత్రం? ఒంటరిగా, తీరని వ్యథతో కుమిలిపోతూ, ఎన్నాళ్లని బ్రతుకుతుంది? తనకు మరోమార్గం లేకపోవచ్చు. కాని, ఈమార్గంవల్ల జీవితం కుక్కలు చింపిన విస్తరికాదా?

ఇక్కడవుంటే? అతడు తనకు చేసిన ద్రోహాన్ని క్షమించగలిగితే, తనకు ఆనందప్రదమయిన భావి అయినా ఉంటుందేమో? దాంపత్యసౌఖ్యాలు తనకు ఎలాగూ లేవు. కనీసం ఆ అమాయకుడయిన పసివాడి పోషణలోనయినా, తనకు జీవన మాధుర్యం అనుభవమౌతుందేమో?

అనూరాధ వివశురాలై ఆ వచ్చికపై అలాగే కొంతసేపు ఉండిపోయింది. కలిగినది తీవ్రమయిన అఘాతం అదీ హృదయంపై!

కొన్ని నిముషాలకి—అనూరాధ ఉలికిపడిలేచి కూచున్నది. పమిట సవరించుకుని, "అమ్మగారూ" అన్న నరసయ్య కేకవిని వడివడిగా ఇవతలకు వచ్చింది. మరుగులు కక్కుతూ పరుగెత్తుకుంటూ వస్తున్నాడు అతను. అనూరాధను చూసి, ఆమె పాదాలమీదపడి "అయ్యగారు....పడిపోయారమ్మా" అన్నాడు భోరున ఏడుస్తూ.

అనూరాధ విభ్రాంతిచెంది. నరసయ్యలేచి, "గది గుమ్మంలో పడివున్నారమ్మా!........ఆర్ని బ్రతికించండమ్మా" అన్నాడు వెక్కుతూ. అనూరాధ ఇక నిలువలేకపోయింది. వేగంగా మేడఎక్కి గదివద్దకు వెళ్లింది. నిజంగానే అతడు నేలమీద పడివున్నాడు. అతడి పక్కనే మధ్యగా విరిగిన శంఖవీణ పడివున్నది. అనూరాధ గుండె దిటవు చేసుకుని, అతడిని నరసయ్య సాయంతో మంచంమీదకు జేరవేసింది. ఆమె అతడి శిరసు తన ఒళ్ళో పెట్టుకుని, నిమురుతూ 'ఏమండీ!' అన్నది. ఉపేంద్ర చిన్నగా మూలిగాడు. దూరంగా నిలుచున్న నరసయ్య ఆమె వ్రాసిన ఉత్తరం ఆమె చేతికే యిచ్చి, "డాక్టర్‌గార్ని పిలుస్తానమ్మా" అని బయటకు వెళ్ళిపోయాడు.


అనూరాధ రెండుగా విరిగిన ఆ వీణవైపు చూసింది. అది యిక అతకదు. అతికినా సహజ లాలిత్యంరాదు. తన కది అసాధ్యమేమో కూడా.

కాని అది తన ఒకనాటి కలలకు ప్రతిరూపం. తన ఆనందాల్ని ప్రకటించుకున్న మహత్తర సాధనం. అతుకు కావచ్చు. తన కది తప్పదు.

అదే తన జీవితంలో మిగిలిన ఆశ. ఉపేంద్ర కదిలాడు. మెల్లిగా కళ్ళు తెరిచి "అనూ" అన్నాడు. "ఊఁ" అన్నది అనూరాధ. "వీణ విరిగిపోయింది అనూ" అన్నా డతను! అంత బాధలోనూ గాద్గదికంగా.

"అవును, అవును" గొణిగిందామె. ★

గళ్లనుడికట్టు - 102




అడ్డం

1. పిమ్మగి.
3. యజ్ఞము, నయాగరా ముఖంలో ఉన్నది!
5. అంకురము.
7. ఇది అన్ని పత్రికలలోనూ కనిపిస్తుంది, కాని సంపాదకులకు సంబంధం లేనిది!
9. చలనము ఇటూ అటూ ఒకటే అక్షరం.
12. —బీరకాయ, అంటారు.
13. తిక.
15. 'కుండమీద మూసెడు తట్టవంటి మట్టి పాత్ర,' అని నిఘంటువు.
17. పన్నెండు అంగుళాలు!
19. స్నేహితురాలు.
20. యాగము తిరగబడినది.
21. సరాయివంటి!
23. కల తక్కువ అయినచో క్షోభము ముందే!
25. దట్టము మెల్లనిది కూడా.
28. బాణుని కూతురు.
30. తైలము!
31. రా! శుకము, అంటే రాకెంచేస్తుంది?
34. అతను విభక్తి ప్రత్యయం పుచ్చుకుని మాయ్యమయ్యాడు.
38. ఏర్పాటులేక దారు చివరనే ఉన్నది!
39. వేగమునము.
40. కీటకము.

నిలువు

1. రాజు.
2. అతను తికమకలో మొత్తము కావాలంటే?
3. తీవ్ర వేదన అని నిఘంటువు. (యమ—, గుర్తు తెచ్చుకోనండి!)
4. మునుగుట.
5. కేతకి.
6. కోసుకుంటుంది! జాగ్రత్త!
7. మూరు.
8. కుటజములో చర్మవాద్య విశేషము.
10. దబ్బునవాడుతో రెండక్షరాలు తగ్గిస్తే మూత!
11. ఉన్న స్వప్నమేనా?
12. నువ్వుకాదు, అతను కాదు, మరెవరు?
14. తావు!
15. మందాకు.
16. బియ్యముమీది పొట్టు తలక్రిందులు!
17. వరుసకాదు, అన్యాయం!
18. దాసుడు.
22. దుర్గాపూర్‌లో ఉత్పత్తి అయ్యేది తలక్రింది అయినది.
24. అక్షర—అన్నారు.
26. ఏదయితను ఆడుది కావాలి? మధ్య వెతికారా?
27. శిల.
29. అనుబంధము, 'లాగు' ముందే ఉన్నదా?
30. ఈరోజు.
32. పల్లవము.
33. పలకలోనూ కొంతవరకూ అదేనా?
34. తిన్నె.
35. స్నిగ్ధత.
36. గొంతుక.
37. చంద్రునికొక మాట—, అంటారు.

101-వ గళ్ళనుడికట్టుకు జవాబు



"నాకు తొందరపని ఉంది కాని, సరాసరి నన్ను తొమ్మిదో అంతస్తుకు తీసుకువెళ్లు" హడావిడిగా లిఫ్ట్‌లో ఎక్కిన నారీరత్నం ఆపరేటర్‌కి హుకుంజారీ చేసింది.

"అక్కడ మీరు ఎవరితో మాట్లాడాలి?" అతడు అడిగాడు.

"ఆ సంగతి నీ కెందుకు?" ఆమె కసిరింది.

"ఆ సంగతి నాకనవసరమే ననుకోండి, కాని ఈ మేడలో ఉన్నవి ఎనిమిది అంతస్తులే" ఆపరేటర్ తాపీగా అన్నాడు.

కె. సుబ్బరాజు (రోవనూరు)

భయమున్నదని అనుమానపడడానికి ఆస్కారం కలిగింది. అప్పుడు ఉత్తరప్రదేశ్ కాంగ్రెసువాదులు ఏంచేశారు? శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ పెన్షన్‌తోపాటు, విశ్వవిద్యాలయాల ధనసహాయ సంఘం అధ్యక్షుడుగా జీతం పుచ్చుకుంటున్నందుకు ఆయనమీద దుమారం లేవదీశారు. నిజానికి శ్రీ దేశ్‌ముఖ్ ఆపదవిని స్వీకరించేముందు పెట్టిన షరతులలో ఇదికూడా ఒకటి. (జీతం తీసుకోవడం,) దీనినిబట్టి కాంగ్రెసువాదులు తమయింటిని శుభ్రపరచు కునేందుకుగాని, దేశానికి మార్గదర్శకులయ్యేందుకుగాని సిద్ధంగా లేరని స్పష్టమవుతున్నది.

* * *

కేంద్రమంత్రుల వసతి గృహాల విషయంలో ప్రభుత్వం కొత్తనిబంధనలు రూపొందించింది.

ఈ నిబంధనల ననుసరించి మంత్రికి కేటాయించేభవనం అద్దె నెలకు రు.650లకు మించరాదు. ఉపమంత్రికిచ్చే భవనం అద్దె రు. 350లకు మించరాదు.

మంత్రి భవనంలో రు. 32 వేలు విలువచేసే ఫర్నిచర్, ఉపమంత్రి భవనంలో రు. 16వేలు విలువచేసే ఫర్నిచర్ అమర్చవచ్చు. మంత్రి భవనంలో కల్పించే విద్యుచ్ఛక్తి సౌకర్యాలకు రు. 6500 మించి ఖర్చుచేయరాదు.

ఈ విధంగా మంత్రులందరికీ సమస్త సౌకర్యాలు కల భవనాలు ఇస్తున్నందువల్ల నిర్ణీత పరిమితికి మించి అదనంగా ఫర్నిచర్ తెప్పించుకుంటే ఆ తెప్పించుకున్న మంత్రి వాటికి అద్దె, తదితర ఖర్చులు భరించవలసి ఉంటుందని ఇప్పుడు నిర్ణయించారు. అంతేకాక మంత్రిపదవినుంచి విరమించుకున్నవారు తాము నివసిస్తున్న భవనం ఖాళీ చెయ్యకపోతే, పదవీవిరమణంచేసింది లగాయతూ ఖాళీచేసేవరకు ఆభవనానికి అద్దె చెల్లించవలసి ఉంటుంది.

ప్రధానమంత్రి వసతి గృహానికిమాత్రం ఈ నిబంధనలేవీ వర్తించవు.

ఇక్కడకొన్ని వ్యాఖ్యాలు అవసరం. బ్రిటిష్‌వారి హయాంలో — ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్‌కు రు. 7వేలు జీతం ఇచ్చేవారు. ఈ జీతంమీద అతడు పన్నుచెల్లించవలసి వచ్చేది. ఢిల్లీలోనూ, సిమ్లాలోనూ ఇళ్లు తీసుకుని సంవత్సరం పొడవునా అద్దెచెల్లించ వలసివచ్చేది. ఈ ఇళ్లలో అన్ని వసతులు ఉండేవిగాని, విద్యుచ్ఛక్తి, నీటిసరఫరా, మొదలైనవాటితోసహా అన్నిఖర్చులూ అతడే భరించేవాడు. ఇందుకు భిన్నంగా ఇప్పుడు మంత్రులకు అన్ని సదుపాయాలు కలభవనాలు ఉచితంగా ఇస్తున్నారు. అయినా వారువాడుకొనదగు ఫర్నిచర్‌కు పరిమితి నిర్ణయించవలసి వచ్చిందంటే ఉన్న సదుపాయాలను ఎంతగా దుర్వినియోగం చేస్తున్నారో అర్థమవుతుంది. పొలుసరి విద్యు

న్యూఢిల్లీ లేఖ

7-వ పేజీ తరువాయి

చ్ఛక్తి, నీటిసరఫరా, టెలిఫోన్ సౌకర్యాలకు లక్షలు ఖర్చు అవుతున్నాయి.

ప్రధానమంత్రి కొత్తగా పదిమంది ఉపమంత్రులను నియమించారు. అంటే ఈ ఉపమంత్రుల ఫర్నిచర్ కోసమే మరో రు. 1లక్షా 60వేలు ఖర్చు చెయ్యాలన్నమాట. ఇహవీరిక్రింద ఉద్యోగులను ఎలాగూ వెయ్యకతప్పదు. చప్రాసీలు మంత్రుల ఇళ్లలో అడ్డమైన చాకిరీ చేయవలసి వస్తోంది వీరందరికీ జీతాలు ఇవ్వవలసినవారు ప్రజలు.

మంత్రులు, సహాయ మంత్రులు, ఆఖరికి ఉపమంత్రులూ కార్లలో విహరిస్తూ ఉంటారు. ఈ ఖర్చులన్నీ ప్రజలే భరించాలి.

బ్రిటిష్‌వారి హయాంలో ఒక్క ఆర్థిక సభ్యుడికి తప్పించి మిగతా ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్లందరికీ ఒక్కొక్క అంతరంగిక సహోద్యోగి మాత్రమే ఉండేవారు. ఇప్పుడు ఉపమంత్రులకు కూడా ఉద్యోగుల పటాలాలు కావలసి వస్తున్నాయి.

ఇంతకథా కామాటం ఉన్నా ఈ మహామహులందరూ త్యాగశీలురే. మంత్రులు కాక మునుపు వీరి హోదాలు ఏమిటో?

* * *

రాష్ట్రపతిగా ఉన్నవారు గద్దెదిగి మరొకరికి ఆపీఠాన్ని అప్పగించటం భారత ప్రజాస్వామ్య చరిత్రలో మైలు రాయివంటి సంఘటన. బ్రిటిష్ పరిపాలనకు పూర్వం భారతదేశంలో శాంతియుతంగా ఇలాంటి మార్పు ఎన్నడూ సంభవించలేదు.

బ్రిటిష్‌వారు ఈ దేశాన్ని ఆక్రమించింది మొదలు, వారిప్రతినిధులు పదవీనిర్వహణ కాలం సమాప్తం అయినవెంటనే ఇంగ్లండ్ వెళ్లిపోవటమో, లేక కొన్ని సందర్భాలలో అంతకుమునుపేవారిని ప్రభుత్వం పిలిపించడమో జరిగేది. ఇదివారి పద్ధతి. మొగల్ పరిపాలనలో ఇందుకు భిన్నమైన పద్ధతి కనిపిస్తుంది. మొగల్ చక్రవర్తులు గవర్నర్లుగా నియమించినవారు స్వతంత్ర రాజులయ్యేవారు.

వేవెల్ ప్రభువు కథ ఎలాముగిసిందో చెబుతాను: 1947 ఫిబ్రవరి 19వ తేదీ ఉదయం రాజప్రతినిధి తమ అంతరంగిక కార్యదర్శి జార్జి ఆబెల్‌తో కలిసి ఫలహారం పుచ్చుకుంటున్నారు. ఇంతలో టపావచ్చింది. ఒక ఉత్తరంమీద "రహస్యలేఖ" అనివ్రాసి ఉండటంచేత దాన్ని విప్పకుండా రాజప్రతినిధికి ఇచ్చారు. ఆయన ఆ ఉత్తరం విప్పి చదువుకుని, మాటామంతీ లేకుండా అలాగేతింటూ కూర్చున్నారు. వేవెల్ ముఖంలో వచ్చిన మార్పులు గమనించి ఏదో జరిగిఉంటుందని ఆబెల్ గ్రహించాడు. ఇలా ఐదునిముషాలు గడిచాక "ఇంతకూ ఏం జరిగిందండీ?" అని ఆబెల్ ఆయన్ను అడిగాడు.

"నన్ను ఉద్యోగంనుంచి తీసివేశారు జార్జి! ఇందులో వాళ్ల తప్పేమీ లేదనే అనుకుంటాను." వేవెల్ నిర్లిప్తంగా సమాధానంచెప్పాడు. మార్చి 25వ తేదీన వేవెల్ స్వదేశానికి ప్రయాణమై వెళ్లాడు. ఆటుతరువాత ఆదేశంలో భారత స్వాతంత్ర్యాన్ని గూర్చి పార్లమెంటులోనూ, వెలుపల జరిగిన చర్చలు వేటిలోనూ ఆయన పాల్గొనలేదు.

పరిస్థితులు వేరైనా గతవారం ఢిల్లీలో జరిగిన మార్పు కూడా ఈ ప్రాతిపదికపైనే జరిగింది. ప్రజాస్వామ్యంలో సార్వభౌమాధికారం ప్రజలకే చెంది ఉంటుందన్నదే ఆప్రాతిపదిక. రాష్ట్రపతి పదవికి మరొకరు రావాలని ప్రజలు కోరుకున్నారు. అందుకే డా॥ రాధాకృష్ణన్‌ను రానున్న ఐదు సంవత్సరాలకు తమ అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. వారిసంకల్పం నెరవేరింది. డా॥ రాధాకృష్ణన్ రాష్ట్రపతి అయ్యారు.

ఈ మార్పు శుభప్రదమైనదని విశ్వసించవచ్చు. డా॥ రాధాకృష్ణన్ రాష్ట్రపతి పదవిని అలంకరించిన తొలి దాక్షిణాత్యుడు.

ప్రమాణ స్వీకరణానంతరం నూతన రాష్ట్రపతి విందుఏర్పాటుచేశారు. విందుకు హాజరైన అతిథులందరితోనూ డా॥ రాధాకృష్ణన్ శ్రద్ధగా కరచాలనం చేశారు. రాయబారి వర్గాలవారికి మరొక విందుచేశారు.

డా॥ రాధాకృష్ణన్ రాష్ట్రపతి పదవిని స్వీకరించిందే తడవుగా తమంతటతాము జీతం తగ్గించుకున్నారు. ఈ వార్తతోపాటు, బాబు రాజేంద్రప్రసాద్ పెన్షన్ పెంచాలని ప్రభుత్వం నిశ్చయించిందన్న వార్తకూడా వెలువడింది. సదాఖత్ ఆశ్రమంలో ఆయనకోసం ఒక ఇల్లు నిర్మించారని ఇదివరకే మనవిచేశాను. ఆఇంటిని ఎయిర్ కన్డిషన్ చేశారు. ఈగాంధీ కుటీరంలో ఒక లిఫ్ట్ కూడా పెట్టించారు! బాబూజీ ప్రత్యేకరైలులో ఢిల్లీనుంచి బయలుదేరారు. వారి వెంట కాబినెట్ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా వెళ్లారు. గాంధిజీ ప్రబోధించిన నిరాడంబరతా సిద్ధాంతానికి ఇదంతా అనుగుణంగానే ఉన్నదని భావించవలసి ఉంటుంది. డా॥ ప్రసాద్ ఢిల్లీవిడిచి వెళ్లేముందు గాంధీజీ సమాధివద్ద జరిగిన ప్రార్థన సమావేశానికి హాజరయ్యారు.

బాబూ రాజేంద్ర ప్రసాద్ 1946 సెప్టెంబరు 2వ తేదీ నుంచీ అధికారంలో ఉన్నారు. మొదట ఆహారశాఖ మంత్రిగాను, ఆమీదట రాజ్యాంగ నిర్ణయసభ అధ్యక్షుడుగాను, 1950 జనవరి 26వ తేదీ తరువాత నుంచీ రాష్ట్రపతిగాను వ్యవహరించారు. ఆయన భారతదేశానికి జార్జి వాషింగ్టన్ వంటివారు. అయితే తమతరువాతవచ్చే రాష్ట్రపతులకు మార్గదర్శకంగా ఉండే సంప్రదాయాలను ఆయన ఏమైనా సృష్టించారా? అన్నదే ప్రధాన చర్చనీయాంశం. ★

యువ ప్రపంచం

స్వల్పవిషయాలపై సమ్మెలు అవసరమా?

కొన్ని కాలేజీలలో సైకిల్ షెడ్డు లేదని, మంచినీరు త్రాగే కూజాలు లేవని సమ్మెలు చేస్తున్నారు. ఇది మరీ శోచనీయమైన విషయం. ఏదైనా కోరిక సమంజసమైనదైతే విద్యార్థిసంఘం అధ్యక్షుడు కాలేజి కమిటీ నడిగిన జరుగకపోవుట ఉండదు.

ఒకవేళ వారి కోరికలు తీరక పోయిననూ రైళ్లు ఆపటంద్వారానూ, కొట్లమీద ఎగపడడంద్వారానూ, పోలీసులమీద రాళ్లు రువ్వటం ద్వారానూ విద్యార్థిలోకపు విలువను తగ్గించుట తప్ప ఫలితంశూన్యం అని గ్రహించాలి. విద్యార్థులు ఇలా అక్రమాలకు దిగితే ప్రభుత్వం తప్పక చర్య తీసుకోవాలి.

విద్యార్థులకు, అధ్యాపకులకు అన్యోన్యసంబంధం ఉంటే పరిస్థితి ఇంత ఘోరంగా ఉండేదికాదు. కాలేజీలలో ఉండే అధ్యాపకులకు కొంతమంది విద్యార్థులను కేటాయించి, వారిమీద శ్రద్ధ తీసుకొనే అవకాశాన్ని కల్పించాలి. వారాని కొకసారి విద్యార్థులు అధ్యాపకుల ఇళ్లకు వెళ్ళి క్లాసు విషయాలనుండి ప్రపంచపరిస్థితులవరకూ సరదాగా చర్చించుకోవటం, అప్పుడప్పుడు 'పిక్నిక్స్'కు వెళ్ళటంలాంటివి జరుగుతూఉంటే విద్యార్థులకు అధ్యాపకులంటే గౌరవం కలుగుతుంది. ప్రొఫెషనల్ కాలేజీలలోవలెనే అన్ని అనుబంధ కళాశాలలోనూ క్లాసు మార్కులు నూటికి ఏ ఇరవయ్యో పెట్టినట్లయితే విద్యార్థులలో ఉన్న అల్లరి చాలావరకు తగ్గుతుంది. వీటివల్ల విద్యార్థులకు కూడా చదువుమీద శ్రద్ధ హెచ్చుతుంది.

మురళి (విశాఖపట్నం.)

పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు

ఉత్తర హిందూస్థానములో అన్ని అనుబంధకళాశాలల్లో పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీకోర్సులున్నాయి. కాని మన దక్షిణ హిందూస్థానములో అందులో ఆంధ్రప్రదేశ్‌లో విశ్వవిద్యాలయములలో తప్ప పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు లేవు. అందువలన మన కాలేజీలలో చదివి ఉత్తీర్ణులైన విద్యార్థులు విశ్వవిద్యాలయములలో సీట్లు దొరకక నాగపూర్, సాగర్, ఛత్రపూరు, బిలాసపూర్, రాయపూర్, బెనారస్, జబల్‌పూర్ మున్నగు ప్రదేశములకువెళ్లి చదువుకోవలసి వస్తోంది. అటువంటి సౌకర్యము మన రాష్ట్రంలో ఉన్నట్లయితే మన విద్యార్థులు యితర రాష్ట్రములకుపోయి ధనము వెచ్చించి చదువుకోవలసిన అవసరముండదు. అనుబంధకళాశాలల్లో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు ఉన్నట్టయితే విశ్వవిద్యాలయముల గౌరవము తగ్గుతుందని కొందరు అధికారుల భావన. అటువంటి భావన ఉండటం చాలా శోచనీయం.

అందుచేత ప్రభుత్వమువారు విశ్వవిద్యాలయముల అధికారులుకలసి పైచెప్పిన విధముగా అనుబంధకళాశాలల్లో ఈ కోర్సులు ప్రవేశపెట్టినట్టయితే మన విద్యార్థులు యింకొక రాష్ట్రమునకుపోయి చదువుకోవలసిన అవసరముండదు.

వి. బి. శంకరరావు, (హైదరాబాదు.)

★



శ్రీ గిడుతూరి లక్ష్మీనారాయణగారి శిల్పం. దీనికి సర్ జె. జె. స్కూల్ ఆఫ్ ఆర్ట్సు బంగారు పతకం లభించింది.

గ మ ని క

ఆంధ్ర సచిత్ర వారపత్రికకు పంపే రచనలు
సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక
పేర మాత్రమే పంపాలి. వ్యక్తులపేర్లు
వ్రాయవద్దని మనవి

పొట్టికథలు

బహుమానం

ఒక ప్రచురణకర్త ప్రముఖ రచయిత కొకరికి బహుమతిగా గడియారం పంపాడు. కొన్నాళ్ల తరువాత గ్రంధకర్త ప్రచురణకర్తకు ఉత్తరం రాస్తూ "మీరు గడియారం పంపారు బాగానే ఉందికాని, అది పని చెయ్యటం లేదు!" అని తెలియజేశాడు.

"నేను పంపిన గడియారం, మీరు ఈమధ్య రాసిన పుస్తకానికి దీటుగా ఉందన్నమాట!" ప్రచురణకర్త వెంటనే సమాధానం రాశాడు.

ఆర్. ప్రకాశరావు, (గూడూరు)

* * *

మరమెదడు

ఇద్దరు శాస్త్రవేత్తలు నిద్రాహారాలు మాని ఎలాగైతేనేం ఒక పెద్ద 'మరమెదడు' తయారు చేశారు. కొద్దిరోజులు గడిచాక వారిలో ఒకరికి ఆ మెదడు సరిగ్గా పనిచేయటం లేదని తోచింది. అతడు దాన్ని పరీక్షచేసి లోపం కనిపెట్టాడు. "ఈ నాలుగు రోజులూ ఖాళీగా ఉంచేసరికి ఇప్పుడిది నవల రాస్తోంది?" అతడు తాను కనుక్కున్న లోపాన్ని రెండో శాస్త్రజ్ఞుడికి చెప్పాడు.

ఎం. శేఖర్ (అనకాపల్లి)

★

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambuchetty Street Madras-1. Chief Editor : S. Sambhu Prasad.


తప్పక
చూడండి
శ్యామ్ ప్రసాద్ మూవీస్ వారి
స్వర్ణగౌరి
మాటలు-
పాటలు...
వీటూరి
ఛాయాగ్రహణం
ఆర్.మధు
సంగీతం...
యమ్.వెంకట్రాజు
దర్శకత్వం...
వై.ఆర్.స్వామి
నిర్మాత...
డి.ఆర్.నాయుడు
స్టూడియో... గోల్డెన్
Arts & Coy.
PAAPS